కవితిలక గ్రంథమాలా.

శ్రీ తిరుమల శ్రీనివాస త్రిలింగ

మహావిద్యాపీఠము

ఆనందసారము

కవితిలక కవితావిశారద విద్వాన్

కాంచనపల్లి కనకాంబాప్రణీతము.

కవితిలకకుటీరము, చెన్నపురి.

మొదటికూర్పు : 1,000 ప్రతులు

బెజవాడ

ఆంధ్రవాణీ ముద్రాక్షరశాలయందు ముద్రింపబడియె.

1936



మన్నారాయణచర
ణౌమమత్వారహితహృదయనళినవసంత
రామ! శరణంప్రపద్యే
భామానందప్రదౌవిభూసుమహాంతౌ!

శ్రీ తిరుమల శ్రీనివాస త్రిలింగ మహావిద్యాపీఠము

[అమృతానందనాథస్వామివారిచేఁ బ్రతిష్ఠితము]

సీ॥ "కలవిశ్వమంతటఁ • గర్మార్హమైనట్టి
మర్త్యలోకంబె స•న్మాన్య మందుఁ
దత్త్వాంధమై యున్న • ధరణికిఁ బెను దివ్వె
గా వెల్గు భారత•ఖండమందు
నధ్యాత్మవిదులు స•దాచారఘనులచే
దీపించు నీ యాంధ్ర•దేశమందు
కలినాయకుండు వేం•కటనాథుఁ డుండు స
ద్ధామంబు శేషభూ•ధరమునందు
గీ॥ భోగిరాడ్భూషణాంచిత•మ్మును దిరుమల
శ్రీనివాస త్రిలింగాభి•ధానపీఠ
మిది మహావిద్యఁ గాంక్షించు • నెల్లభక్త
వరులు సేవింపఁదగినట్టి • పరమపదము."

—హంసవిజయము.

---

* పరిచారణ సౌకర్యముకొఱకు ఈపీఠము ప్రకృతము రాజధాని యగు చెన్నపురంబునఁ గవితిలకకుటీరమున నెలకొల్పఁబడియె.

శ్రీ జీవయాత్రాంతర్గత శ్రీనివాసశరణాగతి శ్లోకవ్యాఖ్యా.

శ్లో॥ శ్రీమన్నారాయణచరణౌ
మమతారహితహృదయనళినవసంతౌ
రామ శరణం ప్రపద్యే
భూమానందప్రదౌ విభూ సుమహాంతౌ.

నిరుపమాంధ్రగీర్వాణసరసకవితాభూషణభూషితయా సద్గురుకటాక్షలబ్ధవేదాంతతత్వజ్ఞానయాపరతత్వాయత్తచిత్తయా శ్రీకాంచనపల్లివంశతిలకాయమానయా అన్వర్థనామ్న్యా కనకాంబయా విరచితే ఽస్మిన్ జీవయాత్రాఖ్యమహాప్రబంధే శ్రీనివాసశరణాగతిశ్లోకం పశ్యతా తద్గతకృత్స్నార్థవర్ణనాశక్తేనాప్యతికుతూహలప్రేరితేన మయా యథామత్యేతచ్ఛ్లోకార్థో వర్ణ్యతే.

"మంత్రం యత్నేన గోపయే" దితి సంప్రదాయానుసారేణ "గుహ్యానాం గుహ్య ముత్తమ" మిత్యతిగోప్యం మంత్రరత్నమహామంత్రం గోపయంతీ ఆనుపూర్వ్యంతరేణ తమేవ మంత్ర మనుసందధానా మంత్రస్య చాస్య శ్రీనివాసఏవ ముఖ్యాభిధేయ ఇతి తమేవ శరణం జిగమిషంతీ స్వీయశరణాగతిప్రకాశకం బహుభావగర్భం విదుషీమణి రేషా పద్యరత్నం విలిఖతి.

శ్రీమన్నారాయ ణేతి—

కేవల రామ మాశ్రయంత్యాః శూర్పణఖాయాః కర్ణనాసికాచ్ఛేదస్య కేవలసీతా మాశ్రయతో రావణస్య సకుటుంబవినాశస్య సీతాసన్నిధౌ శ్రీరామ మాశ్రయత స్తాదృగపరాధస్యాపి కాకస్య తత్కృపావిషయత్వస్య చానుభూతత్వేన శ్రీసహితనారాయణచరణావేవ సమాశ్రయణీయా వితి సంప్రదాయః ప్రకాశితశ్రీమన్నారాయణచరణా వితి. ఏవం సంతోషకాలీనా ప్రార్థనా ఝడితి స్వాభీష్టఘటనాపాటీయసీతి శ్రీసన్నిధావేవహి భగవదాశ్రయణం యుక్తమ్.

“ మమతారహితహృదయనళినవసంతా ” నిత్యత్ర నళినవసంతా విత్యనేన స్వాశ్రితాతిశుద్ధహృదయకుసుమవికాసహేతుభూతమధుమాధవమాససదృశా విత్యర్థో గమ్యతే. ఏవం తాదృశహృదయనళినే నివసంతా విత్యపి సను విభూ మమతారహితహృదయనళినవసంతా విత్యుక్తేః పరస్పరవ్యాఘాతః. విభుభూతయోః తయో ర్మమతాసహితహృదయనివాస స్యానుచితత్వాదితి తు నా శంక్యమ్. దారువహ్నిభంగ్యా సర్వత్రాంత ర్బహిశ్చ వ్యాప్నువతోఽపి పరస్య పుంస స్స్వాత్యంతాభిమతస్థలవిశేషే స్వాసాధారణదివ్యమంగళవిగ్రహేణ నివాసస్యైవ తదుక్త్యభిప్రేతత్వాత్. ఏతదేవాభిప్రయతా సాక్షాద్భగవతైవాభిహితం “ నాహం వసామీతి. ”

శ్లో॥ "నాఽహం వసామి వైకుంఠే యోగినాం హృదయే రవౌ
మద్భక్తా యత్ర గాయంతి తత్ర తిష్ఠామి నారద!"

శ్లో॥ జాత్యేఽహంకారమాతంగే సా జాతా మమతా సతీ
తయోః పుత్రాశ్చ షట్సంఖ్యాః కామాద్యాంతరశత్రవః.

ఇత్యేత న్మాతంగకుటుంబదూషితహృదయే నివసతో రపి తయో ర్వసతిః కంటకాగ్రేవస్థిత ఇతివ దత్యంతానభిమతా. మమతారహితహృదయనళిననివాసస్తు 'శ్రీరంగరాజభృంగో మే రమతాం మానసాంబుజే' ఇతివ దత్యంతాభిమతేతిచావగమ్యతే.

రామేతి సంబోధనాత్ — బ్రహ్మణి శ్రీనివాస ఇతి భగవద్భాష్యకారసూక్తిభంగ్యా అవతారాణాం తన్మూల కందస్య పరబ్రహ్మణశ్చ ధర్మ్యైక్యేన అభేద స్సత్సంప్రదాయ సిద్ధ స్సూచితః. ఏవం హరిహరాత్మకత్వేన మకుటజటాదిభి రనేక హేతుభి ర్నిర్ణీతస్య ద్రావిడవేదాంతశాఖాదర్శిభి ర్మహా యోగిభి స్తథైవ గీతస్య శ్రీనివాసస్యైవ ఇష్టదేవతాత్వేన కృతి నాథత్వేన చానుసంధీయమానత్వేన తాదృశభావప్రకాశనా యైవ రామేతి సంబోధనం కృతమ్. నైతేన హరిహరయో రైక్యం సిద్ధమ్. శ్రీభగవద్గీతాయాం విభూతివిస్తరాధ్యాయే "మాసానాం మార్గశీర్షో ఽహం ఋతూనాం కుసుమాకరః" ఇతివత్ రుద్రాణాం శంకర శ్చాస్మీతి శంకరస్య స్వవిభూతిత్వస్య కథనాత్, తాదృశాకారస్యైవ శేషగిరౌ శ్రీనివాసేన ప్రదర్శిత త్వాత్.

ఏవం నారాయణాష్టాక్షరీ శివపంచాక్షరీ మంత్రద్వయ జీవాతుభూతరామాత్మకవర్ణద్వయఘటితరామమంత్రప్రతిపాద్యే వస్తుని ప్రదర్శితమంత్రద్వయప్రతిపాద్య తత్త్వమహిమ్నాఽపూర్తి రపి స్ఫుటీకృతా భవతి. ఏతదేవచ వైష్ణవానాం శ్రీరామే ఽత్యంతభక్తేః కారణమ్.

భూమానందపరిదా ఫితి—

'యత్ర నాఽన్యత్పశ్యతి నాఽన్యచ్ఛృణోతి నాఽన్యద్విజానాతి స భూమా'యస్మిన్ పరబ్రహ్మణ్యనుసంధీయమానే సర్వమపీంద్రియజాతం స్వస్వవిషయపరాఙ్ముఖం సత్ తదేకలగ్నం భవతి స భూమేత్యర్థః. 'భూమానందపరిదా' భగవచ్చరణా విత్యనేన ప్రపత్తిరేవ భగవత్ప్రాప్తిహేతు రితిసంప్రదాయోఽపి వ్యజ్యతే. తాదృశానందపరిదత్వాదేవ సర్వలోకసమాశ్రయణీయయోః శ్రియోరప్యాశ్రయణీయౌ జాతౌ. ఏతదేవాభిహితం భగవతా వ్యాసమహర్షిణా శ్రీభాగవతే —

శ్లో॥ బ్రహ్మాదయో బహుతిథం యదపాంగమోక్ష
కామా స్తపస్సమచరన్ భగవత్ప్రపన్నాః।
సా శ్రీ స్స్వవాస మరవిందవనం విహాయ
యత్పాదసౌభగమలం భజతే ఽనురక్తా॥

ఏవం కులశేఖరయోగి రపి—

శ్లో॥ తవామృతస్యందిని పాదపంకజే, నివేశితాత్మా కథ మన్య దిచ్ఛతి
స్థితే ఽరవిందే మకరందనిర్భరే, మధువ్రతో నేక్షురసం హి వీక్షత ఇతి.

“సుమహాంతా నిత్యత్ర” “ఈశ్వరనుం, పిరాట్టియుమ్-విడిలుం, తిరువడిఘళ్ విడాదు” ఇతి భగవల్లోకాచార్య శ్రీసూక్తిభంగ్యా శ్రీ శ్రియఃపత్యపేక్షయా స్వాశ్రితరక్షణే బద్ధదీక్షత్వరూపమేవ సుమహాత్త్వం వివక్షిత మితి.

సేనాపతి నరసింహాచార్యః,
ఉభయవేదాంతవర్ధినీసంస్కృతపాఠశాలాస్థాపకః,
కురుట్లగ్రామవాసీ.

ఆనందసారముపై

(విమర్శకాగ్రేసర నాగపూడి కుప్పుస్వామయ్యగారు రచించిన)

'కొన్నిపలుకులు'

"ఈగ్రంథకర్త్రిగారు (కంచనపల్లి కనకమ్మగారు) జీవయాత్ర, శాకుంతలము, హంసవిజయము, సమృతిసారము మున్నగు గ్రంథముల వ్రాసి ప్రకటించి పండితుల మెప్పుం గాంచి యాంధ్రలోకమునకుం బరిచితురా లగుటంజేసి యామె కవనా నైపుణింగూర్చి వర్ణించుట యనవసరము. కావున నీగ్రంథము నందలి విషయమును గుఱించి కొంచెక ప్రస్తావించెద.

జీవయాత్ర, హంసవిజయ మను నీరెండుగ్రంథముల వలననే యీనారీలలామమనంబు పరమేశ్వరభక్తిరసకలితమై యాధ్యాత్మికవిషయవిచారలోలుపమై చెలువారెడు నని తెలియనయ్యెడు. అట్టి యుత్తమజ్ఞానాసక్తి కలిగెనేని కవిత్వశక్తిని దాదృశవిషయములయందే ప్రాయికముగా వినియోగింపం బూనుటవిపశ్చిద్వరేణ్యులకున్నై జగుణంబు. గీర్వాణభాషయందు శ్రీశంకరాచార్యులు, శ్రీవేదాంతదేశికులు, శ్రీమదప్పయ్య దీక్షితులు, నీలకంఠదీక్షితులు, వాదిరాజయతివర్యులు మున్నగువారును, నాంధ్రంబున బమ్మెరపోతన, గురుమూర్తికవి

మున్నగువారును దమకవితాశ క్తిని నిట్టివిషయములయందే విని యోగించిరి.

కనకమ్మగారును నిజగురూపదేశమహిమమున వేదాంతార్థ విచారపరురాలై నకతంబున నిట్టి విషయములయందు నిజకవితా శక్తిని వినియోగించుట సహజము.

ఈ యానందసారమందుఁ గవయిత్రి నిజగురూపదేశ సంజనితములగు భక్తిజ్ఞానంబుల ప్రాశస్త్యంబును నుపాదేయ వర్జ నీయ విషయముల తెఱంగును నాత్మానుభవావిష్కరణపురస్స రముగాఁ బ్రతిపాదించియున్నది. కొన్నిపద్యములు కేవలవేదాంత వాక్యార్థబోధకంబులుగను, గొన్ని స్మృత్యర్థములు వివరించు నవిగను, గొన్ని కేవలభక్తిని వర్ణించునవిగను, గొన్ని నీతిబోధ కములగను గన్పట్టుచున్నవి. అనేకపద్యంబులు గురూపదేశ మహిమస్తావకంబులై తనరారెడు. వీనిలో నొక కొన్నింటి నిచటఁ బ్రదర్శింతు—

"యస్యామతం తస్య మతం మతం, యస్య న వేద సః
అవిజ్ఞాతం విజానీతాం, విజ్ఞాత మవిజానతామ్."

అను తలవకోపనిషన్మంత్రము (2 - 3) దీనియందు

"తెలియ మనుకొనువారలె తెలిసికొందురు
తెలిసికొంటిమి యనువారె తెలియకుందురు." 3౫

అని తెలుఁగుసేయఁబడియున్నది.

"భిద్యతే హృదయగ్రంథి, శ్ఛిద్యంతే సర్వసంశయాః
క్షీయంతే చాస్య కర్మాణి, తస్మిన్ దృష్టే పరావరే."

అను ముండకోపనిషన్మంత్రము (2-2-8) కనకమ్మగారు

"అప్పరావరుదర్శనమైనమాత్రి
సర్వసంశయభయములు సమసిపోవు
కర్మము హరించును హృదయగ్రంథి విడును
సత్య మిటు వేదనిచయంబు చాటుచుంట." ౨౮

అనియును—

"యతో వాచో నివర్తంతే అప్రాప్య మనసా సహ"

అను తైత్తిరీయోపనిషద్బ్రహ్మానందవల్లియందలి 9 వ మంత్రమును

"మాట లెందునుండి మఱలుచుండును దేని
మనసు చేర లేదు వినుమ యట్టి
యాత్మయై వెలుంగు........"

అనియును—

"సర్వంఖ ల్విదం బ్రహ్మ" అను ఛాందోగ్యోపనిషన్మంత్రమును

"అది వేదమంత్రసారం
బది దేశికసూక్తి బుధులయనుభవ మదియే

యిదియంతయు బ్రహ్మం బను
నది తెలియఁగఁ గోరువాఁడె యవలంబించున్." ౩౧౪

అనియును—

"అహం బ్రహ్మాస్మి" యను మహావాక్యమును
"కాంచువాఁడు పోవఁ గల్ల జగము పోవు
నహ మనంగ బ్రహ్మ మగుటఁ జేసి." ౩౪౧

అనియును గవయిత్రిగా రంగీకరించియున్నారు.

ఇటులే స్మృతివాక్యములు గాంచ నగు.

"యస్మా న్నోద్విజతే లోకో లోకా న్నోద్విజతే చ యః,
స బుద్ధిమా న్మనుష్యేషు స యుక్తః కృత్స్నకర్మకృత్."

అను భగవద్గీతావాక్యము

"ఇతరులకుఁ దనవలనఁ దన
కితరులవలనను భయం బొకించుక వల దన్
వ్రతము మహాత్ములు సలిపెద
రతులితగతి నాత్మఁబోలి యలరుటఁ జుమ్మా!" ౨౧౪

అను పద్యమునందును—

"యుక్తః కర్మఫలం త్యక్త్వా శాంతి మాప్నోతి నైష్ఠికీం"

అను గీతావాక్యము

"కర్మఫలంబులఁ గోరక
యర్మిలి నాత్మార్పణంబు నతిశయభక్తిన్

ధర్మము తప్పక చేసెదు
నిర్మలమతి కితరధర్మనియమం బేలా ?" ౧౬౧

అను పద్యంబునందును—

"యత్కరోషి యదశ్నాసి యజ్జుహోషి దదాసి యత్,
య త్తపస్యసి కౌంతేయ! త త్కురుష్వ మదర్పణమ్.
ఓ మి త్యేకాక్షరం బ్రహ్మ వ్యాహరన్ మా మనుస్మరన్"

అను గీతావాక్యము

" వట్టితలపులఁ జాలించి గట్టిదైన
నీశ్వరేచ్ఛను నెఱ నమ్మి యీశ్వరార్ప
ణముగ సర్వముఁజేసి ధర్మము భజించి
ప్రణవసంజ్ఞ సద్యోగంబుఁ బ్రబల నిమ్ము." ౩౯౬

అను పద్యమునందును—

"మనఏవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః"

అను మహాభారతవాక్యము

"తనమనమే తనబంధం
బునకుఁ మోక్షంబునకును ముఖ్యంబగు కా
రణ మని పెద్దలు తెల్పఁగ
వినియుఁ ధర్మంబు తెలియవే మూఢాత్మా!" ౩౮౨

అను పద్యంబునందును—

" నా పృష్టతః కస్యచి ద్బ్రూయాత్ "

అను మనూక్తి—

" అడుగనివానికిఁ జెప్పఁగఁ

బడనేలా పలుగతులను బాధల జీవా! " ౭౧

యను పద్యమునందును ననుసంధేయంబులు.

" తననోట నూరు నీరే

తను జీవింపంగఁజేయుఁ దథ్యం బటులే

తనలోఁ బుట్టిన దేవుఁడు

తను సంరక్షించు సర్వథా మైత్ర్యమునన్. ౧౮౯

అను నిందలిపద్యము —

" గవాం సర్పి శ్శరీరస్థం న కరో త్యంగపోషణం

నిస్సృతం కర్మరచితం పున స్తస్యైవ భేషజమ్ "

అను ప్రాచీనోక్తిని,

"యుక్తిమీఁద యుక్తి నూహింపుచున్నచో

ముక్తి వచ్చు నొక్కొ మోహ మెచ్చు " ౮౬౭

అను గ్రంథస్థవచనము—

" తర్కా స్యాప్రతిష్ఠానాత్ " అను బ్రహ్మసూత్రమును—

" దుస్తర్కా త్సువిరమ్యతాం " అను శ్రీశంకరభగవదా

చార్యులవారి యుద్దేశమును — దలంపునకుఁ దెచ్చుచున్నవి.

కనకమ్మగారి మనమ్మున శివ, విష్ణు, శక్తిప్రభృతి దేవతామూర్తులయెడ(దారతమ్యభేదజ్ఞానము సుంతయేని యున్నట్లు గోచరింపదు. ఈగ్రంథమందు(గొన్నిపద్యములలో శివుని(గొన్నింటిలో(గృష్ణుని(గొన్నింటిలో శేషాద్రివిభుండగు వేంకటేశ్వరుని, గొన్నింట రామచంద్రుని, గొన్నిటిలో(బరదేవతను సంబోధనము గావించియునికియే దీనికి నిదర్శనము. ఇట్టి యుత్తమజ్ఞానము కుదురుట పండితుల కనేకుల కరిదిగా నుండ(గనకమ్మగారి కిది యచంచలరీతిని గుదురుట స్తవనీయము.

"ఒక్కబ్రహ్మమందు(బెక్కుజగంబులు,
కల్పితములు" 3౹౦

"అహ మనఁగ బ్రహ్మ మగుట(జేసి" 3౹౧

అను నీమొదలగువాక్యములంజూడ నీమె కద్వైతము నందే పరమతాత్పర్యం బని యూహింపఁదగియున్నది.

గ్రంథకర్త్రిగారికిఁ గల గురుభక్తివిశ్వాసగౌరవము లపారము లనియు నందలి పలుపద్యములవలన నెఱుంగ నగు. ఒకటి రెంటిని జూపెద—

"గురుభక్తి గురునిసూక్తిని
గురువృత్తిఁ మదిని నిల్పుకొని జీవితముఁ
ధరఁ గడపెదు నాతం డిహ
పరసుఖములకొఱకు వెదకవలెనా తనకై." ౨౦౫

" ధర్మమే యవతారంబుఁ దాల్చినట్లు
తనర శ్రీగురుస్వామి ముందరను నిల్పు
కొని తదీయశైలిని భజింపు నిరతంబు
స్వస్వరూపానుసంధానసరణి యిద్ది. " ౪౬౬

ఈచక్కని గ్రంథమునం దనేకాధ్యాత్మవిషయములు సులభలలితశైలిని దెలుపఁబడియున్నవి. వానిలో నొక కొన్నింటి నిక్కడఁ బ్రదర్శింతు.

" నిజధర్మము భజియించుట
భజియింపమి ద్వంద్వసమితి భగవంతునిలో
భజియించుట గురుసూక్తి
భజియించుట యాత్మతత్త్వభజనముకాదే? " ౮౫

" ఆత్మ నీశ్వరునకు నర్పణం బొనరించు
భక్తశేఖరులకుఁ బ్రజ లొనర్చు
పుణ్యపాపసమితి పురుషోత్తమున కొటఁ
దత్తదుచితఫలము తప్పకుండు. " ౫౧

" ఉండి లేనట్లు బ్రహ్మంబ యుండు నొకఁడ
లేకయున్నట్లు తోఁచు నీలీల జగము
కనఁగ రెండుగ నుండి యొక్కండె యాటఁ
దనదు తత్త్వంబుగాఁ దెల్పు ధన్యతముల.
భక్తవరులను జేయంగఁ బ్రబలినాఁడు
కృష్ణవేషంబుఁ దాల్చి శ్రీవిష్ణుమూర్తి. " ౩౧౨

"లేని యహ మను పశువును లేనియట్లు
లున్న యహ మను బ్రహ్మంబు నున్నయట్లు
చేసి యుభయథా సంపూర్ణుఁడై సుఖింప
నిత్య మగును జీవన్ముక్తి సత్య మగును." ౬౧

"కంబమందు హరిని గనియెఁ బ్రహ్లాదుండు
తనకు నెదుట నిలువఁ గనఁడు తండ్రి
ఈశ్వరేచ్ఛవలన నెద్దేని సిద్ధించు
నాత్మయందు నాత్మఁ డాడుచుంట." ౪౮౧

పరమశాంతిని నలవరచు సద్గురువాక్యములు నివ్వటిల్లు నీగ్రంథ మానందసార మని చెప్పఁదగియుండుటకు సందియము లే దని తలంతు.

ఈకవయిత్రికిఁ దత్త్వానుభవముఁ కలిగె నని యీక్రింద నుదహరించిన పద్యములవలనఁ గోచరం బగు.

"అమనస్క-రాజయోగము
క్రమముగ సిద్ధించె నేటికాలమునకు శ్రీ
రమణుని కృపఁ దత్సన్నిధి
విమలమతిఁ నిల్వఁగల్గు విజ్ఞత కలిగెన్." ౧౨౦

"సంసారద్రుమబీజము
కంసారిఁ మదినిఁ జేర్చి కలకాలము స
చ్ఛంసనముం గాంచిన వి
ద్వాంసుల సద్భక్తిఁ గొల్చి తత్త్వ మరసితిన్." ౪౪౫

"సమరసదృష్టినొప్పు గురుసత్తముపాదము గొల్చుచుంట నే
విమలమతిం జరింపఁగల విద్య లభించె ముదంబుపెంచె బ్రి
హ్మము లలిమూర్తిఁ దాల్చినటు లారయఁగాఁ గనుపించెఁ బండితో
త్తముఁడు దమోహరుం డిల నుదారచరిత్రుఁడు బూతగా
త్రుఁడున్." ౩-౨౦

ఈకవయిత్రీమణి కేవలరసవత్కవిత్వాసక్తులకు రుచించుటకై గ్రంథాంతమందు శృంగారరసమును శాంతరసముతో మేళనముచేసి, షడృతువర్ణనమును, రవీందూదయాస్తమయవర్ణనమును గరంబు మనోహరంబుగాఁ గావించియునికి సహృదయహృదయాహ్లాదకరంబై యలరారెడు వానిలోను—

"కామంబున సమకూర్చిన
సామగ్రికి వడఁకి విడువఁజను యోగుల నీ
హేమంతము వడకించుచు
రామాశ్రియ మబ్బఁ జేయుఁ దా గురునిక్రియన్." ౪౭౪

అను నీహేమంతర్తువర్ణనమునందలి శ్లేషచే నుప్పతిల్లి యొప్పారు చమత్కృతికి సహృదయులు తమడెందంబులఁ జొక్కి సొగియుదు రని భావించెద.

మధుర,
19-3-1936.

నాగపూడి కుప్పుస్వామయ్య.

అమృతానందనాథస్వామి ప్రశంస

[కవితిలక కనకాంబాకృతము]

శ్లో॥ అమృతానందనాథాయ నాథాయ దృఢచేతసాం
చేతఃప్రీతిప్రదానాయ జ్ఞానాయ మహసే నమః.

మ॥ అమృతానందుని నాశ్రితావనుని న
స్వార్థాభిధానున్ గురున్
సుమనఃకోవిదు సూరిలోకవినుతున్
సుశ్లోకుఁ గీర్తింతు స
ద్విమలాచారుని శబ్దశాస్త్రచతురున్
విజ్ఞానసంపత్ప్రదున్
సమునిన్ స్వాత్మసఖైకవేది ననఘున్
సర్వార్థసంధాయకున్.

అమృతానందనాథప్రశంస

కవిసార్వభౌమ

శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రికృతము.

మ॥ అజరుండై యమృతుండునై యమలుఁడై
యానందనాథుండునై
యజరుదారించితకృష్ణభూషణమునై
హార్ద్యంబు బ్రహ్మంబునై
త్రిజగద్వంద్యపదాభిషిక్తుఁ డగుచున్
దీపించు మా దేశికున్
నిజహృత్పద్మమునందు నిల్పి సతమున్
సేవించి భావించెదన్.

శ్రీకృష్ణభూషణుం డను నామాంతరము కల శ్రీమాన్

అమృతానందనాథ స్వామి ప్రశంస.

[దుర్భా సుబ్రహ్మణ్యశర్మ కృతము]

నే బద్ధుండను మోక్ష మెట్లనుచు భ్రాం
తిఁ బోయి నేవేడగాఁ
దా బహ్మాకృతినేనులేమియును ద
త్త్వం బొక్కఁడే యున్కియుఁ
వే బోధించి యహంకృతిఁ వదలిచెఁ
విద్వత్తముం డెవ్వఁ డే
నాబ్రహ్మణ్యుని గృష్ణభూషణవిభుఁ
ధ్యానింతు నశ్రాంతమున్.

సంశయము బాఁపి కరుణ మోక్షంబుఁ గూర్తొ
కాక భవపాశములనిట్టె కట్టినైతొ
యేమి కానున్నదో యీశ్వరేచ్ఛ యెట్లొ
యెట్లులైనను నీవాఁడ నేను నిజము.

శ్రీమాన్ అమృతానందనాథస్వామినాం ప్రశంసా.

బ్రహ్మశ్రీ లంక లక్ష్మీనరసింహశాస్త్రిణా విరచితమ్

"మహాపురుష సందర్శనమ్"

పాపభూయిష్ఠే ప్యస్మిన్ తిష్యే తత్ర తత్ర పుణ్యారణ్యేషు, దివ్యక్షేత్రేషు, వివిక్తేషు, గిరిగుహానదనదీపులినేషుచ సాధవో మహాశయాః గూఢం వసంతీతి సర్వేషామ ప్యాస్తిక జనానాం విశ్వాసః. తత్ర యేతు ప్రాగ్భవీయసుకృతపరిపాక సమాసాదితవివేకవైరాగ్యాదిగుణగరిష్ఠాః తేషామేవ తాదృశానాం దర్శనమ్. అథవా మహానుభావతాపరిజ్ఞానమ్ నహి ప్రాకృతాః సన్నికృష్టమపి సాధుపుంగవం ఆత్మవిదం మన్యంతే. కుకురాంధకభోజాదిషు కతిచిదేవాక్రూరాదయః పరమభాగవతా భగవంతం యాథాత్మ్యేన భేజిరే. అతశ్చైకాంత భక్తా స్సత్యనిష్ఠాతా నసంతీతి మూర్ఖానాం ప్రలాపః. తథాఽపి విరళాఏవ తాదృశా మహామణయఇవ దృశ్యంతే. తేషాం మహిమానుభవః శిష్యముఖేభ్యఏవ లోకై ర్జ్ఞాయతే. రామకృష్ణ పరమహంసాదయోహి పరమపురుషాః వివేకానందాదిభిరేవ సర్వేషాం శ్రవణగోచరతా మనీయంత.

మున్నగువారును దమకవితాశక్తిని నిట్టివిషయములయందే విని యోగించిరి.

కనకమ్మగారును నిజగురూపదేశమహిమమున వేదాంతార్థ విచారపరురాలై నకతంబున నిట్టి విషయములయందు నిజకవితాశక్తిని వినియోగించుట సహజము.

ఈ యానందసారమందుఁ గవయిత్రి నిజగురూపదేశ సంజనితములగు భక్తిజ్ఞానంబుల ప్రాశస్త్యంబును నుపాదేయ వర్జనీయ విషయముల తెఱంగును నాత్మానుభవావిష్కారణపురస్సరముగాఁ బ్రతిపాదించియున్నది. కొన్నిపద్యములు కేవలవేదాంత వాక్యార్థబోధకంబులుగను, గొన్ని స్మృత్యర్థములు వివరించునవిగను, గొన్ని కేవలభక్తిని వర్ణించునవిగను, గొన్ని నీతిబోధకములుగను గన్పట్టుచున్నవి. అనేకపద్యంబులు గురూపదేశమహిమస్తావకంబులై తనరారెడు. వీనిలో నొకకొన్నింటి నిచటఁ బ్రదర్శింతు—

"యస్యామతం తస్య మతం మతం, యస్య న వేద సః
అవిజ్ఞాతం విజానతాం, విజ్ఞాత మవిజానతామ్."

అను తలవకోపనిషన్మంత్రము (2 - 3) దీనియందు

"తెలియ మనుకొనువారలె తెలిసికొందురు
తెలిసికొంటిమి యనువారె తెలియకుందురు." 3 ప

అని తెలుఁగుసేయఁబడియున్నది.

ఏవంస్థితే, విజయవాటికాయాం తేషా మత్యంతరక్తో ఽభిజాతకులోత్పన్నః చుండూరు వేంకటరెడ్డినామధేయః సుప్రసిద్ధవణిక్పుంగవః భాష్యాదికం తత్ర శ్రావయంత్వితి మా మచోదయత్. ఏతావ త్తత్ర ప్రవర్తత ఇత్యజానన్నపి అతి చిరం పతితానాం సద్గ్రంథానా మిదానీం పునరాఖ్యానాయ మహా నవకాశో లబ్ధ ఇతి ముదా, ఆంగ్లపాఠశాలాయా ముపాధ్యాయపదవీ మసాధారణపరిశ్రమలబ్ధామపి పరిత్యజ్య వణిక్పుంగవలబ్ధమార్గవేయః ప్రభవవత్సరే ఆగ్రహాయణికమాసి కృష్ణదశమ్యాం విజయవాటీతః ప్రస్థితే ఏకాదశ్యా ముదితే రవౌ నాయుడుపేటనామ్ని ధూమశకటస్థితిస్థానే ఽవాతరమ్. మా మానేతుంచ శ్రీయుతాః దంటు సుబ్బావధానినః సమీయుః. తా నాపృచ్ఛ్య శకట మారుహ్యాచిరాదేవ సత్రయాగశాలాం ప్రావిశమ్. తత్రచ పాద్యదానేన సుఖాగమనపృచ్ఛయాచ బహుధా మా ముపాచరన్ సర్వేపి. తదను స్నాత్వా సంధ్యా ముపాస్య తస్మిన్నేవ దివసే యోగ్యతా ముద్వీక్ష్య భాష్యప్రవచన మారేభే. అల్పారంభాః క్షేమకరా ఇతి న్యాయేన "అథాత" ఇతి ప్రథమసూత్రస్య ఉపోద్ఘాతం రత్నప్రభానుసారేణ ముపక్రమ్య వ్యరమమ్. తదానీంతు శ్రీస్వామినః మానుష్యలోకావతీర్ణా సరస్వతీవ సకలవిద్యాశోభితా శ్రీమతీ కనకాంబాచ శ్రీఅవధానిప్రభృతయశ్చ త త్రోపావిశన్. మధ్యాహ్నేతు సత్రయాగశాలాయాం షడ్రసోపేత మభ్యవ

హారం మృష్టాన్నం, సాయంతనే సమయే శ్రీస్వామిభిః విస్రం భాలాపభాగ్య మన్వభవమ్. తదానీంచ శ్రీస్వామిభిః అనేకాను భవైకవేద్యా దురూహాశ్చ తత్త్వప్రసంగా అక్రియంత, రాత్రౌచ భోజనోత్తరం సావకాశ మధ్యాత్మరహస్యానాం లీల యైవ సుబోధతాకరణం బ్రహ్మేవ నారదాయ సర్వాన్గా పురతః పశ్యతామివ ఝటితి వ్యాఖ్యాతిం చాకలయ్య నూన మిమే ప్రాగ్భవీయసుకృతేన వామదేవఇవ పండితాః, ఆచార్య ఇవ బోధకాః, బాల్యతఏవ సంపన్నాః, మహిమానుశాలినః సిద్ధపురుషా ఇతి మే మనసి ఉదభూద్వితర్కః. శనైశ్శనై ర్వ్యచలితే ప్రభాతే భాష్యప్రవచనే కాంశ్చి దపూర్వాన్ శాస్త్రీయధర్మాన్ విద్వ దనుభవగోచరాన్ ప్రకటయంతః మహాంత మనుగ్రహం మయి ప్రకాశయామాసుః. స్వామినాం బోధవిశేషాః సర్వేపి సమయఏవ గద్యరూపేణ లిఖిత్వా తదను పద్యరూపేణ పరివర్తయామాస. శ్రీమతీ గురుదీక్షావతీ కన కాంబా తస్యైవ ప్రబంధస్య శ్రీజీవయాత్రేతి నామా తదను అవశిష్టాన్ కాంశ్చి ద్బోధాన్ హంసవిజయనాటకరూపేణచ ప్రకాశయామాస.

అత్ర ఖలు గ్రంథద్వయే అన్యేష్వపి ఆనందసారాదిషు శ్రీమద్భాగవతాదితత్త్వప్రతిపాదకగ్రంథీయవిశేషాః సుగ మయా శైల్యా రీత్యంతరేణ ప్రకాశితా ఇతి సువ్యక్తం భవతి స్వామినాం బోధానుభవశాలినాం. కిం బహునా మహాభాగః

స్వయం తాదృశవిద్వానపి కించిదపి స్మయ మకుర్వ న్ మాం పండితమివ, సోదరమివ, సుహృదమివ ఆదరబహుమానసన్మా నాదిభిః నితరాం ముద మాపయామాస. న కేవలం మయ్యేవ మేతు ఆస్తికాః విద్వాంసః స్వధర్మశీలాః, తా న్సర్వానపి పరిచరతీతితు తత్వవిదో విశేషః. పరిస్ఫోరయతి కించ స్వయం జ్ఞాత్వాపి సన్ "స బుద్ధిభేదం జనయే దజ్ఞానాం కర్మసంగినా" మితి గీతాచార్యోక్తదిశాలోకసంగ్రహం కామయమానః సకల మపి వైదికకర్మ తతః కుర్వన్ కారయం శ్చావర్తతేతి సముదృష్టితాం తేషా మభివ్యక్తిః. ఆంగ్లభాషాయాం వైద్య కేచ తేషాం మహాన్ పరిచయ ఇతితు సర్వేషాం విదితపవాంశః. కించ గుర్వనుగ్రహేణ సర్వశాస్త్రేష్వపి తేషా మకుంఠితా బుద్ధిరితి శనై శ్శనైః తదా తదా సమయే ప్రచలితై స్తేషాం వాఙ్మయైః స్పష్టమే వాబోధి. కింబహుధా పాఠోపి తైరపూర్వః అసాధారణశ్చ క్రియతే. ఇతి కిము వక్తవ్యం తేషాం సర్వ విత్త్వం. ఈదృశానాం తేషాం సవిధే మాసాన్ షట్ అయా పయం. తేషాం సన్నిధానవశేన బహ్వ బుధ్యత మయా. శిష్యాన్ వినేతుంచ తఏవ కుశలాః. మానసికమ ప్యపచారం పరిజ్ఞాయ యస్య యస్య యాదృశదోషసంతతిః యథా నివార ణీయా ఇతి సర్వమపి తథైవ ప్రతివిదధతే తథైవ.

యద్యపి పండితాః తత్త్వవిదశ్చ విరళా స్సంతునామ. అథాపి మహతా శ్రమేణ శిష్యాణా మనుశాసనే ప్రవృత్తాః.

“ నా పృష్టతః కస్యచి ద్బ్రూయాత్ ”

అను మనూక్తి—

“ అడుగనివానికిఁ జెప్పఁగఁ

బడనేలా పలుగతులను బాధల జీవా! ” ౨౧

యను పద్యమునందును ననుసంధేయంబులు.

“ తననోట నూరు నీరే

తను జీవింపఁగఁజేయుఁ దథ్యం బటులే

తనలోఁ బుట్టిన దేవుఁడు

తను సంరక్షించు సర్వథా ఋైక్యమునన్. ౩౮౯

అను నిందలిపద్యము —

“ గవాం సర్పి శ్శరీరస్థం న కరో త్యంగపోషణం

నిస్సృతం కర్మరచితం పున స్తాస్యైవ భేషజమ్ ”

అను ప్రాచీనోక్తిని,

“యుక్తిమీద యుక్తి నూహింపుచున్నచో

ముక్తి వచ్చు నొక్కొ మోహ మెచ్చు ” ౮౬౨

అను గ్రంథస్థవచనము—

“ తర్క స్యాప్రతిష్ఠానాత్ ” అను బ్రహ్మసూత్రమును—

“ దుస్తర్కా త్సువిరమ్యతాం ” అను శ్రీశంకరభగవదా

చార్యులవారి యుద్దేశమును — దలంపునకుఁ దెచ్చుచున్నవి.

ప్స్యాదితి పప్రచ్ఛ. తదానీం స్వామినః పరిసరే ఉపవిష్టాన్ సర్వానపి తాదృశానే వాకలయ్య కోఽయం సృష్టా వర్ణాదివిభాగస్య, నను త్వమేవ త్వయి, ఆశ్రమాదిక మధ్యవస్యసి, నిద్రాణే త్వయి సర్వమపి లుప్తమాసీత్. జాగ్రంశ్చ భవాన్ అహమేతద్వర్ణః గృహస్థః, బ్రహ్మచారీ అముకపుత్రః అముక నామేతి సర్వం కల్పయతి తత్ర కథ మన్యం నిర్మాతార మాకలయసీతి సయుక్తికం సశాస్త్రం వర్ణాశ్రమవిభాగాదీన్ తైస్సర్వైరపి యుక్త్యా నితి గ్రాహయామాస. ఈదృశ్యో వాదపద్ధతయః బహ్వ్యః స్వామిషు ప్రకాశంత సమయవిశేషేషు. ఏతాదృశాశ్చ మహాంతః ఈషన్న్యూనపంచాశద్వయస్కా ఏవ విదేహాక్తైవల్య మాప్తా ఇతి దుర్దైవ మాశ్రితానాం గర్హణీయం తేతు కృతకృత్యా ఇతి న కించి ద్బాధ్యతే. జీవంత ఏవ తే మహత్పద మాశ్రితాః ఖలు.

ఈదృశాశ్చ మహాయోగినః 'ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే' ఇతి గీతాచార్యోక్తదిశా తదా తదా సమయే తత్ర తత్ర ప్రాదుర్భూయ ధర్మవిశేష మనురక్తానాం శ్రావయిత్వా పున స్స్వపద మావిశంతి. ఇదానీమపి శ్రీఅమృతానందనాథగురూక్తదిశా స్వధర్మానుష్ఠాన మాచరంతి

" ధర్మమే యవతారంబుఁ దాల్చినట్లు
తనర శ్రీగురుస్వామి ముందరను నిల్పు
కొని తదీయశైలిని భజింపు నిరతంబు
స్వస్వరూపానుసంధానసరణి యిద్ది. " ౨౯౯

ఈచక్కని గ్రంథమునం దనేకాధ్యాత్మవిషయములు సులభలలితశైలిని దెలుపఁబడియున్నవి. వానిలో నొక కొన్నింటి నిక్కడఁ బ్రదర్శింతు.

" నిజధర్మము భజియించుట
భజియింపమి ద్వంద్వసమితి భగవంతునిలో
భజియించుట గురుసూక్తిఁ
భజియించుట యాత్మతత్త్వభజనముకాదే? " ౮౫

" ఆత్మ నీశ్వరునకు నర్పణం బొనరించు
భక్తశేఖరులకుఁ బ్రజ లొనర్చు
పుణ్యపాపసమితి పురుషోత్తమున కొటఁ
దత్తదుచితఫలము తప్పకుండు. " ౫౧

" ఉండి లేనట్లు బ్రహ్మంబ యుండు నొకఁడ
లేకయున్నట్లు తోఁచు నీలీల జగము
కనఁగ రెండుగ నుండి యొక్కండె యాటఁ
దనదు తత్త్వంబుగాఁ దెల్పు ధన్యతముల.
భక్తవరులను జేయంగఁ బ్రబలినాఁడు
కృష్ణవేషంబుఁ దాల్చి శ్రీవిష్ణుమూర్తి. " ౩౧౭

కవితిలక కనకాంబా ప్రశంస

[శతావధాని చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి విరచిత
జీవయాత్రా ప్రశంసనుండి]

"ఇట్టి దుర్భిక్షకాలమం దెపుడొ పూర్వ
ముపనిషత్తుల వినఁబడు నువిదలతల
మానికంబనుబోలెడి మగువ యొకతె
పుట్టె మన భారతీయుల పుణ్య మనఁగ.

కలిమికిఁ దానకంబయిన కాంచనపల్లి కులంబునందుఁ గాం
తలతలమానికంబయి తనర్చెడి రంగమకున్ మహాతపః
కలితుఁడు రంగనార్యునకుఁ గాదిలికూఁతురుఁగా జనించె జ్ఞా
నులకునునక్కజంబు మదినూల్కొనఁజేయు వెలంది పేరిమిన్.

పేరు జీవయాత్ర, ధోరణి సరళంబు,
తప్పు కానరాదు, తత్త్వ మెల్ల
యెడల వేద్య, మిట్టియెడద యే సాధ్వికిఁ
గలుగుఁ? బున్నె మెంతొ సలుపకున్న.

ఈయమ పాండితీగరిమ, మీయమ జ్ఞానవిశేష, మీ మహా
ధీయుతురాలివర్తన, విధేయత, యోగ్యత, నీతియుక్తి, యాం
గ్లేయకళాపరివిష్టత, మలీమసకార్యపరాఙ్ముఖత్వమున్
ధీయుతు లీకృతిన్ గనినఁ దెల్లముగాఁ బొడకట్టు సర్వమున్.

కావున విస్తరింపక యింకన్ విరమించెదఁ గబ్బమిద్ది స
ద్భావులకున్ ముదంబిడుచు భావికలార్థుల భాగ్యరాశియై
యీవిపులన్ యశమ్ముఁగని యెల్లెడల జయమందుఁగాక! యీ
కోవిదురాలి పుట్టువునకున్ ఫలమబ్బెడిఁగాత! పూర్ణిమా.

[కవిసార్వభౌమ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి కవి విరచితము]

తనవరసౌధమందు గురుదైవసమంచితసత్యపీఠముం
మునిజనసంప్రదాయమును బోషణచేసి గుహాస్తపస్థితిన్
బొనరించిమూఁడుప్రొద్దులనుబూజలొనర్చుచుఁబుణ్యవిగ్రహం
బనఁదగి ధన్యయైన కనకాంబ కెసంగుఁ జిరాయురున్నతుల్.

శా॥ ప్రత్యూషంబున లేచి స్నానమును దేవబ్రాహ్మణారాధన
ప్రత్యాహారవిహారముల్ సలుపుచున్ వ్యక్తిత్వమున్ గాంచనై
నిత్యైశ్వర్యముఁ గొన్నమేటి యయినన్ నిర్లిప్తయై జీవునిన్
సత్యాన్వేషణ సేయు మా కనకమున్ వర్ణింతు బ్రహ్మంబునాన్.

(బ్రహ్మశ్రీ కురుకంటి సూర్యనారాయణశాస్త్రిగారు రచించినది)

ఉ॥ తూచిన మోచ కిద్ది సరితూఁగు రసంబది శాంతమూర ! నేఁ
జూచితి జీవయాత్ర పరిశోధనగాఁ బ్రతిపద్య మందుఁ దా
ల్దోచదు స్వస్వరూప మవలోడన సేయు తదైక్యభావనా
సూచన లింపు లౌఁ గనకసూక్తులు ముక్తికిఁ దావలంబగున్.

ఉ॥ కాంచనపల్లివంశమునఁ గాంచిన మా కీర్తిరత్నమాల యీ
కాంచనగాత్రిధీపరమకాంతి తమోహారమౌచు జీవదే
వాంచితసచ్ఛిదైక్యరమవర్ణన సేసిన "జీవయాత్ర" పాత్రి
పంచిక ముందుదాకఁ గడువాసిగ నుండుత కీర్తిభాసిలన్.

(విమర్శకాగ్రేసర నాగపూడి కుప్పుస్వామి అయ్యగారు)

కం॥ భవ్యంబై లలితపద
స్తవ్యంబై వఱలు సుజనసంసేవ్యంబై
దివ్యంబై పండిత సం
భావ్యంబై నీదు కృతులు మహిఁ గనకాంబా!

చ॥ విమలములైన భావములు; విశ్రుతమై తగురీతు, లార్యవం
ద్యములగువృత్తములుఁ నయనిధానములైన గుణంబులుఁ మనో
జ్ఞములగువాగ్విలాసములు, చక్కనికాంతులుసొంపుమీఱు ను
త్తమసతిలీల నీదు కవితాసతి చెన్నలలారు నమ్మరో!

కం॥ నీరీతిఁ గవితచెప్పెడు
నారీతిలకముల నేఁ గనఁ గనకాంబా
హారియశోవిభవంబులు
మారరమణుని దయను జెందుమా మహిలోనన్.

(బ్రిహ్మశ్రీ వాజపేయయాజుల రామసుబ్బరాయ,
వేంకటనారాయణ సోదర కవులు)

ఉ॥ సత్యము దాపనేటికి రసజ్ఞులు మెచ్చఁగఁ దత్త్వబోధసల్
నుత్యములైన భావములు నూల్కొనునట్లు రచించినావనౌ
చిత్యము గానరా దెచటఁ; జెప్పఁగ నేటికిఁ గల్గు జన్మరా
హిత్యము, మోక్షముగ్గలుగునింతటిసత్కృతిఁ వ్రాసినందునన్.

ఉ॥ ఇంతకుమించి వేఱ వచియింపఁగనేటికిఁ బెక్కుసార్లు శా
కుంతల మొక్కటే యశము గూర్పఁగఁజాలిన గ్రంథరాజ మా
వంతయులేదు సందియము నాపయి నీదగు 'జీవయాత్ర' ఖం
డాంతరమందు నిల్పఁగల దంతకు మించిన కీర్తికీర్తులన్.

(సకలకలావిచక్షణ కాశీ కృష్ణాచార్య పండిత కవీంద్రకృతము)

'మహాశయా! జీవయాత్రియను పుస్తకరత్నమును గూర్చి నాయభిప్రాయము కావలయు నన్న గ్రంథములోని యొక్కొక్క పద్యమునకు రెండేసిపద్యములవంతునన్న నాయభిప్రాయపద్యముల వ్రాసినఁగాని చాల దని నాయభిప్రాయము. అయ్యది యసంభవమని తోఁచి యనంతానంతగుణపరిపూర్ణుఁడగు భగవంతుని వర్ణించువేదములను బ్రణవమున నిమిడ్చినట్లు జీవయాత్రియందు నాయభిప్రాయముల నీక్రింది యొక్కపద్యములో నిమిడ్చి వ్రాసితిని, గైకొనుఁడు.

ఉ॥ కాంచనపల్లివంశతిలకం బగు నో కనకాంబ! నీకృతిఙ్
గాంచితి దానిలో రసముఁ గాంచితి నీవలె నిట్టికైతలఙ్
గాంచిన కాంచనాంగులను గాంచుటదుర్ఘటమంచు విస్మితిఙ్
గాంచితి నీదుభక్తికి నఖండవిరక్తికిఁ దృప్తిఁగాంచితిన్.

(కవితాభూషణ శతావధాని దోమా వేంకటస్వామి గుప్తగారు)

ఉ॥ కాంచనపల్లివంశము నిఁకఙ్ కనకాంబికపేరు నల్ల బో
ధాంచితుఁడాలిసత్కృతి సమంచిత మంచును నిర్ణయింపఁగా
సంచితుఁ డిందుశేఖరులకాకృతి వేంకట సత్కవీందుఁడే
మించ నికెందు దేలఁగల మేల్మితనంబున సందియం బొకో!

(జయపురాస్థానకవి కవిభూషణ సెట్టి లక్ష్మీనరసింహ కృతము)

ఇంటిపేరను దనపేర హేమముగల
యట్టి కాంచనపల్లి కనకమ్మ మేలి
వన్నె కనకమ్మకవిత సువర్ణకలిత
మాప సొమ్మాట యఙకొమ్మ! యలుగకమ్మ!

(శ్రీజయపురాధీశ్వర శ్రీశ్రీవిక్రమదేవవర్మ మహారాజకృతము)

"జ్ఞానమును పాండిత్యమును గవితాశక్తియుఁ గల మీ యట్టి నారీరత్నములు గలుగుట భారతదేశము చేసికొన్న పుణ్య ఫలము."

[విద్వాన్ దర్భా కృష్ణమూర్తి, ఎం. ఏ. గారిచే రచియింపఁబడినది]

క॥ పలికినది హంసజయమట
పలికించినవాఁడు గురుఁడు బళి! పాలాన
జ్ఝల నాగభూషణుండట
పలుకెల్లను నమృతమంచు బలుకన్ వలెనే.

క॥ సద్గురుకావ్యం బౌట వి
యద్గంగాధార ధార; యల గాథయుఁ దా
సద్గతికిఁ బథముసూపు ల
సద్గాయత్రీసుమంత్రసారం బౌరా!

క॥ శ్రవ్యంబుగ మున్ నుడివిన
దివ్యం బగు జీవయాత్ర దృశ్యం బౌటన్
అవ్యక్తము నవ్యంబుగ
సువ్యక్తం బైనచొప్పు సూపట్టెఁ జుమీ!

ఉ॥ కింకవిరాజమత్తగజకేసరి బాలసరస్వతీంద్రుఁ డా
వేంకటశాస్త్రిలోనగు కవిప్రవరుల్ తలలూఁచి మెచ్చఁగా
నింకను నీకృతిన్ గుఱించి యెవ్వరు నేమి వచింపఁగావలెన్
వంకలు వెట్టువారు మఱి వంకలు దిద్దఁగలారు నుందురే!

మద్రాసు విశ్వవిద్యాలయాంధ్రపరిశోధకాచార్య
[శ్రీపాద లక్ష్మీపతి శాస్త్రిగారు]

'శ్రీమతి కనకాంబగారి జీవయాత్ర కొనియాడఁదగినది. ధర్మము, భాషాస్తవము, పరమార్థచింత, పరమేశ్వరధ్యానము ప్రధానముగా వర్ణింపఁబడు కనకాంబగారికవిత్వము విబుధ శ్లాఘాపాత్రము. అట్టి విదుషీమణి యిట్టి కవిసార్వభౌముని సత్కరించుట యెంతయు సహృదయుల కానందము.'

[కవిసార్వభౌమపారితోషికసభలో నుపన్యాసము]

మ॥ భవదీయంబగు జీవయాత్ర కవితాపాండిత్యసదీప్రతులన్
గవిరాజాదినుతంబు హంసవిజయాఖ్యానంబు నీ నాటకం
బవుఁగా భారతధర్మబోధనపరంబంచున్ నుతుల్ సెందె స
త్కవయిత్రీ కనకాంబ తద్వచనమే తథ్యంబు నే జెప్పెదన్.

గీ॥ ప్రబలపాశ్చాత్యమోహంబు ప్రబలకుండ
ధర్మసన్మార్గలక్ష్య ముదారబుద్ధి
కలుగఁ బ్రేరించు సత్కావ్యకలనచేత
కవితిలక కీర్తిశాలిని కనకమాంబ.

శ్రీ కవితిలక కంచనపల్లి కనకాంబా

జన్మాది ప్రశంస.

(స్వయముగఁ గనకాంబగారు రచించిన పద్యములు)

ధీరుఁడు కొమ్మనార్యుని ప్రతిష్ఠను గిరితిపేరుకొన్న గుం
టూరునఁ బుట్టియుఁ జనకుఁడుఁ బినాఁడె చనంగ వచ్చి న
ల్లూర వసించి నేఁ జదువులుఁ బతకంబులు సత్కవిత్వముఁ
బేరును బెంపుఁ గంటి నిటఁ బెద్దలు నన్ను ననుగ్రహింప మా
యూరిదియేయటంచు ముద మొందెద శాంతియయోధ్యనుంబలెన్

మా పెద్దల్ పలునాట వాటముగ మున్మాచెర్లలో వెండి దా
చేపల్లిన్ గడు దానభోగముల వాసింగాంచు వ్యాపారులై
భూపశ్రీ విలసిల్లినారు కళలన్ భూదేవులన్ దేవులన్
గాపాడంగఁ గడంగినారు భృతులన్ గల్పించి మేలెంచుచున్.

మామాతామహులందినారు మును సన్మానంబు గోల్కొండలో
హేమంబుల్ మణులున్ సువస్తువులు భూమీశుల్ సమర్పింపను
ద్దామప్రేమ హరిన్ భజించిరి మహత్త్వంబంది వేదాద్రిలో
నామం బిప్పటికిన్ వినంబడెడు ధన్యత్వంబు మా కద్దయే.

సీ॥ బాల్యంబుననె యాంధ్రభాషాకవిత్వంబు
నఱిపె ముక్క మంగు రామానుజుండు
ఆంగ్లవిద్యారహస్యంబు నా కెఱిఁగించె
లీలమైఁ బిదప ప్రైస్‌డేలుసాధ్వ
సాంస్కృతసాహిత్యసంప్రదాయము నృసిం
హాచార్యపండితుం డవలఁ దెల్పె
విజ్ఞానసంఘముల్ వివిధపరీక్షల
బంగారుపతకాలఁ బ్రీతిభఁ గూర్చె
క్వీనుమేరీకళాశాల పిదప నంబ !
యాంధ్రబోధకురా లను నాఖ్యఁ దెచ్చెఁ
బాఠ్యపుస్తకనిర్ణయపరిషదర్హ
నను యశము విశ్వవిద్యాలయంబె కూర్చె.

సీ॥ పదియు రెండవయేటఁ బలికించితివికదా
నెల్లూరు శ్రీరంగనేతృమహిమ
పదియునేనవయేటఁ బ్రీతిభఁగూర్చితికదా
నారీసభాగ్రాసనమున నిల్పి
పదియునారవయేట వారణాసీయాత్ర
చెప్పించితివికదా సీసమాల
నెలపాత్రియమున లిఖియింపఁజేసితికదా
వాసి కెక్కిన మాసపత్రికలకుఁ

దరుణభావంబు రానట్టి తరుణమందె
పాండవజయంబు గౌతమప్రభునిచరిత
మమృతవల్లియు వ్రాయించి తంబ! యర్థ
కాయభూషితభర్గ! యో కనకదుర్గ!

మ॥ అమృతానందగురూత్తమాంఘ్రిజలజం బొప్పన్ సంజూపించి త
త్త్వమునెల్లన్ బ్రకటించి యాఘనునిబోధం బొప్పఁ దత్త్వార్థ కావ్యమునైవేద్యముగాన్ సాక్షాదంబుగల్పించి రూ
వ్యముగా వ్రాయఁగఁ జేసినవ పులకాహ్లాదంబుఁ గల్పింతు న్యా
య్యముకా! నీపదభక్తరాంధ్రకు నసాధ్యం బేది కాత్యాయనీ!

సీ॥ ఏనుఁగుపై నెక్కి యూరేగి సత్కవులకు
బెట్టుకూర్చినవాఁడు వేంకటకవి
ముగురువ్రాసిన వేదమును భారతము నొంటిఁ
గృతిఁజేయు సుకృతి శ్రీకృష్ణసుకవి
కృతివిమర్శకుల కగ్రేసరుం డనుఖ్యాతిఁ
గొన్నట్టి దిట్ట యా సుబ్బసామి
సర్వకళావిచక్షణుఁడు సత్కవి యన్న
కీర్తిఁ గాంచిన కాశికృష్ణబుధుఁడు
నన్ను నాజీవయాత్ర మన్ననలు సలిపి
కవితిలక మంచు నన్నెంతొ గారవమునఁ
బిలుచు చెల్లను నీకృప కలిమిఁగాదె
తనువిభూషితభర్గ! యో కనకదుర్గ!

ఉ॥ పండితగమ్యమౌటను బ్రబంధమునౌటను జీవయాత్ర భ
క్తుండగువానికిన్ దెలియుధోరణి నాటకమున్ రచించి భూ
మండలమందు సద్గురులమార్గము నిక్కలి నిల్పుటెల్ల నీ
వండగ నుండఁగాదె జగదంబిక! సాధ్య మదేరి కన్యథా?

చ॥ శ్రవణసుఖంబుగా నమృతసార మన న్మనమున్ హరించుచు
న్భవభయబాధఁ బాపుచును మాధవపాదసరోజచింతనన్
దవులుచు నెల్లవారల ముదంబున నట్టిప్రబంధరాజమున్
జవులొదవంగ నే నమృతసారము వ్రాసితి నంబ! త్వత్కృపన్.

మ॥ అమృతానందగురున్ బరున్ దలఁచి బ్రహ్మానందసారంబునాఁ
గమనీయంబగుగబ్బ మంబ యటు పైఁగల్పించితిన్ దత్త్వబో
ధము జిజ్ఞాసువులైనవారలకు హత్తిన్ జిత్తమం దార్షమా
ర్గమును స్వదేశమునందు నిల్పు ఘనకాంక్షన్ నేటికాలంబునన్.

మ॥ భగవద్భాగవతాంఘ్రిసేవనమె మద్భాగ్యంబుగా వ్రాసి పె
ట్టఁగఁ బంకేజభవుండు లౌకికపుబాటల్ వీడి మోక్షంబు తి
న్నఁగఁ జేర్పంగల సద్గురూక్తులను డెందంబందున న్నిల్పి దీ
క్షగ సత్కావ్యములన్ రచించెదనుసాయీచ్ఛారదాసత్కృపన్.

శ్రీమతి కంచనపల్లి కనకమ్మగారి స్వగృహము

"కవితిలకకుటీరము"

(ధర్మవాది దంటు శ్రీనివాసశర్మ, బి.ఏ. బి.యల్., గారు రచించినది)

క॥ కవితిలకకుటీరము బ్రి
హ్మవిచారముచేయునట్టి మహనీయులకున్
రవిచంద్రు లుండుదనుకను
భువి శరణంబగుచు వెలయు మోక్షసదనమై.

(బ్రహ్మశ్రీ బలిజేపల్లి లక్ష్మీకాంతకవిగారు రచించినది)

చ॥ కవితిలకాంకితంబయిన కాంచనపల్లికుటీరమందు భా
ర్గవి కొలువుండి కోడలు సరస్వతి గానకవిత్వముల్ త్రయీ
వివిధరహస్యముల్ నుడువ వించు ముముక్షులుగొల్వసంతతో
త్సవములతోడ నారవిసుధాకరతారకముల్ రమించుతన్.

విజ్ఞానచంద్రికవారి

కనకాంబా ప్రశంస.

ఆచంట లక్ష్మీపతి, బి. ఏ., ఎం. బి. సి. ఎం.,

మేనేజరు, విజ్ఞానచంద్రికా ఆఫీసు,

చింతాద్రిపేట, మద్రాసు, ది 14—9—1912.

అమ్మా !

తా మీ సంవత్సరము మా విజ్ఞానచంద్రికాపరిషత్తు సం దండతీకంటె నెక్కుడు గుణముల సంపాదించి యీక్రింది బహుమానములఁ బడయగలిగితి రని తెలుపుటకు మిక్కిలి సంతసించుచున్నాము. నూటికి వరుసగా సాహిత్యమునను, చరిత్రమునను, 85 83 గుణములను, శాస్త్రమునం దేబదింటికి 29 గుణములును వచ్చినని. రొఖముగా రు 216-0-0 లును, ఆరు సువర్ణపతకంబులును దమకు బహుమానముగా నియ్య బడును. ఆంధ్రనారీరత్నములలోఁ దమబోటి విద్యావతి యింతటి జయమును గాంచినందుల కాంధ్రలోకమంతయు గర్వపడ వలసి యున్నది. ఇంకను తమబోటి నారీరత్నముల నీ భారత వర్షమున జన్మింపఁజేయ భగవంతుని సదా ప్రార్థించుచున్నాము.

చిత్తగించవలయును.

ఇట్లు,

(సంతకము) వేమూరి విశ్వనాథశర్మ, ఎం. ఏ.,

కార్యదర్శి.

శ్రీమతి కనకాంబగారి బహుమానముల

—♦ వివరములు ♦—

1. మొదటిబహుమతి మండలివారిది. 116-0-0

2. స్త్రీలలో మొదటిబహుమతి
శ్రీ పిఠాపురము రాణీగారిది. 100-0-0

3. సాహిత్యములో మొదటిబహుమతి
శ్రీయుత నెమలి పట్టాభిరామారావుగారిది. బంగారుపతకము.

4. చరిత్రములో మొదటిబహుమతి
శ్రీరాజా నాయని వెంకటరంగారావు బహదరుగారిది. బంగారుపతకము.

5. ప్రకృతి శాస్త్రములో మొదటి బహుమతి
శ్రీపానుగంటి రామానాయనింగారిది. బంగారుపతకము.

6. స్త్రీలలో సాహిత్యమునందు మొదటి బహుమతి
కృష్ణాజిల్లాలో నొక జమీందారుగారిది. బంగారుపతకము.

7. స్త్రీలలో చరిత్రమునందు మొదటి బహుమతి
కృష్ణాజిల్లాలో నొక జమీందారుగారిది. బంగారుపతకము.

8. స్త్రీలలో శాస్త్రమునందు మొదటి బహుమతి
కృష్ణాజిల్లాలో నొక జమీందారుగారిది. బంగారుపతకము.

శ్రీభాష్యాయ నమః

ఆనందసారము

శ్రీధర శంకర విబుధా
రాధితరామేశ! భక్త రంజకవేషా!
బోధస్వరూప! వేంకట
నాథా! గురుమూర్తి! శరణు నానాధారా! ౧

గీ॥ విఘ్ననాథుని, పార్వతీ విశ్వనాథు
గోపికానాథు, గురునాథు, గూఢపాదు
భారతీనాథు, వేంకట ప్రాణనాథు
బ్రహ్మమయులని భావించి ప్రస్తుతించి
పరమభక్తిని భజియించి గురువరేణ్య!
మేము నీకృప నిల్చియున్నాము కృష్ణ!
ఆత్మమయత నిట్లిదిగో ధన్యాత్మ లగుచు
దేవకీవసుదేవసంజీవనంబ! ౨

సీ॥ భక్తరక్షణమునఁ బ్రాలుమాలిక లేమి
నాదినారాయణుఁ డని భజింతుఁ
దత్త్వబోధముఁ జేయుతఱి జ్ఞాననేత్రుఁడౌ
సాక్షాచ్ఛివుం డని సన్నుతింతు

శిష్యతతికి మహా♦భాష్యంబుఁ జెప్పెనో
నల పతంజలియ యం ♦ చభినుతింతు
నుపమానముల యుక్తి♦యుక్తమౌ సూక్తులఁ
గాళిదా సని భక్తిఁ ♦ గేలుమోడ్తు
మద్గురుస్వామి సాహిత్య♦మార్గదర్శి
సకలశేఖరు నత్యంత♦శాంతమూర్తిఁ
బరమకరుణాళు నమితవి♦శ్వాసపరుని
భోగి సర్వపరిత్యాగి ♦ రాగి యోగి. ౩

ఆ॥ వె॥ భక్తవరులఁ గూర్చి ♦ పలువేషములఁ దాల్పఁ
దెలియ మెట్టు లెట్లొ ♦ పలుకుచుందు
కాని వాని కెందుఁ ♦ గైవల్యమై యుంట
నిత్యమంగళుండు ♦ నిఖిలవిదుఁడు. ౪

క॥ భరియింపరానికష్టము
లరయ నవస్థాంతరంబు ♦ నతిశీఘ్రముగా
నరులకుఁ గల్పించును శ్రీ
హరిచ్ఛ నూరకయు నట్టు ♦ లౌఁ జిత్రగతిన్. ౫

ఆ॥ వె॥ తన కొకఁడు సహాయ♦మును జేయనేరఁడు
పట్టిప్రాకులాడు ♦ వట్టిభ్రాంతి
గట్టిభక్తిలోనఁ ♦ బుట్టఁజేసిననాఁడు
హరి యొసంగును సక♦లార్థసిద్ధి. ౬

ఆ॥ వె॥ కాన నీశ్వరేచ్ఛ♦కై వేచియుండుట
దొరల కుండు టెంచ ♦ దొడ్డబుద్ధి
కామధేను వదియ ♦ కలవానిఁ జేయంగఁ
బూర్ణదీక్ష దానిఁ ♦ బూను టొప్పు. ౭

క॥ దీనుండై హీనుండై
మానవులక్ సేవఁజేయ ♦ మరగిన పిదపక్
మానము వీడిన నీచున
కౌనె సులభశైలి విడిచి ♦ హరి భజియింపన్. ౮

ఆ॥ వె॥ మాట లెందునుండి ♦ మఱలుచుండును, దేని
మనసు చేరలేదు, ♦ వినుము! యట్టి
యాత్మయై వెలుంగు ♦ నతనివిషయ మంతె
గాదె! తద్భజనము ♦ జ్ఞానధనము. ౯

క॥ అంతయు బ్రహ్మం బను-చోఁ
జింతకు నెడ మేది? మనమ! ♦ శ్రేయోవృద్ధిన్
గాంతువు, శాంతిని నటుపైఁ
గాంతువు, సర్వార్థసిద్ధిఁ ♦ గాంచెద వటులన్. ౧౦

క॥ జీవేశ్వరజగములు తే
వేవిధిఁ బరికింప దేవుఁ♦డే యని తెలియక్
భావం బట్టటు నిలుచుట
కేవలతత్త్వంబు రామ♦కీర్తనము సుమీ! ౧౧

గీ॥ ఆత్మ యేకంబు నద్వితీ • యంబు నగుట
నిత్య మానంద మగును, సం • దేహ మేల?
చిత్రమూర్తిఁ దాల్చునెడలఁ • జేవ చెడక
సర్వమును బ్రేరణముఁ జేయు • జంతువుల కెఁక
స్వాత్మపోషించు శ్రమ మేల • సతత మిట్టి
శ్రీగురూక్తులఁ దెలిసి నిః • శ్చింతమైని
నమ్మి శాంతించి శ్రీహరి • నెమ్మనమున
భక్తి భజియించువారికిః • బరమపదము! ౧౨

క॥ పలుభంగులసంకల్పం
బులు కలుగక లెక్కసేయఁ • బోకుము జీవా!
కలదానివాచకం బది
కలకాలముఁ బ్రణవ మూఁతఁ • గావింపు మొగిన్. ౧౩

క॥ సకలేంద్రియములతోఁ గను
నొకఁడై యానంద మాత్మఁ • డూరక యేలా
వికలత నుడివడ మనసా!
సకలము బ్రహ్మంబు తెలియఁ • జాలినఁ జాలున్. ౧౪

గీ॥ సకలమతసారసంగ్రహ • సత్ఫలంబు
శాంతి యది కల్గు జుమ్మ ని • శ్చింత నిలువ
నట్లు నిల్చుట తత్త్వంబు • నరయుపిదప
స్వస్వభావంబుఁ దెలుప నీ • శ్వరుఁడు గురుఁడు. ౧౫

గీ॥ భర్తృతేజంబు భార్యగ♦ర్భంబునుండి
బయలుపడుచుండుచందాన ♦ బ్రహ్మసార
మద్ది గురుముఖమున నుండి ♦ యవతరింప
విన్నదానినిఁ దలఁదాల్చి ♦ విహితవృత్తి
నున్న నున్న దున్నటు గందు ♦ రుత్తము లిల. ౧౬

క॥ ద్వేషము రాగము లేకయ
వేషంబున కొప్పునట్లు ♦ వివిధగతుల సం
తోషంబున నటియించిన
దోషంబే! సూత్రధారు♦తో నైక్య మగున్. ౧౭

క॥ జీవన్ముక్తుం డవ్విధిఁ
గేవలచిన్మూర్తిఁ దాల్చి ♦ క్రియల నడుపుచో
దేవునితో నైక్యంబున
ధానన మొనరించుఁ గద! ప్ర♦ధానము భంగిన్. ౧౮

క॥ ఉన్నది వెలిలోఁ దోఁచుచు
నున్నది జగమట్లు తోఁచు♦చున్నది యొకఁడై
యున్నది తోఁచుటయు న దని
కన్నఁ గురుసూక్తి దాని♦కన్నఁ గలదే? ౧౯

క॥ జీవునివలెఁ దద్యత్నము
కేవల మాభాస మీశు ♦ క్రీడ యొకండే
కేవలునిం బలె సత్యము
కావునఁ గేవలకృప మముఁ ♦ గావఁగ వలయున్. ౨౦

క॥ ఆదిమరూపము హరికై
యాదిమకారణము సృష్టి•కై నది నానా
నాదాత్మక మోంకారము
సాధులలోఁ బ్రణవసంజ్ఞ • జరగు న దేలా? ౨౧

క॥ నానాత్వం బేకత్వము
జానగు శశ్వత్వ మాత్మ • సత్యత్వంబున్
బూని శుచిత్వము సిద్ధం
బౌ నాదిమిథునము ప్రణవ • మన బ్రహ్మంబే. ౨౨

క॥ కేవలుఁ డశరీరుఁ డుకద,
కైవల్యము వానికీడ్ర•గద, కర్మ మనన్
జీవునకు సిద్ధమిథునము
నేవేళ భజించుచుంట•యే ముక్తికదా! ౨౩

క॥ జీవునివలెఁ దోఁచుచుఁ దా
దేవుండై యుండుదానిఁ • దెలియు మహ మ్మం
చేవేళ సోహ మని నా
సావివరములందు నద్ది • జపియించుఁగదా! ౨౪

సీ॥ గిన్నె యన్నది రజతమై • యున్నభంగి
విశ్వ మన్నది బ్రహ్మమై • శాశ్వతముగ
నున్న దవ్విధి యహ మన్న • దున్న దౌర!
యది సనాతన మని సోహ • మనుట తెలుపు
హంసతత్త్వంబుఁ గన్గొను • హంస నిజము. ౨౫

క॥ ఆవిధమున నీరూపము
శ్రీవల్లభ జగ మటంచు ♦ శ్రితవత్సలతన్
నీవే శ్రుతివై తెల్పఁగ
జీవుఁడు వేఱొక్కఁడిక్కుఁ ♦ జిక్కన దేలా? ౨౬

క॥ దేవా! మా కీశంకల
తో వేళన్ గడప నేల? ♦ తోడ్తో సర్వం
బీ వని గొల్చిన నీవై
రావలసినయద్ది మాకు ♦ రా నిత్తు హరీ! ౨౭

ఉ॥ యత్నములేకకల్గు సక♦లార్థము లుత్తమముల్ గ్రహింపనౌ
రత్నములట్లు సాన నిడి ♦ రమ్యతరంబుగఁ జేయవచ్చు న
ద్యత్నముతోడ వానినియ♦థార్థములౌటఁగదా వృథాసుమీ
నూత్నముగాసృజించుకొన♦నొచ్చుటసర్వము సిద్ధమౌటచేన్.

ఉత్పలమాలిక.

ఇచ్చునుబాలుతల్లి మొద♦లిచ్చును మేఘుఁడునన్నదుల్ జలం
బిచ్చును సస్యవృద్ధి నిల ♦ యిచ్చు ఫలంబుల వృక్షరాజిఁ దా
నిచ్చును సచ్చరిత్రుఁడు న♦నేకముఖంబుల బోధ మౌర! యీ
యిచ్చిన వన్నియున్ దనివి♦నీయ వదేలొకొ? నీకు జీవ! ఛీ!
మ్రుచ్చిలఁజొచ్చెదాత్మఁగని♦మూలధనంబదియున్ గ్రమంబుగా
నిచ్చును లెస్సరక్తమును, ♦ హేయఁపురొంపియు, లోహజాతమే

యచ్చపురాళ్లు, నొక్కమెయి ♦ నాఁకలిఁదీర్పఁగ లేనివయ్యయో
నిచ్చలు గాథఁజొన్ప నవి ♦ సిద్ధైపుదాఁకనివేల భక్తితోఁ
బుచ్చుముకాలమీశ్వరునిఁ ♦ బొందెడువేడుక మంత్రరాజమున్
జెచ్చెరనుచ్చరింపుచును ♦ శేషవిభూషణునాశ్రయింపుచున్. ౨౯

క॥ భజనము మాపని యనియు, వి
భజనము గా దంచుఁ దెలుపు ♦ భక్తుల విని న
మ్ముజనుఁడు భవమున్ దాఁటు, గు
రుజనములన్ భక్తిఁ గొల్చి ♦ రూఢి నెవండేన్. ౩౦

ఆ॥ వె॥ ఏల వచ్చితి నిట ♦ కెవ్వండు నావిభుం
డేమి సేయవలయు ♦ నెద్ది దిక్కు
టంచు నార్తిగుందు ♦ నాబ్రహ్మ కెవఁడు మున్
దెలిపె సర్వ మతఁడు ♦ తెలుపు మనకు. ౩౧

ఆ॥ వె॥ కాన నతనిఁగూర్చి ♦ గాథానురక్తితో
శక్తికొలఁది మొత్తి ♦ చాలపెట్టి
వలనుపడక తుదకు ♦ వైరాగ్యమునఁ గాష్ఠ
మట్టు నిలువ హరియ ♦ యుట్టిపడఁడె. ౩౨

గీ॥ అఖిలమందు సోహ ♦ మను విలాసముభంగిఁ
బ్రకృతి యంతరాత్మ♦ప్రకటనంబుఁ
జేయ నాకృతి యిది, ♦ సిద్ధసంకేతంబు
అర్థ మరయఁగఁ బర♦మాత్మ సుమ్ము. ౩౩

సీ॥ రామతాదాత్మ్యంబు ♦ కామింపఁ గలనాఁడు
కామింపఁదగినది ♦ కలదె భువినిఁ
కృష్ణతాదాత్మ్యంబు ♦ నిచ్ఛగించిననాఁడు
నిహమందుఁ గల దెద్ది ♦ యిచ్ఛగింప
బ్రహ్మానుభూతినిఁ ♦ బడయఁగోరిననాఁడు
భువినిఁ గోరఁదగిన♦భూతి కలదె
ఆచార్యకృపచేత ♦ నాత్మవిద్య లభింప
నానంద మన్యత్ర ♦ యరయఁ గలదె
నిన్ను మరగిన మానసేం♦ద్రియము లెట్లు
చీఁటికిని మాటి కితరంబుఁ ♦ జేరనేర్చు
ముక్తియందేని మోహంబు ♦ పుట్టదన్న
రామ శ్రీరామ శివరామ ♦ రామకృష్ణ! ౩౪

గీ॥ తెలియ మనుకొనువారలె ♦ తెలిసికొండ్రు
తెలిసికొంటిమి యనువారె ♦ తెలియకుండ్రు
అనుకొనుట యాట రెండు సు ♦ మ్మనుభవమున
నుండి కాని దనుకొనుచు♦నుండు నిజము. ౩౫

గీ॥ నిత్య మాత్మానుషంగస♦న్నియతి నుండు
జీవుఁ డెవ్విధిఁ బరలోక♦చింతఁ గుందు
నాత్మమిథునంబు క్రీడించు ♦ నవసరమున
నితరులును రారు వారు ♦ రానీరు వారి. ౩౬

క॥ తన ప్రతిబింబము దిద్దఁగ
జనుఁ డెంతే యత్నపడిన ♦ జరగునె యది తా
తనదేహబింబమందున
నొనరిచి యద్దమునఁ గనఁగ ♦ నొప్పున్ మార్పున్. ౩౭

క॥ తనరూపము తన కగపడుఁ
దను దా శుద్ధుండు గాఁగఁ ♦ దద్రూపంబే
గన నగుఁ దన దగు జగ మటు
కనుకన్ దనలోన మార్పు ♦ గావలె నరయున్. ౩౮

గీ॥ దృక్కు గానట్టివానికి ♦ దిక్కు లేదు
సత్య మరయంగ శాశ్వత♦సౌఖ్య మరయ
మోహమున మున్గ ముంచంగ ♦ మూఢవితతి
కూహచేఁ జేయఁ జాలిన ♦ దూఁకదంపు. ౩౯

ఆ॥ వె॥ కామరహితమైన ♦ కర్మంబు గలచోటఁ
గారణంబు లేని ♦ కరుణ గలదు
భక్తుఁ డెఱుఁగు నెఱుఁగు ♦ భగవంతుఁ డన్యుల
కంతయు నొకరీతి ♦ నతిశయోక్తి. ౪౦

క॥ ఇన్నియు గురుముఖమునఁ దాఁ
గన్నన్ లోకంబుఁ గనఁగఁ ♦ గాంక్షించు నొకో
తిన్నఁగ స్వస్థుండై సం
పన్నుండై మించుఁగాక ! ♦ పన్నగభూషా ! ౪౧

క॥ కలవారికెల్ల నెందున్
గల సకల మహాంపదార్థ◆గతసత్వం బన్
గలమాట విందు విటు కనఁ
గల యీ ప్రతిబింబ మాత్మఁ ◆ గల బింబముదే. ౪౨

క॥ మును దా నజ్ఞానంబున
జనియించిన మగఁడు లేఁడు ◆ జనకుఁడుసుమ్మా!
మును దా నజ్ఞానంబున
జనియించిన జీవుఁ డేఁడి ◆ శౌరియ సుమ్మా! ౪౩

క॥ అంతయు బ్రహ్మం బను నసి
శాంతిదమున్ బెండ్లియాడ ◆ సకలేంద్రిలకై
చింతామూలముఁ ద్రుంపఁగ
వింతఁగఁ గంకణముఁ దాల్చు ◆ విప్రులలోనన్. ౪౪

గీ॥ చేతనంబైన నేమి య◆చేతనంబ
యైన నేమి భేదంబు చే◆యంగ రాదు
సర్వమున రామచైతన్య◆శక్తిలేదె
ప్రేరణముచేయు లోన ◆నభేదగతిని. ౪౫

క॥ జ్ఞానాజ్ఞానంబులు త
త్త్వానుభవప్రాప్తు లరయ ◆ నానందము దుః
ఖానలమున్ గలిగించును
జ్ఞానానుభవములవలనఁ ◆ గద మోక్షంబున్. ౪౬

గీ॥ అంతయును బ్రహ్మ మనుచు న♦త్యంతభక్తిఁ
గొలుచు మా కేల మీమీఁద ♦ నలుకఁబూన
ధర్మధర్మియోగంబునఁ ♦ దనరుచుంట
మాకు ధర్మంబు మీమీఁద ♦ మత్సరంబె. ౪౭

క॥ ఎవరికిఁ దగినది వారికిఁ
గవికూర్చెన్ బ్రహ్మ బుద్ధిఁ♦గను నిత్యంబున్
శివశివ! స్వాహంకారము
లవమేనియు వానిచర్య♦లన్ లేదు సుమా! ౪౮

గీ॥ దేని కేది యెట్లు యుక్తమో ♦ దాని కట్లు
చేయు న్యాయాధిపతిఁ జేరి ♦ జే యొనర్తు
తా నహంకృతి దానిలోఁ ♦ దగులుకొనిన
ముప్పు నిజ మని రాజాజ్ఞ ♦ చెప్పఁగాదె. ౪౯

క॥ జరిగినదానివిచారణ
జరుగఁగ నున్నట్టిదాని♦చర్చయుఁ గలియన్
జరిగెడు ముహూర్తలక్షణ
మరయఁగ నవి రెండు లేమి ♦ నానందంబా. ౫౦

ఆ॥ వె॥ ఆత్మ నీశ్వరునకు ♦ నర్పణం బొనరించు
భక్తశేఖరులకుఁ ♦ బ్రజ లొనర్చు
పుణ్యపాపసమితి ♦ పురుషోత్తమున కొటఁ
దత్తదుచితఫలము ♦ తప్పకుండు. ౫౧

ఆ॥ వె॥ ఊరకున్న భక్తు • నుచ్చస్థితిని నిల్పు
స్వస్వరూప మిచ్చి • సాఁకు స్వామి
యత్నపడెడువాని • నాకాశమునఁ ద్రిప్పు
నాశపెంచుఁ ద్రుంచు • నాత్మశాంతి. ౫౨

సీ॥ సహజసద్గుణమూర్తియై • సంతతంబు
స్వస్వరూపానుసంధాన•సమయమందు
విశ్వరూపంబుఁ దాల్చెడు • నీశ్వరునకు
నీకు జీవుల కొకరీతి • నిశ్చయముగ
నంతయును బ్రహ్మ మన్యం బొ•కింత లేద
టంచుఁ దెలిసిన యప్పుడే • యవధిగాన
మాకు నీతోడిదైక్యంబు • మంగళంబు
జీవసంజ్ఞశక్తి శివుండు • జీవుఁడౌట
కొర నేటి కన్యంబు సం•కోచ మేది. ౫౩

క॥ అనుభవసమయంబందున
ఘనయోచన సౌఖ్యకరము•గద పరికింపన్
అనుభవవిరహితయోచన
తను భవబంధంబునందుఁ • దగులన్ జేయున్. ౫౪

క॥ అనుభవముతక్క యోచన
గనరా దాత్మజ్ఞునందుఁ • గర్మము ధ్యానం
బును వాక్కు సమాధి నజుం
డనుసంధించినప్రకార • మతఁడై వెలయున్. ౫౫

గీ॥ వట్టిసన్నాయినొక్కులు ♦ కిట్ట వెందుఁ
జెవికిఁ బరుషంబుగాఁ దోఁచు ♦ సిద్ధ మరయ
శ్రుతియుఁ దగురీతిఁ దోడైన ♦ శోభఁ గాంచు
వట్టియోచన యివ్విధి ♦ వలనుపడదు. ౫౬

ఆ॥ వె॥ నిలువఁబడుట స్త్రీకి ♦ నింద్యంబు కార్యార్థ
మైన మే లటండ్రు ♦ దాని నట్లు
వట్టియోచన కొడి♦గట్టకుండినయెడ
జీవుఁ డనుభవమున ♦ దేవుఁడ కద! ౫౭

క॥ అనుభవ మర్థము ప్రాణం
బును వస్తువు లేకయున్నఁ ♦ బొల్లగుఁజుమి యో
చన, పదము, దేహ, మాకృతి
యనయముఁ దద్యోగగరిమ ♦ నానందదముల్. ౫౮

ఆ॥ వె॥ అనుభవించుచున్న♦యర్థంబు విడిచిన
యోచన యది దుఃఖ♦సూచకంబు
అనుభవార్థమందు ♦ నదియుఁ గర్మబ్రహ్మ
మందు రైక్యసిద్ధి ♦ యైన కతన. ౫౯

ఆ॥ వె॥ మాటి కాడుచుండు ♦ మాటాడఁగా నాల్క
యూరకాడఁజేయు ♦ నోగు నిజము
ఈవిధంబుగాదె ♦ కేవలవాసన
యనుభవరహితమయి ♦ యార్తిఁ దెచ్చు. ౬౦

క॥ కానక యోచన మానుట
యానందమహాబ్ధి నోల•లాడుట ధ్యానం
బూని చరించుట నెటులే
మౌనంబున నుంట భక్తి•మార్గము కృతికిన్. ౬౧

ఆ॥ వె॥ జీవుఁ డాత్మ మఱచి • సిద్ధంబు శూన్యుఁడై
జీవనంబు లేమిఁ • జింతఁ గుందు
జీవుఁ డాత్మఁ గూడ • దేవుఁడై విలసిల్లు
నేల విడిచి సాము • వీలుపడదు. ౬౨

ఆ॥ వె॥ ఈశ్వరుండు నామ • మీశేచ్ఛ క్రియగాఁగ
నతనిరూపు జగమె • యై వెలుంగ
మూటిలోన నైన • మూఁడుదాఁటిన నైన
మూఁడైయైన విష్ణు•మూర్తి సుమ్ము! ౬౩

క॥ అంతయు బ్రహ్మము సిద్ధం
బంతయుఁ దద్రూప మిద్ది • యాలోచన యా
వంతయుఁ గా దది నా దని
శాంతించి స్మరించు నిన్ను • సాధువు రామా! ౬౪

ఆ॥ వె॥ నీగురుండు మంచి•నేర్పరి గాఁ డయ్య!
నాగురుని భజించు • నాఁగ రాదు
నీసుతుండు తగఁడు • నీరాజ్యపదవికి
నాసుతున కొసఁగు మ•నంగఁ దగునె? ౬౫

ఆ॥ వె॥ నిజగురుండె గాదె ♦ భజనీయుఁ డెల్లైన
నెవరి కే స్వధర్మ ♦ మెంతయుఁ దగఁ
బాటుపడఁగరాదు ♦ పరధర్మమున కెందు
స్వార్థమునకు నెటు ప♦రార్థ మీదు. ౬౬

ఆ॥ వె॥ స్వార్థ మంగి గాఁగ ♦ నంగంబు లౌఁ బర
ధర్మము లవి గన స్వ♦ధర్మము లగు
వాని ననుసరింప ♦ వర్ధిల్లు స్వబలంబు
దానలేదు సుమ్మి ♦ ధర్మహాని. ౬౭

ఆ॥ వె॥ భక్తవరులగతులు ♦ బహుచిత్రములు చూడ
నీశుస్థితియు నొకఁడ ♦ యెంచిచూడ
సకలభక్తవరులు ♦ సామరస్యముఁ గాంత్రు
స్వానుభూతియే ప్ర♦మాణ మగుట. ౬౮

ఆ॥ వె॥ తెలిసి యాడుచుండు ♦ ధీరుండు లీనమై
తెలియ కేడ్చుచుండు ♦ నిలను జడుఁడు
కాని యిరువురకును ♦ గల్గు నానంద మా
యాట ముగియు పిదప ♦ నది నిజంబు. ౬౯

ఆ॥ వె॥ ఆటకొఱకుఁ బుట్టు ♦ నాద్వంద్వములఁ జూచి
మంచిచెడ్డ లూర ♦ కెంచ నేల
పుట్టులేనివాఁడు ♦ పుంఖానుపుంఖంబు
గా జనించు విష్ణుఁ♦డే జగంబు. ౭౦

క॥ అడుగనివానికిఁ జెప్పఁగ
బడనేలా పలుగతులను ♦ బాధల జీవా!
దుడుకుతనం బిఁక మానుము
కడఁకన్ విడువందు కాంక్షఁ ♦ గలవాఁ డెల్లన్. ౭౧

గీ॥ బాగుపడనివారిఁ ♦ బట్టి ప్రాకాడినఁ
బలుక వినరు తెలియఁ♦బలుక వశమె
ఆశలంబు నాశ ♦ నా కేల హరిహరి!
శ్రీనివాసుఁ డట్లు ♦ వారిఁ జేయ. ౭౨

క॥ ప్రారబ్ధంబున జీవులు
ధీరులు భీరులును నగుట ♦ తెలిసియు నేలా!
వారిని వీరిని నెంచుట
యూరా! యన నదియు రాము♦నాజ్ఞయ యనరే. ౭౩

శా॥ కానన్ జర్చలఁ గట్టిపెట్టు మిఁకన♦కృంజాక్షు సేవింపుమా
వానన్ వీనను గాల మేల జన స♦ర్వం ఖ ల్విదం బహ్మ యన్
జ్ఞానంబున్ మది నిల్పి నిల్వు మొకచోఁ♦గర్మానుసారంబుగా
మానంబున్ దగఁదాల్చిభక్తులకుస♦న్మార్గంబుసూచింపుచున్.

క॥ కోట్లకొలఁది ధనమును బలు
పాట్లు పడుచు సేకరించి ♦ పలుమఱు కన్ జీ
కట్లం గ్రిమ్మఁగ నీయా
చోట్లన్ సంచార మేల ♦ చూడుము నీలోన్. ౭౫

క॥ ముందంజ వేగ వేయుము
సందడి యెంతైన వెనుక ♦ చాయఁ గని మర
ల్పం దగదు దృష్టి నదియే
పొందు౯ బ్రహ్మానుభూతి ♦ పూర్ణప్రీతిన్. ౨౬

క॥ ఆత్మార్పణముం జేయు మ
హాత్మునికి౯ నిత్యశాంతి ♦ యానందము, ము
క్తాత్ముండే నిజముగఁ బర
మాత్మవిచారణ మిఁకేల ♦ యనిశ మవశతన్. ౨౭

క॥ భేదజ్ఞానము మూలము
మోదంబున కట్లు ఖేద♦మున కా రెంటన్
లే దాత్మానుభవం బని
కాదే కరుణయె రస మని ♦ కవు లందు రిలన్. ౨౮

క॥ కరుణయు శృంగారరసము
ధర మాయామాత్రములుగ ♦ ధన్యుఁడు గని శ్రీ
హరి స్వాత్మభూతిఁ గాంచును
దరియించును లేమి శ్రీనిఁ ♦ దనను దపమునన్. ౨౯

క॥ ఈ రెండు వియోగంబునఁ
గారణముం గాంచుఁ గాంచుఁ ♦ గార్యం బటు లే
ధారుణి యోగంబున నే
ధీరులు రెంటిని మృష యని ♦ తెలియుదు రాత్మన్. ౩౦

క॥ విరహమునఁ గరుణరస మగు
విరహార్తి హరించు రామ♦విభుయోగమునన్
విరహం బెఱుఁగని యోగం
బరయఁగ శృంగార మదియు ♦ నడఁగు సమాధిన్. ౮౧

క॥ రము ధాత్వర్థం బెఱిఁగిన
ప్రముఖులు శృంగారకరుణ♦రసభేదంబుల్
గమనింతురె భ్రమ ముంతురె
తమయాశ్రయమందు భక్త♦తతి శ్రీరామా! ౮౨

క॥ నామాకృతులను గృతులను
గామింతురు సామ్య మెంత♦కష్టం బకటా!
రాముం డొకఁ డయ్యు జగము
గా మారిన యపుడు చిత్ర♦గతి విహరించున్. ౮౩

క॥ కుశలప్రశ్నం బుపకృతి
విశదం బగు నాత్మధర్మ♦విద్యాభ్యాసం
బశనాదు లింద్రియంబులు
వశవర్తులు కాఁగఁ దపము ♦ వలయు సుకృతికిన్. ౮౪

క॥ నిజధర్మము భజియించుట
భజియింపమి ద్వంద్వసమితి, ♦ భగవంతుని లో
భజియించుట, గురుసూక్తిన్
భజియించుట యాత్మతత్త్వ♦భజనము కాదే! ౮౫

ఆ॥ వె॥ తోలుబొమ్మలాట ♦ లీలఁ బో నీ కేల
పట్టిపాకులాడ ♦ భయము భ్రాంతి
విడిచి, స్వస్వరూప ♦ ముడుగకుండుము తన్మ
యుండవై వెలుంగు♦చుండు దీవు. ౮౬

క॥ భేదము తోఁపని-చో నిఁక
నేదీ జగ మంచు దాన ♦ నేదీ క్రీడా
మోదం బాత్మకు వృథగా
వాదం బది యేల జీవ, ♦ వాంఛ గలిగియున్. ౮౭

క॥ నియమము వర్జించిన నాఁ
డయయో! గుణదోష మెట్టు ♦ లారయఁగల మ-
భయ మించు కేని లేక గ్రహించు సర్వంబు నెట్టు♦లేఁ బశుభంగిన్. ౮౮

క॥ కృతిశైలి ప్రకృతిశైలియు
మతిమంతుం డరసి శుద్ధ♦మానంబునఁ దా
మతిలేక గతుల న♦న్నిట
నతిధీరత నిల్చుఁ గెల్చు ♦ నాత్మస్థితిచేన్. ౮౯

క॥ ఆదర మొప్పఁగ ము న్నా
వైదేహి వరించినట్లు ♦ భక్తవరుల్ ధీ
రోదారు రామచంద్రుని
మోదంబునఁ జేర్తు రాత్మ ♦ మును లశరీరుల్. ౯౦

క॥ జ్ఞానానందాబ్ధిని బ్ర
హ్మానుభవం బున్న భక్తు ♦ లటు నిటు నరయన్
బూనినఁ బూనక యున్నన్
బూన రహంకృతియ లేమిఁ ♦ బూర్ణులు రెంటన్. ౯౧

ఆ॥ వె॥ ఒక్క బీజమందుఁ ♦ బెక్కు శాఖలు పూలు
పల్లవంబు లట్లు ♦ ఫలచయంబు
కల్గుచుండు రీతిఁ ♦ గమలాక్షుఁడే యగు
బీజ మీ భవనగ ♦ మోజఁ గలుగ. ౯౨

ఆ॥ వె॥ ఒక్క రాజులోన ♦ నున్న రాజత్వంబె
పెక్కు సేవకులను ♦ బెక్కు విధుల
తోడఁ గలుగఁజేసి ♦ తోడ్తోడ వేర్వేరు
గతుల నుండు తా నొ♦కండు గాదె. ౯౩

గీ॥ అనికి నరుగని వానిధై ♦ ర్యంబుఁ బోలెఁ
గావ్య మెఱుఁగని వాని వ్యా♦కరణమట్లు
వైద్య మెఱుఁగని మందుల♦పగిది నెందు
భక్తి లేనట్టి జ్ఞాన మ♦బద్ధ మంచుఁ
గలుగు లోకోక్తి యద్దాన ♦ నలుగకుండ
రామ! వైకుంఠధామ శ్రీ♦రామరామ
నీకు మంగళ మెప్పుడు ♦ మాకులంబు
నందు నగుఁగాత మాకు నా♦నందదంబు. ౯౪

గీ॥ అంతరింద్రియనిగ్రహ • మమరు దాఁక
నిష్ఠనియమంబు లేకయే • నిలువదండ్రు
అవల తన్మయత్వాన బ్రహ్మంబుఁబోల
దేశకాలాదిభేదంబు • లేశ మున్నె. ౯౫

క॥ ఆవరణరహితమైనది
కేవలబ్రహ్మంబు దానికి సదానందం
బే వీర్య మన్య మెఱుఁగమి
నీవున్నే నేఁడ స్వాత్మనిష్ఠన్ నృహరీ. ౯౬

క॥ నీ వే నాదిగ భేదము
జీవుఁడు కల్పించి రామసేవాపరుఁడై
యావరణరహితుఁడై తను
దా విడు ద్వంద్వంబు జీవతన్ గురుకరుణన్. ౯౭

క॥ బీజము నిజమై వృక్షము
నోజన్ బుట్టించు విత్తె యుండినఁజాలున్
బీజము వృక్షము సర్వం
బోజన్ జిత్రింపవలె నహో కాకున్నన్. ౯౮

ఆ॥ వె॥ వట్టిమాటలట్లు • వైరాగ్యమే లేక
పూర్ణబోధ మెట్లు • పుట్టఁజేయు
మాటమీఁద మాట • నోటితోఁ జిత్రించి
జాతి నీతి లేక • జడుఁడు బ్రదుకు. ౯౯

క॥ కానన్ వృత్తి నశించినఁ
దానే బ్రహ్మంబు కానఁ ♦ దథ్యము కను నా
త్మానంద మన్నివిధములఁ
బూనన్ జన్మదు జన్మ♦మున్ దరియించున్. ౧౦౦

క॥ ఉన్నది బ్రహ్మం బొక్కఁడె
యన్నన్ గలమైన పిదప ♦ నానందముతో
నున్నన్ సాధులఁ గన్నన్
విన్నన్ దచ్చరిత లంటు♦నే భవ మొందున్. ౧౦౧

క॥ కరుణించి బోధచేయుచు
నరులన్ సన్మార్గమందు ♦ నడిపెద ననుచున్
గరివరదు మఱచి తిరుగుట
పరమార్థము నేటిదీన♦బంధుల కకటా ! ౧౦౨

క॥ తాఁ దరియింపఁగ మార్గం
బేదో యొకఁ డరయు సాధు ♦ విహపరములకున్
మోదానహ మది తన కని
బాధింపంజూచు వేద♦బాహ్యం ఘోరులన్. ౧౦౩

క॥ కొందరు మందరలై మఱి
కొందఱు వానరులు గాఁగఁ ♦ గుమురుగ నిలిచెన్
డెందము భగవద్భక్తుల
యందున స్వాత్మానుభూతి ♦ నానందమునన్. ౧౦౪

క॥ ఎన్నివిధంబుల దా సం
పన్నుండై యున్న నేమి • పరమానందం
బన్నది కనఁగలఁ డానరుఁ
డన్నా! యీశేచ్ఛ యతని • సటు చేయనిచో. ౧౦౪

ఉ॥ కావున నీశ్వరేచ్ఛకయి • కాచుకొనుఙ్ గురువాక్యపద్ధతిఙ్
గేవలపండితుం డొకఁ డ•కిల్బిషవృత్తినితాంతభక్తిమైఁ
గావరముఙ్ హరించుకొని • గాఢతపశ్చరణంబు మానిమై
శ్రీవిభుఁగూర్చినల్పునని • చెప్పుచునుందురుధన్యులిద్ధరన్.

క॥ జీవుఁడు నిజకర్తృత్వము
భావించుట విధినిషేధ•భాక్త్వ పొసఁగఙ్
గేవల మాత్మార్పణమునఁ
గైవల్యం బందు సర్వ•కార్యములందున్. ౧౦౬

క॥ ప్రాయశ్చిత్తశతముల న
పాయముఁ జెందు నొకొ పుణ్య•పాపఫలంబుఙ్
న్యాయంబుగ నాత్మార్పణ
మే యొక్కఁడు వానిఁ ద్రోచి • హితమొనఁగూర్చున్.

క॥ ఉన్నది లేదన జెల్లునె
యున్నది హరి యతనిలీల•యుఙ్ గద యనువాఁ
డెన్నం డెద్దియు వానికి
నున్నదె మఱియొక్కఁ డాత్మ•యోగము దక్కన్. ౧౦౮

క॥ నానాక్రీడాసక్తిన్
దా నాడినయట్టు లుండుఁ ♦ దగ హరి నా నీ
కౌనే శంకించుట యభి
మానము మానంగ సకల♦మంగళములకున్. ౧౧౦

ఆ॥ వె॥ అహ మనంగ నాత్మ ♦ యనఁ బరమాత్మయే
యగుట నాత్మశక్తి ♦ యాత్మదిక్కు-
కాఁగఁ గల్గు దైవి♦కంబైన సామగ్రి
వలనఁ గల్గు భక్తి♦వలను సుమ్ము. ౧౧౧

క॥ ఆరాధన నిజమైనన్
గారాదా! గురుఁడె యూరక♦సుబోధముఁ దాఁ
గోరుట వరమా! తరమా!
వారక చెవియొగ్గి వినఁగ ♦ వాక్రువ్వంగన్. ౧౧౨

క॥ నిజభావ మరయ నేరని
కుజనులతో మైత్రి యేల ♦ కోటి యొసఁగినన్
విజనస్థలిఁ దపియించిన
గజవరదుం డిచ్చు సకల♦కళ్యాణంబుల్. ౧౧౩

క॥ తనశోకము తనతో సరి
తనలోనే యుండు నడఁగుఁ ♦ దనతోఁ బుట్టున్
దను దా నాత్మగ గురుకృపఁ
గను మనుజుఁడు ధన్యతముఁడు ♦ గాఁడె విరక్తిన్. ౧౧౪

క॥ ధన్యుఁడుగాఁగ సకలమూ
ర్ధన్యుఁడు తనతత్త్వ మరయుఁ ♦ దన కది యేలా
సన్యాసియైన పిదపన్
గన్యాసరణంబు నవ్వ ♦ గాదె యెవరికేన్. ౧౧౫

క॥ సకలాఘంబుల నార్చున్
సుకవితనుం గూర్చు సర్వ♦శుభములఁ బేర్చున్
సకలాశితలలఁ జేర్చున్
మకుటమువలెఁ జేసి రామ♦మంత్రి మెవరినేన్. ౧౧౬

క॥ కేవలభక్తుఁడు కేవలుఁ
డౌ వేయేల మనుజుఁ డని ♦ యతని నెవండేన్
భావించినంతమాత్రినఁ
బోవును గౌరవ మతండు ♦ పూర్ణాత్మసుమీ! ౧౧౭

ఆ॥ వె॥ చెప్పినట్లు నరుఁడు ♦ చేయఁగావలెఁ గాక
తప్పిపోయెనేని ♦ చెప్ప నేల
తప్పవోలె సత్త్వ♦తత్త్వంబు లుండవు
మనుజునందు వాని♦మాటయందు. ౧౧౮

క॥ ఔదాసీన్యంబు భవా
నీదయ నిజ మది లభించె♦నే సిద్ధము జ్ఞా
నోదయ మటుపైఁ గోరఁగ
నేదీ వేఱొండు జన్మ ♦ మేదీ యేదీ? ౧౧౯

గీ॥ జగము శ్రీవిష్ణులీల సం♦శయము లేల
శాంతికర్మావసానప♦ర్యంత ముంట
దహరమందున నిశ్చింతఁ ♦ దగులుకొంట
ద్వంద్వ మద్దాన దాఁటి త♦త్త్వంబుఁగంట. ౧౨౦

క॥ కేవలదృక్కై నిలిచిన
జీవన్ముక్తుండు లోక♦సేవ యొనర్పం
గా వలచునె తద్దర్శన
మే వలసినవారి కరుదె ♦ యిహాముత్ర బరమున్. ౧౨౧

క॥ కావున లోకుల నెంచుట
కేవలమౌఢ్యంబు రామ♦కీర్తనపరుఁడై
జీవత్వశంకవదలిన
కోవిదుఁ డెందున్న నదియ ♦ కోవెల యన్నా! ౧౨౨

క॥ కోవెలభక్తులఁ బిలువం
గా వెడలునె దానికొఱకుఁ ♦ గద వచ్చెద రీ
భూవలయమందు దీనిని
వేవిధములఁ గాంచి యిట్టి ♦ వెఱ్ఱియుఁ దగునే? ౧౨౩

ఆ॥ వె॥ ఉత్తవాఁడు తిరుగు♦చుండు నొరులఁ దెల్ప
నుత్తముఁ డన నుండు ♦ నున్నచోట
నబ్జనాభుఁబోలి ♦ యన్నియు నీఁజాలి
యర్థిజనులమ్రొక్కు♦లందఁజాలి. ౧౨౪

ఆ॥ వె॥ తెలియకుండువఱకుఁ ♦ దెల్పఁజూచు నొరులఁ
తెలిసినంత యట్టి♦వలపు విడుచుఁ
బరులు తెలియకుండఁ ♦ బాడగుటకుఁ గాదు
తెలిసికొనెడు పథము ♦ తెలిసికొనుట. ౧౨౫

క॥ తమమార్గ మనుసరింపక
విమలాత్ములైన నేమి ♦ వేడుకఁ జెఱుపం
గ మనోవికలతఁ గలుగ న
వమాన మొనరింత్రు మనుజ♦పశువు లవశులై. ౧౨౬

క॥ గుణదోషవర్ణనం బది
గణుతింపఁగరాని పాప♦కర్మము నిజమే
ఫణిశయనుప్రకృతి ద్వంద్వము
ప్రణుతించితిఁగాన శాంతి ♦ భజియింతు నిఁకన్. ౧౨౭

క॥ ఎప్పుడుఁ జెప్పఁగఁ దగనిది
చెప్పెద నని చెప్పినట్లు ♦ చెప్పుచు నేమో
తప్పుకొను తల్లి చెప్పక
తప్పక గ్రహియించుఁ గన్య ♦ తానె వయసురాన్. ౧౨౮

క॥ ఈయూకథలం జెప్పను
బ్రాయము రానట్టి పిల్లఁ ♦ బతిఁ గూర్చుచుఁ దా
న్యాయమ్మగు బోధమ్మునఁ
గాయమ్ముం బ్రోచి తల్లి ♦ కడతేర్ప వలెన్. ౧౨౯

క॥ పెద్దలు పరమరహస్యము
ముద్దుగఁ బొదిగెదరు సహజ♦ముగ మూలలలో
నద్దిర 'శరణం వ్రజ' యని
పెద్దచరిత్రమున దాఁచి ♦ పెట్టఁడె మునియున్. ౧౩౦

క॥ ఆసూక్తిన్ బ్రకటించిన
మోసం బగుఁ దగినవారి♦బుద్ధికిఁ దగులున్
గాసిలి వెదకిన నని యా
వ్యాసుఁడు విధిజాలమున సు♦వస్తువు దాఁచెన్. ౧౩౧

ఆ॥ వె॥ సత్పురుషుఁడుగాక ♦ సత్యంబు తెలియదు
ఊహఁబట్టి పోవు♦చుంట తగదు
నిశ్చయంబుఁ గోరు ♦ నే వృత్తి దానికి
సత్యవంతుఁ డేమొ! ♦ జడుఁడు తగఁడు. ౧౩౨

క॥ కానన్ వైద్యాదుల మును
పూనరు యోగానుభూతిఁ ♦ బొందని జడులున్
బూనఁగనీయరు పెద్దలు
పూనిక లన్నింట నేఁడె ♦ పుట్టెం జుండీ! ౧౩౩

క॥ సామాన్యమనుజజాతికి
సామాన్యపుఁ గృషియు భిక్ష ♦ సద్వ్యాపారం
బేమేనిఁ గలుఁగఁజేసిరి
కామాదుల ముంపరైరి ♦ కారుణ్యమునన్. ౧౩౪

క॥ రోగికిఁ బథ్యము విడుచుట,
బాగగు కనుచూపు తిరిగి ♦ వచ్చిన మఱలన్,
ద్యాగి యవధూతగ యగుట
చేఁ, గడతు రిల తమవిధిని♦షేధంబు లొగిన్. ౧౩౫

ఆ॥ వె॥ ఆత్మ నాశ్రయించి ♦ హంస లాడెడుభంగి
నాత్మ నాశ్రయించి ♦ హంసలాడు
వేద మాశ్రయించి ♦ విప్రు లాడెడురీతి
రాము నాశ్రయించు ♦ రామదూత. ౧౩౬

ఆ॥ వె॥ ఎవరిపిల్లఁడైన ♦ నిల సన్న్యసింపంగఁ
దల్లికడుపు సఫల♦తఁ గనె నండ్రు
నాట్యరంగమందు ♦ నటియించె నేనియుఁ
జూచి మెచ్చుకొండ్రు ♦ చోద్యమకద! ౧౩౭

ఆ॥ వె॥ పెఱిగి పిల్లవాండ్రఁ ♦ బెక్కండ్రఁ గనియైనఁ
దమసుతుఁ డటులైనఁ ♦ దన్నుకొండ్రు
పరులు చెడఁగఁ గనుల♦పండువౌ వీరిని
నూర కేల పట్టి ♦ యూఁగుచుంట? ౧౩౮

క॥ జాలి నెఱుంగఁడె దేవుఁడు
చాలఁగ జీవులను బెంచి ♦ సమయించెడిచోఁ
గాలము రాఁ దానును నా
లీలన్ జరియించుచుంట ♦ లేవే చింతల్. ౧౩౯

క॥ రాముండుగఁ గృష్ణుండుగఁ
దా మును జనియించి జీవ♦ధర్మము నడుపన్
సామర్థ్యము గలవాఁ డా
దామోదరుఁ డేల జాలి ♦ దైన్యముఁ జెందున్? ౧౮౦

క॥ దేవుని పెండ్లికి విందుల
నై విహరింపఁగ సమస్త ♦ మానందదమౌ
నేవీ కాకున్న నిలువఁ
దావులు జీవులకు ముక్తి♦దాయకు లేరీ? ౧౮౧

క॥ కల్పించు నన్ని మన మని
తెల్పంగాఁబోలు సుతుల ♦ దేవతల లలిన్
గల్పింతురు జగమున నహా
తల్పా! నీ వాత్మ నన్ని ♦ తత్త్వంబులకున్. ౧౮౨

క॥ తనయందుఁ బుట్టు లోకము
తన కాశ్రియమౌట చిత్రి♦తమము దలంపన్
దనలోనఁ బుట్టు రస మది
కనుము బహిస్తీర్థముల సు♦ఖంబున కరయున్. ౧౮౩

గీ॥ ఎవనిలోకము వానిది ♦ యెంచిచూడ
నైనఁ గృతియైన వెన్కఁ బూ♦ర్ణాత్మశాంతి
దనుక, తన్మయుండై యుండు ♦ ధన్యతముఁడు
రంగమునఁ గృతియైన పా♦త్రివలె సుమ్మ. ౧౮౪

ఆ॥ వె॥ కానఁ బంచభూత◆కాలదిగాత్మమ
నంబు లోలి నీవి◆ధంబులగుట
రామ రాజభూష! ◆ రాగి విరాగినాఁ
బట్టు బెట్లు విడిచి◆పెట్టు బెట్లు? ౧౪౫

ఆ॥ వె॥ అన్నిధాతువులకు ◆ నర్థ మొక్కఁడె యాట
నొక్కధాతువునకె ◆ పెక్కు లర్థ
ములును గల్గియుంట ◆ బోధించుఁ గేవలుం
డొక్కఁ డన్నిగతుల ◆ నుండు నంచు. ౧౪౬

ఆ॥ వె॥ ఇంట నున్నవార ◆ లెన్నియో వరుసలఁ
బిలుచుచుందు రొకనిఁ ◆ బ్రీతితోడ
నన్ని నామములకు ◆ నతఁ డొక్కఁడే పల్కు
నట్టి పేరు లుండు ◆ నందఱ కొగి. ౧౪౭

క॥ చెప్పించుకొనెడు శిష్యుఁడు
చెప్పఁడు గురుఁ డెందు ధర్మ◆శీలుండై నన్
జెప్పంబూనుట మార్గము
తప్పౌట సుమి! కానఁ గోరఁ◆దగదు తెలుపఁగన్. ౧౪౮

గీ॥ గురుఁడు బోధస్వరూపుఁడు ◆ నరుఁడు దానిఁ
గోరి నిజభక్తి రప్పించు◆కొనును బూని
భక్తియే శక్తి శివమూర్తి◆ప్రాప్తిఁ జేర
మౌనముద్రను దాల్చిన◆మాత్రన గుర

డాత్మబోధంబునకు హే♦తు వగుట లేదె
మునులు తెలియరె? దక్షిణా♦మూర్తివలన
దీప మరయంగ వేఱొక♦దీప మేల
దాని సన్నిధినూతారిన ♦ జ్ఞానమబ్బుఁ
దెలియకుందుమె యద్దియె ♦ తెల్పునొక్కొ!
కానఁ బెద్ద లభ్యాసయో♦గంబు కలన
మఱియు సాన్నిధ్యబలమున ♦ మహిమఁ గాంతుర్
స్వానుభూత్యేకమాన మా ♦ నాత్మవిద్య. ౧౪౯

క॥ లోపల రాగికదా యిఁక
నేపూతల నైన నుండు ♦ నే గుణ మకటా!
పాపం బజ్ఞుఁడు భ్రమపడు
రూపమునఁ బుధుఁడు నిజము ♦ రూఢిగఁ దెలియున్. ౧౫౦

ఆ॥ వె॥ దైవసూత్రమందుఁ ♦ దగులుకొన్నప్పుడు
మంచిచెడ్డతనము ♦ లెంచ నేల!
ఎంచనేల స్వజన♦మితరులం చవలఁ బా
ర్థించు టేల దైవ♦వంచకులకు. ౧౫౧

ఆ॥ వె॥ కన్నకడుపటంచుఁ ♦ గడుగర్వమును బూని
పరులఁ జుల్కనాడు ♦ బలువిధములఁ
దనకు వశమైయెనఁ ♦ దనయిష్టమైనట్లు
కనఁగరాదె ప్రీతి ♦ మనఁగరాదె. ౧౫౨

ఆ॥ వె॥ పుట్టకున్న నీశు నట్టె ♦ తిట్టును విఱ్ఱి
వీగుఁ బుట్టె నేని ♦ వ్రేలె డంత
సిగ్గులేమి నిట్టి ♦ చేష్టలు దుష్టుల
కౌను, మానవతుల ♦ కౌనె జగతి. ౧౫౩

ఆ॥ వె॥ కంటఁ గన్నవారుఁ ♦ గన్నవా రొకరీతిఁ
దోలుబొమ్మ లీశు♦లీలకొఱకు
వెఱ్ఱి యొకరి వీడు ♦ వేఁడు మఱొక్కరి
నీతి గఱపును విప♦రీతచర్య. ౧౫౪

క॥ కనుగొన్నవిషయ మొరులన్
గనుగొన్నన్‌గాని శాంతి ♦ కలుగ దెవరికే
నను విషయము స్పష్టంబై
నను బరులం దెల్పఁ బూను ♦ నరుఁ డజ్ఞుండై. ౧౫౫

క॥ పాదద్వయి ద్వంద్వంబుల
నాదిన్ హరి యడఁచి పిదప ♦ నహ మను పశువున్
భేదింప నాదరంబున
నాదైత్యుఁ దృతీయపాద♦మందునఁ దాఁచెన్. ౧౫౬

క॥ పంచాయతీవలెఁ దా సృజి
యించిన లోకంబు తన్ను ♦ నిటు నటుఁ జేయన్
వంచనగా నెంచక పూ
జించున్ దపియించు నెంచుఁ ♦ జేతఃప్రీతిన్. ౧౫౭

క॥ తననడవడిఁ గొనియాడక
తనదోషం బెంచుకొనుచు ♦ ధన్యుఁడు రాముం
గని మోదమంది భక్తులఁ
గొనియాడుచు మనువుఁ ♦ గడుపుకొను గురుభక్తిన్. ౧౫౮

క॥ తనయెడఁ దన కభిమానం
బనునది నిజమైనఁ దనకు ♦ నానందద మా
పనిఁ బూనక, దుఃఖద మా
పనిఁ బూను నెవండు జడుఁడు ♦ భళిరే రామా! ౧౫౯

క॥ యోజించి కర్మఫలముల
నేజీవుం డాత్మదమన ♦ మెంతయుఁ జేయుం
రాజీవనయను నాత్మం
బూజించునె యాతఁ డెట్టి ♦ పుణ్యుం డైనన్. ౧౬౦

క॥ కర్మఫలంబులఁ గోరక
యర్మిలి నాత్మార్పణంబు ♦ నతిశయభక్తిం
ధర్మము తప్పక చేసెడు
నిర్మలమతి కితరధర్మ♦నియమం బేలా? ౧౬౧

క॥ పిల్లలయెడ నభిమానము
తల్లుల కెంతేని కలదు ♦ దయయును నైనం
దల్లులు పరులకుఁగాఁ దమ
పిల్లల హింసింతు రెంత ♦ విపరీతంబో. ౧౬౨

క॥ అధికారము తత్త్వము స్వీ
యధర్మ మనునవి భజించు ♦ నాదరమున నే
బుధుఁ డతని కబ్బు నిజముగ
సుధ లొలికెడు గురునిపదము ♦ సుమి కలిలోనన్. ౧౬౩

క॥ పరమార్థము మౌనంబున
ధర వ్యవహారంబు వాక్య♦తాత్పర్యమునన్
సరసులు లలి సాధింతురు
హరినామస్మరణమందు ♦ నతిశయభక్తిన్. ౧౬౪

గీ॥ కఱచుకొనుపని పిల్లది♦గాక యెట్లో
విడిచెనా తల్లి వెళ్లునే ♦ బిడ్డ విడిచి
మర్కట న్యాయమన్న సా♦మాన్యదృష్టి
కది పరిత్యాగముగఁ దోఁచు ♦ నిది నిజంబు. ౧౬౫

గీ॥ ధ్యానమును బ్రార్థనంబు నా♦త్మార్పణంబు
కలిగి గాయత్రిమంత్రంబు ♦ లలితమగుట
దానికంటె మంత్రంబు జ♦గానఁ గాన
రాదు లేదని వాదింతురు ♦ వేదవిదులు. ౧౬౬

క॥ తనవంటివారు లోకులు
తనదే లోకంబు బ్రహ్మ ♦ తత్త్వం బిది యం
చనుకొనెడు సాధు వెపుడున్
నిను నాత్మన్ గొల్చు రామ! ♦ నిశ్చలభక్తిన్. ౧౬౭

క॥ ప్రతినిధుల వెదకికొనుచున్
బ్రతికెడు నీచునకు నేటి ♦ ప్రామాణ్యంబో
కృతకృత్యత సద్వ్యర్థన
మతులితపథ మనఁగ వినియు ♦ నాశయ! భయమా! ౧౬౮

క॥ కేవలనిమిత్తమున కగు
జీవుని తచ్చర్య నరసి ♦ సిద్ధుం డౌఁగా
కీవల నావల జన్మం
బేవెట్టికిఁ దీర్ప నార్ప ♦ నీహ జనించున్. ౧౬౯

క॥ విష మమృతం బమృతం బే
విష మగుటన్ జూచుచున్న ♦ భేద మడఁగు నా
విషమస్థితి సమరస మది
ఋషిసొమ్మన విందు నేఁటి ♦ కీకలిఁ గందున్. ౧౭౦

క॥ పరమవిరక్తుఁడు భక్తుఁడు
గురుశైలిని ననుసరించి ♦ కోవిదుఁడే యా
ధర రిక్తుఁడు యుక్తుల నే
పరిగణనము చేసి పరమ♦పాతకి యాఁగా. ౧౭౧

క॥ వారింపరాని యహ మను
వైరినిఁ గల్పింతె వాని♦వశ మొనరింతే
శ్రీరామా! మము నీయవ
తారములన్ స్వస్వరూప♦తత్త్వార్జనమే. ౧౭౨

ఆ॥ వె॥ దొంగ బ్రిదుకుచేత ♦ దొరయూనె పరమేశు
మోసపుచ్చఁ గలఁడె ♦ మొదలు చెఱచు
కొంటగాక, భవము ♦ గొంటగాక, పరు ల
సహ్యపడు స్వభావ♦సరణిగాక! ౧౭౩

ఆ॥ వె॥ త్రికరణములఁ జేయు ♦ సకలంబు దూష్యంబు
దృశ్యగా నిలువక ♦ తిరుగు నెడల
నూరకున్న నెట్టు ♦ లున్నను దృక్కైన
నిగమతుల్యుఁ డతనిఁ ♦ బొగడవశమె. ౧౭౪

క॥ ఈషచ్చింతయుఁ దద్గత
దోషాకరవాక్కు దాని♦తోఁ దుల్యంబౌ
వేషము కర్మము నా కగు
శేషాద్రిపతి! మనము నినుఁ ♦ జేరమినిఁ జుమీ! ౧౭౫

క॥ ఉన్నది నిత్యం బెట్టటొ
యున్నది యెదుటన్ జరగుచు ♦ నున్నది తా లే
కున్నది శక్తి జగము నీ
వెన్నఁగ నున్నది యొకటిగ ♦ నెల్లపుడు శివా! ౧౭౬

క॥ కానన్ దోఁచిన ధ్యానము
హానము స్వస్థుండవైన ♦ మఱి యెట్లైవరే
నైనన్ బ్రేరేచినఁ బై
పైనన్ దగుచర్య లోన ♦ భక్తియె సుమ్మా. ౧౭౭

గీ॥ పురుషుఁడు, కవి, పాత్రి ♦ పుట్టువిధంబున
బ్రహ్మము, పర, నేను, ♦ రస జనించు
దాను, కలయు, తాను ♦ దథ్య మే చందంబు
గలుగు సర్వ మట్లు ♦ గలుగుచుండు. ౧౭౮

క॥ వ్యసనము రూపముగాఁ గల
పసరము జీవుండు జగతిఁ ♦ బ్రబలె నెటో యి
ద్ది సకలము బ్రహ్మ మని నీ
యసదృశకృపఁ దా వ్యసనము ♦ హరియించు నజా! ౧౭౯

క॥ నీలో లీనం బగు వాఁ
డేలీలన్ సంచరింప ♦ నేమి భయం బా
కీలోంకృతి తత్కృతి కిఁక
వేళకుఁ దగురీతిఁ ద్రిప్ప♦వే పరమేశా! ౧౮౦

క॥ సార్థకమై గురుసూక్తి కృ
తార్థుల నొనరించు సంశ♦యము లేలా స
ర్వార్థంబులు ఫలియించు య
థార్థముగా జపమొనర్ప ♦ నచ్యుతభక్తిన్. ౧౮౧

క॥ సార్థకము సార్థకం బగు
వ్యర్థ మనర్థకము నగు న♦నర్థక మెకదా!
సార్థకము భరతుభావన
ప్రార్థన లేకున్న నతనిఁ ♦ బాలించెఁజుమీ! ౧౮౨

క॥ జనుఁడు శివోహ మ్మనుచున్
జనని యనున్ శివునిరాణి ♦ సార్థకమానా!
మనువు యథార్థము సేయక
మననము సేయంగ లాభ♦మా మోసమ్మాన్. ౧౮౩

క॥ కానన్ త్రికరణశుద్ధిగఁ
బూనిన సర్వంబుగనుఁ బ్ర♦పూర్ణత జగతిన్
జ్ఞానము విజ్ఞానము ప్ర
జ్ఞానము బ్రహ్మము గురుచర♦ణ మనుట నౌనా! ౧౮౪

క॥ శ్రీశైలాగ్రము గన భవ
పాశము విడు నన్నమాట ♦ వారాంగనకే!
యీశా! గురూక్తిశంకా
లేశంబే లేకయున్న ♦ లే ముక్తుండా. ౧౮౫

క॥ అధ్యాసయ హరియించిన
మిథ్యావాదంబు. లేడ ♦ మృతియేడ నొక్కో!
సాధ్యాసాధ్యము లేడనో
బోధ్యము సిద్ధంబు సర్వ♦మును నా వినవా! ౧౮౬

క॥ సాంబునిఁ జూచుచు మూఢుం
డంబాచర్యలను నెంచ♦నగునా నగరా
సాంబునికిన్ దగియున్నది
యంబను నెంచంగ జీవు ♦ లవురా! యెవరో. ౧౮౭

క॥ శివునిం జేరఁగ జీవునిఁ
బవిత్రిత నగయుట కెట్లొ ◆ పలుపోకడలన్
శివ! పోవుచుండు మూఢుఁడు
శివశివ! సమరసము లేమిఁ ◆ జెడు నవశుండై. ౧౮౮

క॥ పరులవలెఁ దానుఁ దనవలెఁ
బరు లని పండితుఁడు సర్వ◆వాంఛల నార్చన్
నిరతము గాయత్ర్యర్థము
స్మరించు నాత్మార్పణంబు ◆ శాంతి నొనర్చన్. ౧౮౯

క॥ జీవ! పరాధీనుఁడవై
నీ వెటు లాత్మార్పణంబు ◆ నిజముగఁ జేయన్
గా వెఱవరి వాదొ సదా
కేవలతత్కృపను వేచి ◆ కృతి గావలయున్. ౧౯౦

క॥ ఎద్దానఁ బుట్టు సర్వం
బెద్దానన్ బెఱుఁగు నణఁగు ◆ నెం దిది యెదియా
నెద్దెల్ల పొద్దు వెలిగెడు
నె ద్దఖిలాశ్రియము బ్రహ్మ ◆ మెది యది దలఁతున్. ౧౯౧

ఉ॥ అన్నిటనుండునొక్క పర◆మాత్ముఁడయంచుఁదరించుదృశ్యమె
ట్లున్నను ద త్తదాచితిని◆యోగవియోగముల న్రచించుచోఁ
జిన్నవకేళియందుఁ దన◆చేయు సపర్యగ నెంచి భక్తిసం
పన్నుఁడు చేయుచుండును బ్ర◆పత్తిని ముక్తుఁడు జన్మకర్మముల్.

క॥ అవశులు జీవు లితరులఁ ద
మవశమొనర్చుటకు యత్న♦మా! యక టకటా!
ప్రవిమలవిజ్ఞానము మది
ని వలచి కర్మమొనరింప♦ని కుమతులవలెన్. ౧౯౩

గీ॥ కార్యకారణరూపసం♦కల్పవితతి
మదిని నెఱనమ్మి పరమాత్మ ♦ మఱచుచున్న
భవమహాబ్ధిఁ దరింప నె♦వ్వరితరంబు
జీవ! యాత్మార్పణంబు సం♦జీవనంబు. ౧౯౪

గీ॥ ఐనఁ గాకున్న నొక్కఁడే ♦ యనెడువాని
కైన పిదపఁ బుట్టును వాక్య ♦ మవ్విధముగఁ
గాకయుండుట కది యుప♦కారకంబె
జీవ! యాత్మార్పణంబు సం♦జీవనంబు. ౧౯౫

క॥ అనవస్థాదోషము సుమి
మనుజుఁ డుపేక్షించుచు నియ♦మము స్వేచ్ఛాభా
సను లౌల్యంబును బెంచుట
కను దానిని నిజముచేయు♦క సుఖము కలదే? ౧౯౬

క॥ చిలుకలలోపలఁ బ్రాణము
కలదందురు రక్కసులకుఁ ♦ గథలన్ వినవా!
కలదంతయుఁ గల దనియెద
రలదేవన్ దాని నాత్మ♦యందురు సుమతీ! ౧౯౭

క॥ పదపదమున కెంతయుఁ దా
నుదయించెడు సహము దాని ♦ నోంకారముతో
మొదలంటఁ బెరికివైచుము
రొద యడఁగును జపము సాఁగు ♦ రూఢిగ జీవా! ౧౯౮

క॥ ఒక్కఁడె బ్రహ్మంబయ్యుఁ
బెక్కుగఁ దోఁచుచు సకలముఁ ♦ బ్రేరేపించున్
జక్కఁగ నిది కల దాదిని
నిక్కం బిది కాంచి శాంతి ♦ నిలుతురు ధీరుల్. ౧౯౯

క॥ గాయత్రీమంత్రార్థము
న్యాయమ్ముగ బోధపడిన ♦ నానాత్వం బే
చాయం గానఁగరా దని
ధీయుతు లాత్మానుభూతిఁ ♦ దెలియుదురు లలిన్. ౨౦౦

క॥ ఇదమిత్థమ్మనరానిది
హృదయంబున వెలుగునదియు ♦ నిదియంతయునై
నది యాత్మపదార్థం బని
యెద రది కేవలతపమున ♦ నె లభించు నెటో. ౨౦౧

క॥ వక్రింపఁజేసి పౌరుష
మక్రమ మని చూపి దైవ ♦ మదియే నిజ మన్
సక్రమబోధం బిడి నిజ
విక్రమమున్ దెలుపు నాత్రి ♦ విక్రముఁ గొలుతున్. ౨౦౨

క॥ తనభేదసృష్టి హేతువు
తనకుం దాఁ దోఁచుచుంట ♦ తన్మయతెసుమీ
ఘనశాంతికి సంసృతికిఁ
జనయిత్రి పరాంబ జీవ♦సంజ్ఞఁ దనరున్. ౨౦౩

క॥ శాంతియె యతులశ్రీయు
స్సంతానము గురునికరుణ ♦ జ్ఞానము కలుగఁ
స్వాంతము శ్రీహరిపాదా
క్రాంత మగుఁ దాన శాంతి♦కద నిశ్చింతన్. ౨౦౪

క॥ గురుభక్తి గురునిసూక్తిని
గురువృత్తిఁ మదిని నిల్పు♦కొని జీవితముఁ
ధర గడిపెడునాతం డిహ
పరసుఖములకొఱకు వెదుక♦వలెనా తనకై ? ౨౦౫

క॥ శ్రీహరిరూపం బిది యని
యూహించుట వానిజన్మ ♦ ముత్తమము కదుఁ
సాహసము శాంతి యొక్కెడ
నైహిక మాముష్మికంబు ♦ నందించుటచేన్. ౨౦౬

క॥ రాజాజ్ఞ నడుచుచుండెడు
రాజపురుషునికి వలెఁ గవి♦రాజునకుఁ ద
త్తేజోయుతుఁ డగుటను నే
యోజఁ దలంప నగు శాంతి♦యుఁ సాహసమున్. ౨౦౭

క॥ కానన్ ధైర్యము శాంతియు
బూనున్ జీవుండు సర్వ♦మునన్ శ్రీహరిచే
నా నని శ్రుత్యర్థము గురు
చే నెఱిఁగి, నిజానుభూతి♦చే స్థిరపడఁగన్. ౨౦౮

క॥ శాంతియు సాహస మొక్కెడ,
గాంతురు హరిభక్తు లంచు ♦ గాండివిఁ దా ము
న్నెంతయు నిమిత్తమాత్రము
వింతఁగ నొనరించి కృష్ణ♦విభుఁ డెఱిఁగించెన్. ౨౦౯

క॥ ఏమియుఁ జేయని శాంతియు
నేమైనన్ జేయఁగల్గు♦నెడ సాహసమున్
దా మిల నిమిత్తమాత్రము
గా మది నెఱనమ్మ నాఁడు♦కద జీవులకున్. ౨౧౦

క॥ పరమార్థము నడవడిచే
నరుండు వ్యవహార మెఱుఁగు ♦ నాయకువలనన్
ధర ప్రతిపదోక్తవిధిని, వి
పరీతధర్మంబు లెల్ల♦భంగులఁ జెఱచున్. ౨౧౧

ఆ॥ వె॥ ఉత్తది జగమంచు ♦ నుత్తముం డెఱిఁగిన
కొలఁది లోన శాంతి ♦ కలుగు కొలఁది
స్వస్థుఁడై రమించు ♦ సర్వధర్మంబులఁ
దత్త్వమూర్తి పరమ♦సత్యమూర్తి. ౨౧౨

గీ॥ నిర్విచారంబుగా నిల్చి • శర్వుఁ గొల్చు
సర్వధర్మవిచారార్థ•సార మిదియ
కానఁ దన్మయుండై యొంటిఁ•గ నిలువందు
సర్వకర్మంబు హరియింప • శాంతిఁ బెంప. ౨౧౩

క॥ దీనిని నిత్యధ్యానము
గా నెంతురు పెద్ద లాత్మ•కల్యాణముగా
మౌనముగా జ్ఞానముగాఁ
గాన సహజభక్తి సలుపఁ•గాఁ బూర్ణుండౌ. ౨౧౪

క॥ ఇతరులకుఁ దనవలనఁ దన
కితరులవలనను, భయం బో•కించుక వల దా
వ్రతము మహాత్ములు సలిపెద
రతులితగతి నాత్మఁబోలి • యలరుటఁ జుమ్మీ. ౨౧౫

క॥ ఆనతి యాక్షేపణయును
లేని సుఖం బొందొరులకు • లేదు సుమీ, యా
త్మానుభవ మిట్లు కలుగని
-దో నిది గమనించి యొరులఁ • జూడక కృతియా. ౨౧౬

గీ॥ ప్రత్యగాత్మఁగ నిల్చిన • పరమపురుషుఁ
డాత్మయే సుమ్మి పరమాత్మ • యగు నిజమ్మి
కాన నతని జీవన్ముక్తుఁ • గా నుతింతురు
బ్రహ్మవాదులు గురుభక్తి • ప్రబలుకొలఁది. ౨౧౭

క॥ స్మృతి యనుభవసమయమున జ
గతి నేరికి నుండఁ బోదు ♦ కావునఁ దనుఁ దాఁ
గృతిఁగా నెఱిఁగెడివాఁడు సు
కృతియే! తన్మయుఁడు కాక ♦ యీశ్వరకృపచేన్. ౨౧౮

క॥ స్మృతితప్పిన తన్మయునికి
స్మృతియును ననుభవము ♦ జరగు రెండొకరీతిన్
అతఁ డాత్మమూర్తి తెలియ మ
నతరము! సర్వాత్మనా వి♦నతికృత్యంబా. ౨౧౯

క॥ అందఱఁ జేరి చెడువాఁ
డిందిరవల్లభుఁడు రాముఁ♦డే యెల్లెట్లో
యుందురు తలఁచెడు తలపునఁ
గుందన్ బనిలేదు వేళ♦కున్ యోజించున్. ౨౨౦

క॥ పాపముచేసితి నని పరి
తాపమురూపం బొకపరిఁ♦దద్దయు సాధ్యం
బే పనియే నా కనుకొను
రూపం బొకమా అహంత ♦ రూఢిగఁ దాల్చున్. ౨౨౧

ఆ॥ వె॥ ఆత్మవిద్య నరసి♦నంత నారెండు రూ
పములతో నహంత ♦ పడును జెడును
నిన్నుఁ జూచుచుండు ♦ నీతోడనే యుండు
నీవు కాఁగ నుండు ♦ నిజము రామ! ౨౨౨

క॥ మమతాహంకారంబులఁ
గ్రమముగ విడనాడి యాత్మ•గా భాసిలు నా
సమరసమూర్తిని ధరఁ గని
విమలులు భజియించుచుంద్రు • వెఱ్ఱికి వశమా! ౨౨౩

ఆ॥ వె॥ ఆత్మయందునుండు • నాత్మతోనుండును
నాత్మయయ్యు నుండు•నందురు పర
ఎండ నెండమావు • లుండెడిరీతిని
మూఁడుమతము లిట్లు • మొదలు పుట్టె. ౨౨౪

గీ॥ స్వాత్మ కానందజనకమౌ•నట్లు జీవ
తతని సృజియించి యాడించు • దైవతంబు
తత్కృతిని సంతసంబందఁ • దాను దుఃఖ
భాక్కగునె! జీవుఁ డూరక • పొక్క నేల! ౨౨౫

క॥ నడిపించుచుంట సర్వము
నడుపున్ గాలంబుఁ గడుపు • నవ్యప్రీతిన్
దడఁబడఁడు నైజధర్మము
వడిఁ బూనున్ దత్త్వవిదుఁడు • పరమాత్మనలెన్. ౨౨౬

ఆ॥ వె॥ ఆత్మతేజ మట్టు • లన్యంబు వెడలెడు
నొకట నన్న రెండు • నొక్కఁ డౌనె
నరునిమాట లట్లు • నారాయణునివాక్కు
నరుని నోటవచ్చు • హారిది హెచ్చు. ౨౨౭

ఆ॥ వె॥ తన్మయతను బుట్టి ♦ తత్త్వమై విలసిల్లు
నదియపౌరుషేయ ♦ మనఁగఁ జెల్లుఁ
బురుషయత్నమునను ♦ బుట్టెడు నయ్యది
నోటిమాట నట్టి ♦ యోటిమాట. ౨౨౮

ఆ॥ వె॥ మాట మాటఁబోలి ♦ నోట వెడలునంత
మాత్ర సామ్య మన్ని ♦ మాటలందుఁ
గలదె ? యథకృతి కల ♦ కవికృతి భువి నిండు
లోటుమాటః లౌర ♦ నోట నుండు. ౨౨౯

ఆ॥ వె॥ ఆత్మ కాంచరాని ♦ యట్టు తచ్ఛరీరమా
నాకసంబుఁగాన ♦ నలవికాదుఁ
దద్గుణంబు శ్రుతిగఁ ♦ దత్త్వంబుఁ దెలుపంగ
సాధనంబు గురుని ♦ బోధ మట్లు. ౨౩౦

ఆ॥ వె॥ సాధులట్టులోట ♦ శబ్దప్రమాణిక
లై తరించుచుండు ♦ రాకసంబు
దాన నాత్మమూర్తు ♦ లై నరులట్టుల
సంచరింతుర భక్త ♦ సంఘ మలర. ౨౩౧

ఆ॥ వె॥ కానఁ దాను గురుము ♦ ఖమున విన్నట్టిది
నమ్మి యభ్యసింప ♦ నరుఁడు గాంచు
నున్న దున్న యట్టు ♦ లూహచే భయమెచ్చు,
నాత్మవిద్య యొక్కఁ ♦ డభయమిచ్చు. ౨౩౨

క॥ సహజము నీశ్వరకృతమై
యిహపరములకువలె నూరక • కే గలిగెడునో
తహతహపా టెది గూడఁగ
నహిశయనుఁ జేర్చు • నదియ యానందంబై. ౨౩౩

క॥ తలయంటుట సబ్బలదుట
వలె శుద్ధుఁ బుద్ధు నాత్మ • వాంఛించిన వా
రల కిల ద్వంద్వంబులవలె
మలినతఁ బోఁగొట్టి ముక్తి • మతియొం డిడునే. ౨౩౪

క॥ జీవుండై రిక్తుండౌ
దేవాలంబంబుచేత • ధీసాక్షియ యాఁ
గేవలసమాధిధీరుఁడు
శ్రీవిద్యాపూర్ణుఁడు గురు•సేవల నాఁగా. ౨౩౫

క॥ ద్వంద్వంబుల నోరయుటచే
ద్వంద్వాతీతాత్ముఁ డగును • దథ్యము కానన్
ద్వంద్వాత్మక యగు ప్రకృతిని
ద్వంద్వాతీతుండు శివుఁడు • తాఁగాఁ గొలుచున్. ౨౩౬

క॥ దక్షుండే యైనను గురు
దీక్షఁ దత్పరుఁడు గాక • దివ్యజ్ఞానా
పేక్షఁ స్వకృతిని నొందే
రక్షణముం బడయఁగలఁడె • రాధాలోలా! ౨౩౭

క॥ కర్మబ్రహ్మం బొక్కెడ
నిర్మలమగు బ్రహ్మ మొక్క•నెలవున మఱియున్
శర్మద రామబ్రహ్మం
బర్మిలి నొకచోట జీవుఁ•డౌ గురుకృపచేన్. ౨౩౮

ఆ॥ వె॥ దానికొఱకు వెడలుఁ • దనకుఁగా వెడలెడు
నాతురతను జీవుఁ • డాత్మఁగూర్చి
తత్త్వవేత్త యగుచుఁ • దత్కాలసంశయం
బుల హరించుకొనుచు • లలిని మఱలు. ౨౩౯

ఆ॥ వె॥ పనికిమాలిన దనఁ • బలుకుకొన్నది యన్న
నాత్మ నంటకుండ • నాడున దనఁ
జాలలోనినీరు • భంగి తాదాత్మ్యంబుఁ
జెందనట్టి బయట • చేదు నీరు. ౨౪౦

ఆ॥ వె॥ కార్యరూపమైన • కర్మంబుతోఁగాని
కారణంబుతోడఁ•గాని తనకు
నైక్యసిద్ధికల్గు • నాత్మందు జీవుండు
ముక్తుఁ డందు రటుల • మొదలనుంట. ౨౪౧

ఆ॥ వె॥ పైనఁ దోఁచువాని • ప్రత్యుదాహరణంబు
కొఱకు సృష్టిచేసి•కొనియె నజుఁడు
బీజపత్రములకు • భేదాధికరణంబు
కలదె, గతుల వేఱ•కావె రెండు.

ఆ॥ వె॥ భ క్తజనులకై నఁ ♦ బ్రత్యేకయోగంబు
కలదు దాన నాత్మ♦గాకపోవు
నే ! సకలము నూర♦కేల యీ చింతించు
టాత్మమయత నతిశ♦యముగఁ గనుము. ౨౮౩

ఆ॥ వె॥ ఆత్మమయత నున్న ♦ నమృతుండు జీవుండు
కాక యున్నఁ బశువు ♦ కాలవశత
పాలలోని నీరు, ♦ పాలఁ గలియు నీరు
రెంటికివలె భేద ♦ ముంటఁజేసి. ౨౮౪

గీ॥ అప్పరావరుదర్శన ♦ మైనమాత్రి
సర్వసంశయభయములు ♦ సమసిపోవు
కర్మము హరించును హృదయ♦గ్రంధి విడును
సత్య మిటు వేదనిచయంబు ♦ చాటుచుంట. ౨౮౫

క॥ ఆత్మార్పణ మెఱుఁగనిచో
స్వాత్మకృతం బనుచుఁ ♦ గలఁగుఁ బ్రారబ్ధంబుల్
స్వాత్మార్పణ మొనరించిన
నాత్మానుభవంబుఁ గలిగి ♦ యలరెడు శాంతిన్. ౨౮౬

క॥ పంచావస్థలలోనఁ బ్రి
పంచముఁ దనువుల్ మఱచుట ♦ పరమార్థం బం
చెంచి కద రామమంత్రిం
బంచిత సద్భక్తి ననిశ ♦ మందుల్ విందున్. ౨౮౭

క॥ అతఁ డంతయున్న వెలయఁగఁ
బతి యెవ్వఁడు భార్య యెవతె ♦ పండితుఁ డెవఁడో
మతిహీనుఁ డెవఁడు మనమా!
కృతకృత్యత మఱువ కునికిఁ ♦ గేవలుని గురున్. ౨౪౮

క॥ తననోట నూరు నీరే
తను జీవింపంగఁ జేయుఁ ♦ దథ్యం బటులే
తనలోఁ బుట్టిన దేవుఁడు
తను సంరక్షించు సర్వ♦థా యైక్యమునన్. ౨౪౯

సీ॥ నాయహంకారమే వైరి ♦ నాకు నగుటఁ
బరుల నన నేల యాత్మభా♦వంబుఁ గలిగి
మెలఁగఁ గల్గితినా మేలు ♦ కలుగు దాని
జాలు గురుసూక్తి హరిభక్తి ♦ చాలుఁ దెలుప
నరుల శాసింప వలచుట ♦ హరిని మఱచి
పరుల శిక్షింప రక్షింపఁ ♦ బాలుపడుట
బోధచేయంగఁబూనుట ♦ బుద్ధిమాలి
తెలుపవే యహంకృతిని సం♦దేహమేల
నిన్ను నమ్మని జీవుండు ♦ నీచుఁ డగుట
వాని నమ్మినవాని న♦వ్వదె జగంబు
నిను భజించుట నిశ్చింత ♦ మనుటకాదె
భూరిభవమోచనా గురు♦బోధరచన! ౨౫౦

క॥ పెద్దలవలెఁ జరియింపక
పెద్దలమాటలను నేర్చి • ప్రేలెడు శుంఠన్
దిద్దఁ గలవాని జగమున
నద్దిర ! గన నగునె యొకని • నైనన్ మనసా! ౨౫౧

క॥ కర్మానుష్ఠానంబున
శర్మద మగు తపముఁ జేయు • సమయమునందున్
నిర్మలసమాధిని నతని
ధర్మము తత్త్వయోగ • దము సమరసమే. ౨౫౨

క॥ పరమేశ్వరి నైపుణి యిటు
లరయంగా దత్త్వనిష్ఠ • యన నాఁగద సం
సరణంబున జీవుల కది
పరమార్థము చేసి మూసి • పరుఁ డుండుఁగదా! ౨౫౩

క॥ జ్ఞానాజ్ఞానంబులచే
మానవులకు శాంతి భ్రాంతి • మహినిఁ గలుగు నన్
జ్ఞానానందమయుఁడు హరి
కా నిత్యము శాంతి త • త్త్వ మగు సర్వంబున్. ౨౫౪

క॥ జగదాత్మలకున్ భేదం
బాగఁ జేయుట మలినజీ • వు నుద్యోగం బా
జగదాత్మల కైక్యంబే
తగు యోగము శుద్ధజీవ • తతి కరయంగన్. ౨౫౫

క॥ అనుభవముఁ గూర్చు దేవుం
డనుభవ మల్లాట గురుఁడె యౌను గదా యె
వ్వని కేమి చెప్పఁబూనుట
కన దౌర్భాగ్యంబు నాస్తికత సూచించున్. ౨౫౬

గీ॥ ద్వంద్వములు లేవు, లేదు విశ్వంబు నీకు
నాది నారాయణస్వామి యగు నఖిలము
తత్పరత్వమ్మునందు నిత్యమ్ము మునిఁగి
యుండెదో! యూడెదవొ కర్మయోగమందుఁ
దద్విచారంబు నీ కేల తత్త్వబుద్ధి? ౨౫౭

మ॥ సనకేంద్రాబ్జజచక్రిశంకరుల సచ్చారిత్రముల్ నిచ్చలున్
వినినన్ వేదము లభ్యసించినను నుర్విన్ లాభ మొక్కింతయేఁ
గనఁ డంధుండు రవీందుతారకలఁ దాఁగానంగ లేనట్లు వే
తనకర్తృత్వము వీడి బ్రహ్మమయుఁడై దాసుండె ధన్యుండగున్.

క॥ తనయాత్మయైన రాముని
గనలేని దురాత్మఁ జూచి కష్టంబులపా
లొనరించి, తిక్క తీరిన
వెనుకన్ శివుఁజేయుశక్తి వేఁడెద భక్తిన్. ౨౫౯

గీ॥ తన్మయత్వంబునకుఁ గర్మతత్త్వమునకు
నైజ మైక్యంబుకాని చింతాలవంబు
భేదభావంబు కల్పించి ఖేదపడెడు
జీవుఁ బ్రిసవించు మాయఁగాఁ జెప్పుకొండ్రు

దాని ఛేదించు శస్త్రంబు ♦ జ్ఞాన మద్ది
పరిణవమూలంబు గురుపాద♦పద్మసార
మాదినారాయణుని సుప్ర♦సాద మందుర
గానఁ దద్ధ్యానఫలము మో♦క్షంబు ధ్రువము. ౨౬౦

గీ॥ అంగసామ్య మంగులకు నై♦క్యంబు నీదు
కనుక నామరూపక్రియ♦లను గణింప
రాదు, సత్యంబుఁ గన్గొన ♦ వాదవాంఛఁ
బోదు బుధులకు మనము స♦ద్వాదులగుట. ౨౬౧

ఉ॥ అన్నియు నొక్కరీతిగ నె♦హాయినిఁ గూర్చుచునున్న విప్పుడీ
కన్నుల కెన్న నేల యిది♦కా, దదికూడ దటంచు భక్తిసం
పన్నులభాగ్య మద్ది పలు♦మాఱు వినంబడు విష్ణుఁడే జగం
బన్నహితోక్తిమూఢుల క♦హా! చెవిదూరద దేమి పాపమో?

క॥ శంకలబుట్టెడు నానా
సంకల్పంబులను జిక్కి ♦ సమరసభావం
బంకెకు రానీయనిచో
జంకక యెవ్విధిని శాంతి ♦ సంపాదించున్. ౨౬౩

క॥ నే ననుకొను జీవుండే
నేనై యున్నట్టివాఁడు ♦ నిజ మాత్ముండౌ
రానీ పోనీ యెట్లే
కానీ బ్రహ్మం బొకండు♦గా సర్వంబున్. ౨౬౪

క॥ నేనై యుండును దేవుం
డే నను కొనుచుండు జీవుఁ • డిట్లగుటఁగదా!
నే ననుకొను టెఱుఁగని స్వ
చ్ఛానుభవం బాత్మమూర్తి • యగు నిరుగడలన్. ౨౬౫

క॥ వచ్చినదాదిగ మరలన్
జచ్చెదునందాక నీచ • సంగతితో నే
పుచ్చుచుఁ గాలము లోలోఁ
బుచ్చెదు జీవుండ! పరమ • పూరుషుఁ గనుమా. ౨౬౬

క॥ కలవాఁ డితరుల నడుగం
గలవాఁడె! పరాకు యాచ • నావృత్తి కడున్
గలవానినైన భిక్షుకు
వలె బిట్టలయించు దుఃఖ • వార్ధిన్ ముంచున్. ౨౬౭

క॥ తనకొఱకుఁ బరులఁ జెఱచును
దనుఁ జెఱచుకొనున్ గదా! యి • తరులకొఱకు నే
జనుఁడేని దీనిఁ గనిన్
మనమున గణియించు నెట్లు • మహి నొరుకృతులన్. ౨౬౮

క॥ కానన్ నే నని యనునది
తా నెంతగ శుద్ధ మగునొ • తత్ప్రతిబింబం
బౌ నటు దృశ్యము జగ మని
మానము వహించి యాత్మ • మార్గముఁ గనుమా! ౨౬౯

ఆ॥ వె॥ తిరిగి చూడకున్న ♦ ధీరుండు సత్య మ
య్యదియుఁ జూడ కునికి ♦ నాత్మయౌను
దానిఁ జూడకునికిఁ ♦ దన్మయత్వంబు, వా
చామగోచరంబు ♦ సమరసంబు. ౨౭౦

క॥ గమనింపం డెద్దేనియు
భ్రమఁజెందం డెన్నఁడేని ♦ ప్రారబ్ధమునన్
గ్రమ మనుసరించి కదలెడు
సమయంబునఁ దాల్చు సాధు♦సమరసమూర్తిన్. ౨౭౧

ఆ॥ వె॥ నీది నాది కాదు ♦ నిజ మాదినారాయ
ణుండె దీనికర్త ♦ నుండి యట్లు
కాకయున్న నిట్టి ♦ గ్రంథంబు బుట్టునా
నరులనోట దేవ! ♦ గురులమాట. ౨౭౨

క॥ మనసు చెడఁగొట్టఁ దలఁచుచు
మనసిజుఁ డొకనాఁడు తెలివి♦మాలినవాఁడై
ఘనయోగిమనము దూరఁగఁ
గని, నీకర్మంబు సార్థ♦కం బగు ననియెన్. ౨౭౩

తే॥ గీ॥ భయము భక్తియు రెండు జీ♦వత్వ మందుఁ
పరమశాంతిని బ్రహ్మాను♦భవ మటందుఁ
సర్వమును రామచంద్రప్ర♦సాద మందుఁ
ప్రణవ మాత్మయోగమున కు♦పాయ మందుఁ
వాసుదేవుండు గురువుగా ♦ వచ్చు నందుఁ. ౨౭౪

తే॥ గీ॥ యోగి జీవించుఁ దత్త్వ◆యోగనిష్ఠ
భక్తి సేవించు శ్రీరామ◆భద్రు నెపుడు
పరమశాంతుండు సర్వదా ◆ బ్రహ్మచారి
స్వపరభేదంబు లేదు స◆ద్భావుఁ డగుట. ౨౭౫

తే॥ గీ॥ సకలపాత్రధర్మంబుల ◆ సంచరించు
సుకవి ధర్మంబు గాంచిన ◆ సూరి యట్లు
తాల్చు నిశ్చింత నేపాత్ర◆ధర్మమైన
నిరువురకు లేదు భేద మిం◆తేని చూడ. ౨౭౬

క॥ ప్రత్యక్షంబుగ వరముల
నిత్యముఁ దా నిచ్చుచున్న ◆ నియతాత్ముండై
సత్యముగా భజియింపని
భృత్యుని దయఁబ్రోఁచు శౌరి ◆ యెంతటికృపయో! ౨౭౭

ఆ॥ వె॥ భక్తిలేనివాఁడు ◆ పలుకర్మములఁ జేయ
జగము మెచ్చు నొచ్చు ◆ నగధరుండు
ఐక్యబుద్ధిలేని ◆ యాఁడుది పతిఁ గొల్వ
జగము మెచ్చు నొచ్చు ◆ మగఁడునట్లు! ౨౭౮

ఆ॥ వె॥ నీడ గెలువ నేర్చు◆నే యెవఁ డేనీడ
నీడగాఁగ నెఱుఁగ ◆ నేర్చుఁగాక
మాయ గెలువనేర్తు◆మా! మన మామాయ
మాయఁగా నెఱుంగు ◆ మనుజుఁడె సుఖి. ౨౭౯

క॥ వేంకటనాథుఁడు మాహృ
త్పంకజపీఠంబునందుఁ ◆ బరమప్రీతిన్
శంకరుఁడై నిల్చెను మా
కింకన్ జంకంగ నేల ◆ యీయాభ్రాంతిన్. ౨౮౦

క॥ తా నెవ్వఁడు తన దెయ్యేది?
పోనీ వే ఱవ్వ రింకఁ ◆ బురుషోత్తముఁడే
తా నీ విశ్వం బయ్యెన్
గానన్ నీ వతని కగుదు◆గద స్వస్వంబున్. ౨౮౧

క॥ శాంతిని నంతశ్శాంతిగ
నెంతురు విజ్ఞాను లాత్మ ◆ నెంచుటగాదా!
శాంతికి జ్ఞానానుభవము
లెంతయు నేకాంతభక్తి◆యే వలయుఁజుమా! ౨౮౨

శా॥ ఏదీచూతముకొంతచెప్పుము భవ◆ద్ధ్రీంకారమాహాత్మ్యము
న్వేదంబందున, శాస్త్రమందున మహా◆విద్వాంసులందేని మ
ర్యాదాలేశము మాకు లేదనుచు స◆మ్యగ్రీతిఁ బ్రశ్నించుచోఁ
బాదాక్రాంతుఁడుగాకయున్న గురుల◆ప్పాపాత్మురక్షింతురే?

క॥ ప్రకృతి పురుషాకృతియుఁ దత్
వికృతికి సృష్టిస్థితిలయ◆వికృతు లగున్ దత్
ప్రకృతియుతాదిమమూర్తియె
సకలాధారంబు నిత్య◆సత్యార్థంబున్. ౨౮౪

ఆ॥ వె॥ ఆత్మభజన మెఱుఁగ ♦ కజ్ఞానమున మున్ను
మూఢవితతిఁ దెలుపఁ ♦ బూనినట్లు
శ్రీనివాసుఁ డాత్మ♦సేవకముఖమున
నూఁపు ముందువెనుక ♦ కూర కట్లు. ౨౮౫

ఆ॥ వె॥ దర్శనోత్సవంబు ♦ దాసుల కబ్బమిఁ
గొంతచింతఁజేయు ♦ నంతరంగ
మందు హరిని నిల్ప♦నట్టి మూఢాత్ముల
వీరి కప్పగించు ♦ శౌరి కాంచు. ౨౮౬

ఆ॥ వె॥ ఆత్మలోన నుండ ♦ నటునిటుఁ బోదురు
దేవు నరయుట కుప♦దేశములకు
మనుజకోటి మాయ♦మంత్రింబులను జిక్కి
ఖ్యాతికొఱకుఁ బుట్టు ♦ నీతి యింత. ౨౮౭

క॥ గురుదీక్షాతత్పరుఁడయి
హరిపదమే యాశ్రయించి ♦ యంతర్ముఖుఁడై
పరిపూర్ణశాంతి వడసిన
గురుపుత్రున్ లోకమిత్రు ♦ కోవిదుఁ డెఱుఁగున్. ౨౮౮

తే॥ గీ॥ వేషధారి స్వధర్మంబు ♦ విడువలేఁడు
కవిచమత్కృతి కేల తా ♦ గర్వపడుట
సుకవికినిఁ దన కైంకర్యంబుఁ ♦ జూచుకొన్నఁ
గోరఁదగినది లేదు సం♦కోచ మేల!

భక్తిజాగ్రిత్సుషుప్తిసం♦పాదనంబు
నిట్లు చేయు సర్వజ్ఞున ♦ కెవ్వఁ డీడు
దేశికోక్తిని నోంకార♦దివ్యశక్తి
నిత్యముక్తుండు శాంతుండు ♦ నిర్మలుండు. ౨౮౯

ఆ॥ వె॥ వలయువాని వీడి ♦ వట్టిమాటల నాడి
వేఱుపథము నడచి ♦ వెతలఁ గుడుచుఁ
దత్త్వబుద్ధి నాత్మ♦తాదాత్మ్య మిచ్చును
గురుఁడు మెచ్చి నిచ్చు ♦ హరిని ముక్తి. ౨౯౦

క॥ అజగరుని సముపదేశం
బజస్రమున్ మదిని నిల్పి ♦ యారాధింపం
గ జడత వాసెను, హరినిం
భజియింపఁ గల్గునట్టి♦భాగ్యము గలిగెన్. ౨౯౧

క॥ అంతయు నీశ్వరుఁ డనుచును
నంతయు నీశేచ్ఛ యనుచు ♦ నగపడు జగ మీ
యంతయుఁ దద్రూపం బం
చేంతయుఁ గని భ్రాంతిచెందె ♦ దేలా మనసా! ౨౯౨

ఆ॥ వె॥ ఆశ మాను టన్న ♦ నాత్మార్పణం బన్న
యోచన యనుమాట ♦యుడుగు టన్న
సకలసిద్ధి యన్న ♦ సామ్రాజ్య మన్నను
ముక్తియన్న దేశి♦కోక్తి గాదె? ౨౯౩

క॥ ద్వైతవిశిష్టాద్వైతుల
కూఁత యగుఁ బ్రణవము సాధ్య ♦ ముత్తమగతి క
ద్వైతుల కాత్మేతరమే
చేతోగతి మెలఁగకునికి ♦ సిద్ధులు సుమ్మా! ౧౯౪

తే॥ గీ॥ భక్తుఁ డొకయెడ నొకచోఁ ద♦పస్వి యొక్క
తావునను బ్రహ్మచారి స♦ద్ధర్మవర్తి
కర్మనిష్ఠుండు గాయక♦కవివరుండు
నొచ్చు నొప్పించు నానంద ♦ మిచ్చు మెచ్చు. ౧౯౫

తే॥ గీ॥ మొదల ప్రియము నవల హితం♦బు రుచియింప
నక్రమంబైన పథ మద్ది ♦ యగుట బుధులు
హితము విడిపించి ప్రియముల ♦ నెవఁడు కోరు
వాని భ్రష్టునిఁగా నెంచి ♦ బహియొనర్తు. ౧౯౬

తే॥ గీ॥ నాకుఁ బెట్టుము ముందఱ ♦ నీకు నవల
నుపకృతి యొనర్తు ననెడువా ♦ రుండు రెండు
లెక్క లేకుండ వేరైన ♦ నొక్కఁ డెవఁడొ
చిక్కువానికె క్రమముక్తి ♦ దక్కుచుండు

గోవు లేకుండ పాలను ♦ గోరువాని
కబ్బుచో నది యొరుసొత్తె ♦ యైన భంగి
కారణములేని కార్యంబు ♦ గలిగెనేని
వట్టి యాభాస మది శ్రమఁ ♦ బెట్టుచుండు

కాన విధినిషేధంబులు ♦ కల్ల లంచుఁ
బ్రకృతి యెంతయుఁ బ్రియముగాఁ ♦ బలుకుచుండు
దానిమాత్రము గ్రహియించి ♦ ధర్మపథము
విడిచి వర్తించువానికి ♦ వెఱ్ఱి పుట్టు
నిష్ట మెద్దైన దానిని ♦ హిత మొకండ
సేర్చుఁ బ్రియ మన్న హితమును ♦ జెఱచుఁగాన
మొదలుపోయిన వడ్డికి ♦ ముదము జెందు
మూఢు లిలలోన విహరింతురు ♦ ముక్తులట్లు
చిన్నయుద్యోగమం దున్న ♦ చెనటి ధరణి
క్రమముఁ దప్పించి పై యధి♦కారివలెన
నడచుచో మొదలే పోవు ♦ నణఁగియుండి
చక్కఁ వర్తింప నధికార ♦ మెక్కుఁగాదె! ౫౯

క॥ క్రమవిక్రయంబు లేదిలఁ
జుమి దొంగలు తెచ్చుచుండు ♦ సొత్తున కట్లే
క్రమగతి విడిచి చరించెడు
కుమతులు పరధర్మవాంఛఁ ♦ గొఱగా రెందున్. ౬౦

తే॥ గీ॥ ఒరునిసొత్తు భరింప లే♦కునికి దొంగ
యక్రమంబుగ నది విక్ర♦యంబుచేసి
ఫలము నాభాసముగఁ బొందు♦పగిది జడుఁడు
కర్మమార్గాన నడచుట ♦ కష్ట మనుచు

సక్రమంబుగ విడిచి స♦యంబుదక్క
శాంతిగాంచినచందాన ♦ జగతిఁ దిరుగ
భ్రష్టుఁడౌగాని సౌఖ్యంబు ♦ పట్టువడునె? ౨౯౯

తే॥ గీ॥ అన్నిమతములు మనమత♦మందుఁ గలవు
అనధికారికి నందని ♦ యట్టు లుండఁ
బెద్దలోగి దాఁచిపెట్టిరి ♦ ప్రీతితోడ
నితరమతములు తెల్పిన ♦నేమి ఫలము?
వాని శ్రవణగోచరముగాఁ ♦ గాని లభ్య
మగువిధంబునఁ జేయలే ♦ రట్లుగాన
వెఱ్ఱులై వారి నర్థించి ♦ వెంబడింపఁ
దగదు పరిపూర్ణతత్త్వవి♦త్తనయు లగుట
మనకు వేదాశ్రితులకు ధ♦ర్మమ్ము తొలుత
గురుముఖంబునఁ దెలియుట ♦ గోప్యముగఁ ద
దీయసన్నిధి నాత్మసం♦తృప్తిఁ గాంచు
టంచు రవ్విధి చరియించు ♦ టద్ది విద్య. 300

తే॥ గీ॥ అంతయును బ్రహ్మ మందు ర♦య్యదియు నిర్గు
ణం బఁట యెటులగు సమన్వ♦యంబు జగతి
ననిన ద్వంద్వంబు లన్యోన్య ♦ మాహరింప
సగుణనిర్గుణబ్రహ్మముల్ ♦ నిగమవినుత!

రెండుఁ బరమార్థదృష్టి యొ♦కండ యగుట
పీలునుంబట్టి పోవును ♦ విబుధవరుఁడు
భేదబుద్ధిని ద్వేషంబుఁ ♦ భీతిలేదు
స్వస్వరూపానుసంధాన♦సమరసంబు. ౩౦౧

క॥ కృప యనఁగా భగవంతుని
ది పరమభక్తు లదియు నఁట ♦ దీనుంబై పా
పపు పశువులఁ గొల్చుటయే
యపరాధము, దానఁ బుట్టు ♦ నన్నియఘుంబుల్. ౩౦౨

ఆ॥ వె॥ తగినరీతి నీతి, ♦ ద్వంద్వార్థసంప్రీతి
పాతకంబు, బహుళ♦భీతిదంబు,
ఐక్యసిద్ధి జీవ! ♦ యాత్మార్పణం బెట్లొ
ఊరకుండు మదిని ♦ యూఁచుచుండు. ౩౦౩

క॥ మనమునఁ గోర్కె నశించుట
తనయందున నున్న రామ♦తత్త్వముఁ గనుటే
కన, ననుబంధచతుష్టయ
మున నొప్పెడు ధర్మ మున్న ♦ మునియై మనుటే. ౩౦౪

తే॥ గీ॥ ఒకరి కొక రుపకృతిఁజేయు♦చుండ నెట్లొ
ప్రీతిజనియించు నది బహు♦రీతిగాఁగ
భావ ముదయించుఁ దులఁదూఁచఁ ♦ బట్టుఁ బడదు
విష్ణుగాథలు వినుచుండ ♦ విష్ణుభక్తి

యట్టి జనియించు సన్మౌన ♦ మతిశయించుఁ
బూర్ణశాంతికి గుర్తులు ♦ పుట్టి పుట్టి
సకలధర్మానువర్తి ప్ర♦సాదమూర్తి
సరససద్భక్తి వ్యక్తిగాఁ ♦ బరిణమించు. ౩౦౫

క॥ అతిబలుఁడై నిర్మలుఁడై
కృతిపతియై రామదేవ♦కీర్తనపరుఁడై
హితుఁడై దేశికసుతుఁడై
మతిమంతుండైన లోక♦మాన్యుం డెవఁడో? ౩౦౬

క॥ అమనస్కస్థితి కలిగిన
విమలుండై మించు బ్రహ్మ♦విద్య ఫలించున్
సమరసమూర్తిఁ జరించును
నమ శ్శివాయా ధర సుకృతి ♦ నారాయణుఁడే. ౩౦౭

క॥ కని జీనకర్మతత్త్వముఁ
గనియున్ బరమాత్మయందుఁ ♦ గైవల్యంబున్
విని గురుముఖమున శ్రుతులన్
మనమా! హరియింపు వాస♦నాతతి దృక్కై. ౩౦౮

క॥ జ్ఞానముకలుగఁ దొలఁగు న
జ్ఞానము ధ్యానంబుచేతఁ ♦ గలుగు నదియునున్
ధ్యానం బాత్మాభిముఖుం
డై నానాదృశ్యజాల ♦ మడఁచుట లోలోన్. ౩౦౯

క॥ లేమి కల దనెడు జీవుని
లో మాధవుఁ డుండు క్రీడ • లోఁ గల్పనలే
రామా! లోఁ గని నన్నే
నీమూర్తిగఁ దెలిసి తెలుప • నే గురుభక్తిన్. ౩౦౦

క॥ జగము గణియింపకుండుట
జగముఁ గణియించుచుంట • సరియెటు లన్నన్
జగ మన్నఁ గద రెండును
జగమున హరి యుండు నన్న • సమరసము గదా! ౩౦౧

క॥ దేహో౽హ మ్మనువాఁ డా
శ్రీహరినిఁ వేంకటేశుఁ • జిత్తమునఁ సం
దేహము మోహము గెంటక
సాహసమున నిల్పవశమె • సద్గురు భక్తిన్. ౩౦౨

క॥ లోకముఁ జూడక తనపద
మేకమతిఁ గొల్చువార • మే మనుకొనకే
మాకుఁ శాశ్వతసౌఖ్యము
లీకే శ్రీవేంకటేశుఁ • డెట్లుండు నిఁకన్? ౩౦౩

క॥ కల్పంబుగ సేవించిన
స్వల్పత్వఘనత్వశంక • లా! అథవా సం
కల్పము శ్రీహరి దంచు వి
కల్పములా చీ! భజింపు • కనకాంబరునిన్. ౩౦౪

క॥ అది వేదమంత్రసారం
బది దేశికసూక్తి బుధుల◆యనుభవ మదియే
ఇదియంతయు బ్రహ్మం బను
నది తెలియఁగఁ గోరువాఁడె ◆ యవలంబించున్. ౩౧౫

క॥ అన్నియుఁ బ్రణవార్థములే
యెన్నన్ దగ దండ్రి పెద్ద◆లే మంత్రములన్
బన్నగభూషణభక్తియె
యున్నన్ సిద్ధించు నన్ని◆యున్ సమముగనే. ౩౧౬

తే॥ గీ॥ ఉండి లేనట్లు బ్రహ్మంబ ◆ యుండు నొకఁడ
లేకయున్నట్లుఁ దోఁచు నీ◆లీల జగము
కనఁగ రెండుగ నుండి యొ◆క్కఁడె యాట
తనదు తత్త్వంబుగాఁ దెల్ప ◆ ధన్యతముల
భక్తవరులనుఁ జేయంగఁ ◆ బ్రబలినాఁడు
కృష్ణవేషంబుఁ దాల్చి శ్రీ◆విష్ణుమూర్తి. ౩౧౭

క॥ భోగము హరిపదయోగము
త్యాగము సర్వార్థసిద్ధి◆దాయక మకటా!
రాగము సంసృతిమూలము
శ్రీగురుఁడే వేంకటాద్రి◆శివుఁ డరయంగన్. ౩౧౮

క॥ సిద్ధం బగు రంగంబున
సద్దిర సిద్ధంబు సాధ్య మను నీరెంటన్
ముద్దుగ జగతీవేమము
దిద్దుకొనున్ శాంతిఁ దేలు దేవుం డొకఁడై. 318

చ॥ సమరసదృష్టి నొప్పు గురు
సత్తముపాదముఁ గొల్చుచుంట నే
విమలమతిన్ జరింపఁగల
విద్య లభించె ముదంబు పెంచె బ్ర
హ్మము లలిమూర్తిఁ దాల్చినటు
లారయఁగాఁ గనుపించె బండితో
త్తముఁడు తమోహరుం డిల ను
దారచరిత్రుఁడు పూతగాత్రుఁడున్. 320

ఆ॥ వె॥ సకలభూతవితతి సామరస్యము గల్గు
నాత్మ సోమయాజి యైనమాత్రి
నవ్యశోభన మమనస్కయోగం బబ్బు
మబ్బుపోక లోకమాత సాఁక. 321

క॥ విధి యన దైవం బనఁ ద
ద్విధిగావున దాని రెండు చేఁబొనరింపన్
పృథగద యత్నముచేయుట
పృథుతరయత్నమునఁ గాంతు విబుధులు దీనిన్. 322

క॥ కూర్చినదైవం బెటో పో
కార్చుచు నీతోలుబొమ్మ • లవి తమ కోర్కుల్
తీర్చు నని యార్చు ననియును
జేర్చెదు జీవులకుఁ గలదె • సిగ్గు శుభంబున్. ३౨౩

క॥ బోధించిన బాధించిన
శోధించిన నీశ్వరేచ్ఛ•సుమి యింకేలా
క్రోధము ? మాధవునిత్యా
రాధన మొనరింపు జన్మ•రాహిత్యముగాన్. ३౨౪

ఉ॥ రాముఁడు కర్త, భోక్త శివ•రాముఁడు. కర్మఫలంబు జానకీ
రాముఁడునామరూపములు•రాముఁడు దేవుఁడుజీవుఁడుర్ గుణో
ద్దాముఁడుసర్వమంచిలను•దారు డుధీరుఁడుసత్కుమారుఁడుర్
మామక దేశికో త్తముఁడు • మాధవుఁ డాయనఁ దెల్పె నల్పమే !

క॥ రాముఁడు సుగుణోద్దాముఁడు
గా మారుచునుండు జగము•కై వడి నుండుర్
శ్రీమహిళావల్లభుఁడై
వేమరు రమియించు మించు • విరమించు నొగిన్. ३౨౬

క॥ అజ్ఞానము వేటాటమె
సుజ్ఞానం బైక్యబుద్ధి • సురుచిరభక్తిర్
పరిజ్ఞానం బాత్మస్థితి
విజ్ఞత లేకున్కి పాప•వితతికి నెలవౌ. ३౨౭

క॥ తొలితపసికలఁకఁ బాపఁగఁ
గలరూపుం జూపినట్టి ♦ ఘనుఁడే లేఁడా?
కలకాలము భక్తాళికిఁ
దెలుపఁగ నిజతత్త్వమాత్మ♦దీప్తి నొసంగన్. 3౨౮

సీ॥ ప్రకృతివాదులఁ జూచి ♦ భయమందుటయెకాని
యైక్యబుద్ధియ లేని ♦ నాస్తికులఁట
ప్రారంభవాదు లా♦రంభముల్ వర్జింప
యతిపౌరుషము నమ్మి ♦ నాస్తికులఁట
మతములన్నియు నిట్లు ♦ మత మితి యత్తద
సత్తన్నమాట ని♦జంబు కానఁ
బరమేశ్వరేచ్ఛచేఁ ♦ బ్రకటింపఁబడు తత్త్వ
మునకై నిరీక్షించు ♦ బుధుఁడు భక్తిఁ
దపము యోగంబు నానంద ♦ ముపరతియును
శాంతి సమరసజ్ఞానంబు ♦ సర్వ మదియు
నాత్మ నర్పించు టాత్మచే ♦ నాత్మయందు
దేశికోక్తిని నవ్విధ ♦ తేటపడును. 3౨౯

క॥ అంతర్గతభేదము లన
నంతంబై వెలయు రసను ♦ నాఱురసంబుల్
వింతా నవవిధభక్తు ల
నంతంబై తోఁప సిద్ధి ♦ నాత్మస్థితియే. 330

తే॥ గీ॥ కార్యకారణబంధంబు ♦ కలుషవృత్తి
తన్మయత్వకృతంబు స్వ♦ధర్మ మగును
తన్మయత్వంబు జ్ఞానామృ♦తానఁ గలుగ
నిత్యమగును జీవన్ముక్తి ♦ సత్యముగను. ౩౩౧

క॥ శ్రీహరిభజనము మది సం
దేహము లేకున్ననాఁడు ♦ దేహము మఱవన్
సాహసము గల్గునాఁడును
మోహము విడనాడునాఁడు ♦ మొదలు గురుకృపన్. ౩౩౨

క॥ కృషిచేయ నొడలు వంగమి
మిషలన్ గల్పించుకొంచు ♦ మిథ్యావాక్కుల్
ఋషివలెఁ బల్కుచుఁ గల శే
ముషి వృథచేసెదవు జన్మ♦మున్ వ్యర్థముగన్. ౩౩౩

క॥ కోరినగతి పొలఁగఁగఁ దగు
కారణముల్ వెదకికొండ్రి♦గద భువి జీవుల్
వైరాగ్యమునకుఁ గారణ
మౌరా! లేదన్న భక్తి ♦ యన్నది యున్నా? ౩౩౪

క॥ కైవల్యంబని లయమని
కేవలలయయత్న మనియుఁ ♦ గేశవభక్తిన్
భావించి ముక్తెఱుంగుల
సేవించి తరింతురి భక్త♦శేఖరులు లలిన్. ౩౩౫

క॥ లయ మనఁగ దైవయోగము
లయయత్నం బనఁగ జీవ♦లాంఛన మది ని
ర్భయుకైవల్యం బాత్మఁగ
జయమందిన యునికిఁ బరమ♦శాంతికి మునికిన్. ౩౩౬

క॥ బుద్ధికిఁ దోఁచినభంగి న
బద్ధములం గూర్చి వెతలఁ♦బడనౌనె 'క్రియా
సిద్ధి స్సత్త్వే' యనుచుఁ
వృద్ధులు పలుమాఱు పల్క ♦ వినియుఁ జీవా! ౩౩౭

క॥ వికృతిగ సుకృతి భజింపుము
ప్రకృతివిగా నిల్వు మాత్మ♦భావముతోడఁ
సుకృతివిగ నిల్చి పొల్చుము
సకలావళి నిన్నుఁ జేరి ♦ శాంతిభజింపన్. ౩౩౮

క॥ ధీరుం డిలఁ దపమున నీ
వారమువలె లాఘవంబు ♦ స్వచ్ఛతయుఁ శా
రీరావరణాభావముఁ
బ్రారబ్ధాంకంబుఁ దాల్చుఁ ♦ బరుఁడై పొల్చున్. ౩౩౯

గీ॥ నిద్రపట్టినచో నేనె ♦ నిలుపు మనెద
మాను మప్పు, డందాఁకఁ గ్ర♦మంబుమీఱి
విసరుచుండుము నా నది ♦ వింతగాదె
తెలిసి భక్తిక్రియల్ మాని ♦ యలరుటల్లె
ధర సహజసమాధినిఁ గోరు ♦ పురుషులకును. ౩౪౦

క॥ రసికజనమనస్సరసిజ
వసతిఁ సుఖియింతు భక్త•వత్సల! యిల దు
ర్వ్యసనంబులఁ గృశియించెదు
పసులఁ మరలింప లేవొ • పశుపతి కావో? ౩౮౧

క॥ శూన్యస్థానము హిమగిరి
కన్యాధవుగేహ మంచుఁ • గాంచిన భక్తుం
డన్యంబుఁ గాంచ నెంచునె
ధన్యుం డాత్మాభిముఖతఁ • దా రమియించున్. ౩౮౨

క॥ తన్మయుఁడౌఁ దత్పరుఁడై
తన్మాత్రుం డగును బిదప • ధ్యానగరిమ ని
న్ను న్మరగిన ధీరుం డౌ
చిన్మూర్తీ! రామరాజ• శేఖరుభక్తిన్. ౩౮౩

క॥ యోచించుచుండు నెట్టటో
యాచరణంబందు జీవుఁ • డవశుం డయ్యెఁ
నీచున కెవ్విధి దుఃఖవి
మోచన మాత్మార్పణంబు • మూఢున కిలలోన్. ౩౮౪

ఆ॥ వె॥ కుక్క దాలిగుంట • గొప్పబుద్ధినిఁ బూని
తోఁక విప్పి లేచి • దూరు నిండ్ల
మూఢుఁ డట్లు పలుకు • గాఢవైరాగ్యంబు
సమయమైన యపుడు • జారుచుండు. ౩౮౫

ఆ॥ వె॥ ఈశు నీశ్వరేచ్ఛ ♦ నెఱిఁగి వర్తించుట
గురుకృపామహత్వ ♦ సరణిఁ గనుట
ఆనుపూర్వి రోసి ♦ యాప్రణాళికఁ గోసి
యలరుచుంట యందు ♦ రాత్మవిదులు. ౩౮౬

ఆ॥ వె॥ ఆనుపూర్వి యేల? ♦ యాశాభయంబుల
వేల? హీనవృత్తి ♦ నేల? కడఁక
నొక్క మెతుకుఁ బట్టి ♦ నుడుకుట దెలియదా!
యనుభవంబు లేల ♦ యతిశయముగ. ౩౮౭

ఆ॥ వె॥ బాగుచేయఁగలవె ♦ భ్రష్టునిఁగాఁ జేయఁ
గలవె యొరుని? వట్టి ♦ కలవరంబు
ఆనుపూర్వి మఱచు ♦ టది మహోమానంబు
ధర్మసార మద్ది ♦ తత్త్వసిద్ధి. ౩౮౮

ఆ॥ వె॥ ఒక్కదేశమందెఁ ♦ బెక్కుదిక్కులు నట్లు
ఎండమావు లట్టు ♦ లెండయందు
నొక్కమనుజునందుఁ ♦ బెక్కువరుస లట్లు
ముకురమందు బింబ ♦ ములును నట్లె. ౩౮౯

ఆ॥ వె॥ ఒక్కబ్రహ్మమందుఁ ♦ బెక్కు జగంబులు
కల్పితములు కామ ♦ కళలఁ బట్టి
కాన నెవనిజగము ♦ వానితో నేగును
ఉత్తజగము లెన్ని ♦ యున్న నేమి? ౩౯౦

ఆ॥ వె॥ కాంచువాఁడు పోవఁ • గల్లజగము పోవు
నహ మనంగ బ్రహ్మ • మగుటఁ జేసి
కాంచఁబడిన యాత్మ • కలకాల ముందును
జీవుఁ డటు తిరుగఁ బ•రావరుండు. 3౫౧

ఆ॥ వె॥ పాలలోని నీరు • పాలఁ గల్పిన నీరు
పాలలోన నుంచు • పంచదార
పాల నాశ్రయించు•భంగి భక్తవరులు
రాము నాశ్రయింతుర్ • రస రమింతుర్. 3౫౨

ఉ॥ ఇచ్చ నెఱింగి సేయఁగల • రెవ్వరు నొవ్వక యుండునట్లు! మే
ల్వచ్చినఁ జూచి యోర్చి మన•లన్ గడుఁ బ్రీతినిఁ బ్రోఁచువారు లే
రెచ్చు వ్యయంబుఁ జేసి మది • నేవ జనింపఁగ దుష్టవర్తనన్
నొచ్చుచు నొవ్వఁ జేయుదురు • నోటికివచ్చినయట్లు కూయుచున్.

తే॥ గీ॥ స్వాత్మతేజంబు వెలువడు•నంతదనుక
వట్టిమాటలఁ బ్రజ లక్ష్య•పెట్ట దనుచు
నన్ని నాళ్లకు నే మన • మెఱుఁగకునికిఁ
గాక బోధించు నిటు నేటి•కాలమునకు. 3౫౪

ఆ॥ వె॥ కడు నిరర్థకుండు • జ్ఞానహారుఁడు యోచ
నాకృతి దరిఁ జేర • నభయమిచ్చు
సిద్ధమంత్ర మను న•సినిఁ బూని వే ద్రుంప
నాత్మమయత నుంచు • మనిశ మిట్లు. 3౫౫

ఆ॥ వె॥ సర్వకాలములను ♦ సగుణనిర్గుణభేద
మునను నాత్మమయతఁ ♦ గనెద వద్ది
సర్వజంతువులకు ♦ సాయుజ్యపదవి నీ
యమితసులభమార్గ ♦ మండ్రు బుధులు. 3౫౬

తే॥ గీ॥ ధ్యానయోగసమాధుల ♦ నములుఁడై స్వ
ధర్మపరుఁడైన జీవత ♦ తా హాగించు
నంత ద్వంద్వంబులను దాఁటి ♦ యాత్మమయతఁ
జెలఁగు నెట్టిటో భక్తుండు ♦ తెలియవశమె? 3౫౭

క॥ వ్యవహారమునకుఁ గాకీ
భువి మాటలచే యథార్థ♦బోధ మలవియే?
ప్రివిమలమతి తత్త్వం బెఱుఁ
గ వలచి దరిఁజేరువాని♦కై గురుబోధల్. 3౫౮

తే॥ గీ॥ సిద్ధ మీ సర్వ మనియెడు ♦ చింతసేత
అట్లు చింతించుటయు సిద్ధ ♦ మనెడుకూత
నమ్మిన ట్లాచరించుటే! ♦ నగదె జగము
సర్వమును సిద్ధ మనఁగానె, ♦ శాంతికలిమిఁ
బెంచుచుండిన నయ్యది ♦ పెంచుచుండు
జ్ఞాన మధ్వ మగపడుదాఁ♦క నడచునెడ
నవల మార్గంబు దోఁచు గ♦మ్యంబువఱకుఁ
[illegible]మును జ్ఞాన మొండొంటిఁ♦బేర్మిఁ బెంచు

నాచరణచేత ననుభవ ♦ మనుభవమున
నాచరించుట జంటగా ♦ నగుచునుండ
రెంటిబలమున జ్ఞానంబు ♦ పంటపండు
దాన నాత్మగ మిగులు సత్యంబు బుధుఁడు. ౩౫౯

ద్విపద॥ భేదమే యున్నచో ♦ భేదమే యుండు
భేద మరయకున్న ♦ ప్రీతియే నుండు
వ్యవహారమున నెట్లు ♦ పరమార్థమందు
శివజీవభేదంబు ♦ చే నట్లు కుందు
భేదింపఁగాఁ దత్త్వ ♦ భేదంబు కలుగు
సాధింపఁగా నాన ♦ సామ్య మవ్వలను
దలవెండ్రుకల కుండుఁ ♦ దద్దయుఁ బూజ
తలవదలినవెన్కఁ ♦ దగునె యాపూజ
ఐక్యసిద్ధిని దేవు ♦ ననుభవం బుండు
నైక్యంబు లేనిచో ♦ నధముఁడై యుండు
నేదైన నెట్లున్న ♦ నీశ్వరుం డన్న
రాదు జన్మం బాత్మ ♦ రాముఁడే యెన్న. ౩౬౦

క॥ ఆనందావాప్తికిఁ గద
యేనరుఁ డే నెద్ది సేయు ♦ నిది కల్గుటకున్
జ్ఞానులకు సిద్ధమంత్రము
గాన దత్స్మరణ మేమి ♦ ఘనకార్యంబా ? ౩౬౧

తే॥ గీ॥ కర్తృకర్మక్రియలనవెలెఁ • గలుగుచుండు
ధరణి స్ఫోటంణ్ణ నొరులకుఁ • దద్దఁ దెలుప
దృష్టవాస్తవమం దది • యేది, లేని
దయ్యు లేని జీవుని బోధ • కమరుచుండు. ౩౬౨

క॥ తనరూపము తాఁ జూచుట
కును బుద్ధి జనించునట్లు • కువలయమున జీ
వునికి, భగవంతునికిఁ గ
ల్గినఁ జూచును దనదురూపు•లే తాఁ జెడకే. ౩౬౩

తే॥ గీ॥ కాన సృష్టి కనఁబడును • గాని వాస్త
వంబు గాదు తలంపున • వచ్చు పోవు
చుండు మూలంబు తానయ్యె • యుండుఁ గాన
సాక్షియై యుండు లేక ప్ర•శాంతి నుండు. ౩౬౪

ఆ॥ వె॥ బీరకాయఁ జూచి • విత్తుల సంఖ్యను
జెప్పువాని జగము • చెప్పుకొనదె
దానిలోని గుట్టు • వానికిఁ దెలియదా!
సహజమాట, యాత్మ•శక్తి కాని. ౩౬౫

ఆ॥ వె॥ తీపినీటి కిచ్చుఁ • దియ్యమామిడిచెట్టు
కాకర యిడు చేదు•కద ధరిత్రి
మనుజరూప మిచ్చు • మానిని యనుకొన్న
నీశ్వరేచ్ఛ వాని • కెఱుక కాదె. ౩౬౬

ఆ॥ వె॥ అందమైన దాని♦నట్లు చేసెను ధాత
మందగమనఁ జేసె ♦ మానిని నిటు
సద్గుణంబులందు ♦ స్వాతంత్ర్య ముండునా!
నల్ల వెండ్రుకలను ♦ దెల్లఁజేయ. ౩౬౭

సీ॥ పరమేశ్వరధ్యాన♦పారీణకత్వానఁ
బరగెడువానికే ♦ పరమపదము
తలఁచి నిమిత్తమా♦త్రంబుగా సర్వంబు
మెలఁగెడువానికే ♦ కలదు ముక్తి
సర్వంబు సిద్ధమన్ ♦ సమరసభావనఁ
జెలఁగెడువానికే ♦ చెల్లు ముక్తి
హరిభక్తి శివశక్తి ♦ గురుభక్తి శ్రీసూక్తి
కలిగినవానికే ♦ కలదు ముక్తి
దేహమాత్రావశిష్టుఁడై ♦ తిరుగువాని
నేను నా దను మాటయే ♦ లేనివానిఁ
గర్మసూత్రంబు ముక్తుని♦గా నొనర్చు
ముక్తుఁడైనట్టివానికే ♦ ముక్తి నిజము. ౩౬౮

తే॥ గీ॥ సర్వ మీశ్వరమయమమాట ♦ సత్యమాట
జగతి నెక్కడి కక్కడే ♦ సరిగ నుండు
నెంత చెట్టున కరయంగ ♦ నంతగాలి
కూర్పుభేదానఁ బూర్ణత ♦ కొఱతవడదు. ౩౬౯

క॥ అమనస్కరాజయోగము
క్రమముగ సిద్ధించె నేటి♦కాలమునకు శ్రీ
రమణునికృపఁ దత్సన్నిధి
విమలమతిన్ నిల్వఁగలుగు ♦ విజ్ఞత గలిగన్. ౩౨౦

ఆ॥ వె॥ తెలిసినంతవఱకు ♦ ధీరత నడువఁగఁ
దెలియునం డ్రఖిలము ♦ సులభశైలి
దృష్టిగోచర మగు ♦ తెఱవున నడుచుచు
వచ్చునేని చేర్చు ♦ వలయుదాని. ౩౨౧

క॥ కాలము గడుపుము శ్రీహరి
లీలల సర్వేంద్రియములు ♦ లీల సుఖింపన్
బాలురఁబోలిన సద్భ
క్తాళిన్ నెరనమ్మి జీవుఁ ♦ డామునివృత్తిన్. ౩౨౨

క॥ దేని కది సరిగ నుండును
దానికిఁ జింతించుచుండ ♦ ధైర్యము తొలఁగున్
గానన్ సర్వము బ్రహ్మము
నా నిత్యానంద మబ్బు ♦ నమ్ముము జీవా! ౩౨౩

క॥ పరమాణువు మహదాత్మయు
వరుస న్నివైన మేలు ♦ వార్తన్ శ్రీస
ద్గురుముఖమున శ్రుత్యర్థము
పరమార్థముకొఱకుఁ దెలియు♦భక్తులఁ గొలుతున్. ౩౨౪

క॥ ఇద మిత్థ మ్మనరానిది
అది యెట్లో విడుము నందు • రార్యులు భక్తిన్
మది రామపదము సతతముఁ
గుదురుగ గురుకరుణ నిల్పుఁ•కొను కోవిదునిన్. ౩౨౫

క॥ శ్రేయముఁ గోరెడు జీవుఁడు
గాయంతం త్రాయత ఇతి • గాయత్రి నాఁ
బాయక జపింపకే సదు
పాయము సరయంగ నేమి • పాపము రామా! ౩౨౬

క॥ నీతో నైక్యం బందక
చేతోమోదంబుకొఱకుఁ • జేసెడుపనియే
పాతకము పతనహేతువు
సీతాపతి! నీసపర్య•చే ముక్తిండా. ౩౨౭

తే॥ గీ॥ తెలియునందాక నితరులఁ • దీర్పరాదు
ఎఱుఁగనప్పుడు పరులను • నెన్నరాదు
తెలియు నవ్వలఁ దా నెట్లు • దిద్దుకొనెనో
యట్లె యితరులఁ గని సాక్షి • యౌను సుకృతి. ౩౨౮

ఆ॥ వె॥ ఐక్యసిద్ధియొకటఁ • డాత్మార్పణ మ్మొకటఁ
డొకటఁ డిష్టదైవ • మొనరఁ జేయ
మూఁడుమతము లగుచు • ముక్తిసోపానమ్ము
లనఁగ భక్తిరీతు • లతిశయిల్లు. ౩౨౯

క॥ సంసారివలె నటించుటఁ
గంసారిస్మరణ నాత్మ◆కైవల్యమునన్
హింసారహితపథంబున
హంసలు విహరింతుర్ శాంతు◆లై కలినైనన్. ౩౬౦

క॥ శ్రీరామ రామ రామ సు
ధారసపానంబు బ్రహ్మ◆తాదాత్మ్యం బీ
భూరిసుసాధన మనుచున్
ధీరులు నడవడియుఁ బల్కుఁ ◆ దెల్పు నిరూఢిన్. ౩౬౧

క॥ తనమనమే తనబంధం
బునకున్ మోక్షంబునకును ◆ ముఖ్యం బగు కా
రణ మని పెద్దలు తెల్పఁగ
వినియున్ ధర్మంబు తెలియ◆వే మూఢాత్మా! ౩౬౨

క॥ నమ్మింపఁగ యత్నము వ్య
ర్థ మ్మది కాలగతి నైనఁ ◆ దద్వ్యధినో ని
న్నమ్మిన నమ్మఁగఁ జెప్పుట
సుమ్మా! సఫలంబు ధర్మ◆సూక్ష్మము సుమ్మా! ౩౬౩

క॥ సతిసుతుల మనుచు నెవనిని
బ్రతుకన్ ధర్మంపురీతి ◆ బాధ్యునిఁ జేయన్
జతురులో వారికి నాతని
వ్రతమే వ్రత మంచుఁ జెప్పు◆వారలు లేరే! ౩౬౪

క॥ పైచేయి వాని కెదురై
త్రైచాయలఁ జెల్లుఁగాక! ♦ యెట్లు చెల్లునొకో
యాచించువాని కయ్యది
ఛీ ఛీ! యధికారము మఱ♦చి తిరుగ నగునా? ౩౮౫

క॥ తెలిసితిఁ దెలిసితిఁ దెలిసితిఁ
దెలియఁగ నింకొక్కఁ డిద్ది ♦ తెలుపు మనవుడున్
దెలియుట దబ్బుఱ కాదా!
తెలిసినవాఁ డాత్మమయతఁ ♦ దేజరిలుకదా! ౩౮౬

క॥ కలవేదంబులు శాస్త్రము
లిలఁ దెల్పెడు విషయ మొక్కఁ♦డే యైనన్ మూ
ఢులు తెలియుచుంద్రు గురువులఁ
బలుమఱు బాధించి క్రొత్త♦వానిన్ వలెనే. ౩౮౭

క॥ తెలిసిన సర్వము బ్రహ్మము
తెలియఁగ నిం కేది తిరిగి ♦ తెలియవలె ననన్
దెలియుట దబ్బర కావునఁ
దెలుపుదు రింకొక్కసారి ♦ తెలిపినదానిన్. ౩౮౮

క॥ తెలిసినఁ దగు నడవడియే
వెలిబుచ్చున్ దాని ♦ వేనవేలు పలికినన్
ఫల ముండునె తపియింపఁగ
వలెఁగాక గురూక్తరీతి ♦ భక్తి విరక్తిన్. ౩౮౯

తే॥ గీ॥ ఎపుడు కలుగు నాత్మేచ్ఛకు ♦ నింత యడ్డు
జీవతాలాంఛనం బది ♦ చేవఁజెఱచు
మోహమును బెంచు సంసృతి ♦ మునుఁగఁజేయు
శివుఁడు గురువుగా రక్షణ♦సేయుదనుక. ౩౯౦

తే॥ గీ॥ మును సుయోధనుచేతఁ గా♦ననమునందు
నుండఁ బంపంగఁబడుటచే ♦ నొందె దుఃఖ
మకట! ద్రౌపది కాకున్న ♦ నంద ఱొకట
నున్న వనమైన గృహమైన ♦ నొకఁడుగాదె? ౩౯౧

ఆ॥ వె॥ పంజరంబునందుఁ ♦ బక్షి సుఖంబుగ
నున్నదనుకఁ బ్రాణ ♦ ముండునట్లు
రక్కసులకు రామ♦రాజ్యంబులో జీవ
తతికిఁ బరునియందు ♦ బ్రదుకు తెఱువు. ౩౯౨

ఆ॥ వె॥ బ్రదుకు తెఱువుకొఱకు ♦ భగవంతు ధ్యానించు
బ్రదుకు తెఱువుకొఱకు ♦ భక్తిసలుపు
బ్రదుకు తెఱువుకొఱకు ♦ బలుకర్మములఁ జిక్కు
బ్రదుకు తెఱువుకొఱకు ♦ బ్రదుకుఁ జచ్చు. ౩౯౩

ఆ॥ వె॥ సత్యమునకు మించు ♦ సద్వ్రతం బిల లేదు
సత్యవర్తనంబు ♦ సార మెన్న
సత్యముగఁ జరించి ♦ సత్యంబు దర్శించి
సత్యము కృతి యగు ♦ సాధుజగతి. ౩౯౪

ఆ॥ వె॥ తన్మయుఁడు సమాధిఁ ♦ దత్త్వసంపన్నుఁడు
బాహ్యదృష్టిఁగలిగి ♦ పరిబలెనేని
పండితుండు లోక♦బాంధవుం డాప్తుండు
జగతిఁ దిరుగుచుండు ♦ శంకరుండు. ౩౯౫

తే॥ గీ॥ వట్టితలపులఁ జాలించి ♦ గట్టిదైన
యీశ్వరేచ్ఛను నెఱనమ్మి ♦ యీశ్వరార్ప
ణముగ సర్వముఁజేసి ధ♦ర్మము భజించి
పరిణానసంజ్ఞ సద్యోగంబుఁ ♦ బరిబలనిమ్ము. ౩౯౬

క॥ కింకర్తవ్య మ్మను దు
స్సంకోచముఁ దురించి శాంతి♦సౌరభ మెంచెన్
వేంకటపతి నా సుమనః
పంకజమున నిల్చి వేడ్కఁ ♦ బండెఁ దపంబున్. ౩౯౭

క॥ దినదిన మొక్కొకరీతిగ
మన మది చలియించు వట్టి♦మాటలఁ బెంచున్
ఘనయోగాలంబనమున
వనజాక్షున్ జేరి వడఁకి ♦ వడఁకి హరించున్. ౩౯౮

క॥ పరులను నెంచుట మానిన
వరమతికిన్ స్వవిషయంబు ♦ భ్రమ ముంపదు స
ద్గురు నుపదేశంబున శ్రీ
ధరుఁ డొక్కఁడు దోఁచుఁ బిదపఁ ♦ దానై పోఁచున్. ౩౯౯

తే॥ గీ॥ ద్వైత మద్వైత మొకరీతి ♦ వరలుచుండు
వినుచు వేళల నందిచ్చు ♦ వెనుకఁ బూర్ణ
భావ మద్వైతబోధంబు ♦ ద్వైతమునకు
ద్వంద్వసమితిని దాఁటించు ♦ వలను లేదు. ౪౦౦

క॥ చరమపురుషార్థ మొసఁగెడు
చరమశ్లోకార్థ మాప్త♦శరణము గనినన్
సరళంబుగఁ దెలియం దగు
నరునకు నుపదేశ మిచ్చు ♦ నారాయణుఁడే. ౪౦౧

తే॥ గీ॥ చుట్టుఁ జేర్చిన సామగ్రి ♦ గిట్ట దింక
దూరదృష్టిఁ బరాత్మను ♦ జేరవలయు
ననుచు బోధించుఁగాఁబోలు! ♦ నబ్జభవుఁడు
దృష్టిభేదంబు నలువది♦యేండ్ల కొసఁగి. ౪౦౨

క॥ యోగాభ్యాసముచేయుట
చేఁ గల్గునె ముక్తి? నిందఁ♦జేయుటె పనిగా
రాగద్వేషాదులఁ దా
నాఁగన్ లేనట్టి ధీరుఁ ♦ డా గురుఁ గొల్చున్. ౪౦౩

క॥ వేగం బాపఁగరాదఁట!
వేగమునన్ బోవరాదు ♦ వెఱ్ఱికి వశమా?
యోగియు భోగియు నొక్కఁడఁ
గాఁగలవాఁ డల్ల శివుఁడు ♦ కాఁడా! వీఁడా? ౪౦౪

ఉ॥ లోకముఁ జూడనేల మన♦లోఁగల దేవుని నాశ్రయించినన్
శోకముఁ బాయు నాక మగు ♦ శోభనలీల గృహంబు, భక్తిమై
సాఁకుదు రాత్మశాంతి నిఁకఁ ♦ జంచలవృత్తిని మాను, మాని ధై
ర్యాకర యోగసిద్ధిఁ గని♦హాయిగనుండుము మాయమాయహా.

క॥ భక్తియ సుమ్మాత్మీయత
ముక్తియ యాత్మత్వ మగు ము♦ముక్షువు రెంటన్
యుక్తుండై యాత్మన్ గురు
సూక్తిన్ దద్భక్తిసలుపు♦చున్ నడిపించున్. ౮౦౬

క॥ ఎట్టెట్టో తెలిసి తెలియక
పట్టున్ విడకుండఁ బరమ♦భక్తిఁ బ్రణవమున్
గుట్టుగ జపియించినఁ జే
పట్టున్ దను ముక్తికాంత ♦ పరమప్రీతిన్. ౮౦౭

క॥ తనయూకలి తా నెఱుఁగును
దన కెట్టులఁ దృప్తియగునొ ♦ తానె యెఱుంగున్
గని పరుల వారివలెఁ దా
దినుటయ పరధర్మ మగుట ♦ తెగులుం దెచ్చున్. ౮౦౮

ఆ॥ వె॥ అన్ని యున్నఁ దన్మ♦యత్వంబుతో నున్న
వాసుదేవ! సుకృతిఁ♦జేసి తండ్రి
తోఁచుచుండి సర్వ ♦ మూఁచుచున్న మనము
వాసుదేవ! వికృతిఁ♦జేసి తండ్రి. ౮౦౯

ఆ॥ వె॥ అనలలోచనుండు ♦ హరుఁ డని త్యజియింతురు
జ్ఞానలోచనుండు♦నా భజింతురు
హరియుఁ జక్రధారి ♦ యని వీడెదరు సుద
ర్శనధరుండునా స♦రస వసింతురు. ౪౧౦

తే॥ గీ॥ బొమ్మ, రామాయణము గాదు♦సుమ్ము, వలువ
యనుచు, నది యుపయోగించు ♦ జనునిభంగి
జగము గా దిది బ్రహ్మంబు ♦ సత్య మనుచు
భోగపదముగఁ జేయు స♦ద్యోగివరుఁడు. ౪౧౧

తే॥ గీ॥ తెలియకుండిన భేదంబు ♦ తెవులు తెచ్చుఁ
దెలిసియుండినఁ దత్త్వంబు ♦ ధీరుఁ జేయు
వలదు వలదని మఱియొక♦వస్తు వరయు
వాఁడె వలదన్న దానిని ♦ వలచి నిలుచు. ౪౧౨

తే॥ గీ॥ జగముఁ ద్యజియింపఁ గననౌను ♦ శార్ఙ్గపాణి
ననుచు వెదకుట యజ్ఞాన ♦ మట్లు గాదు
జగము గా దిది కనిపించు ♦ శార్ఙ్గపాణి
యనుచుఁ దద్బుద్ధి నిలిచిన ♦ నమరు శాంతి. ౪౧౩

తే॥ గీ॥ నామరూపాదులందు ధ్యా♦నంబు మాని
బుద్ధిమాఱిన మాఱును♦బో జగంబు
పెండ్లియగుటకుఁ బూర్వంబు ♦ భేదబుద్ధి
దోఁచు పురుషుండె మగఁడైన ♦ దొడ్డవాఁడు. ౪౧౪

తే॥ గీ॥ ఉన్నదానికి మించిన ♦ దుండఁ బోదు
బుద్ధిమాఱిన మాఱును♦బో జగంబు
బొమ్మ రామాయణము మాఱెఁ♦బో పటంబు
గాఁగ సర్వానుభూతికిఁ ♦ గల్ల కాదు. ౪౧౫

॥ రూపాదులఁ బ్రాపించెడు
పాపంబుల దొలిలనీక ♦ బహుధా భవసం
తాపముఁ బాపఁగ నాకై
యోపికఁ దత్త్వంబుఁ దెలుపు ♦ నుత్తముఁ దలఁతున్. ౪౧౬

తే॥ గీ॥ కంటిలోని కంటఁ ♦ గలియఁజూచిన శుద్ధ
జీవుఁ డాత్మతోడఁ ♦ జేరి వెలుఁగు
నతని దేహ మీశ్వ♦రాలయం బానంద
దాయకంబు ప్రణవ♦సాయకంబు. ౪౧౭

క॥ కేవలతత్త్వజ్ఞానము
కావించు సహజసమాధి ♦ కావున 'జ్ఞానా
దేవ తు కైవల్యం' బని
వేవిధముల వేదవిదులు ♦ వినిపింతురి గదా! ౪౧౮

క॥ హితదర్శనంబున సదా
గతి నిల్చెడు నుత్తములకుఁ ♦ గద శుష్కవచో
గతిఁ బరఁగెడు నీచుల మన
మతిరయమున రెంటఁ గల య♦థార్థముఁ గనుఁడీ. ౪౧౯

క॥ సత్తామాత్రం బగుట గు
రూత్తము బోధంబు భక్తు ♦ నూరక మోక్షా
యత్తుఁ జేయును వాఁ డది
చిత్తంబున నెఱిఁగి విడు న♦శేషార్థంబుల్. ౪౨౦

క॥ జీవముతో నున్నప్పుడె
వేవిధముల భంగపఱచి ♦ వేఁడుదు రక్లే
జీవత్వభ్రాంతి కలుగఁగ
వేవిధముల బోధచేసి ♦ వెఱపింత్రుగదా ! ౪౨౧

ఆ॥ వె॥ దిక్కుఁ గాంచుచుండు ♦ ధీరుండు ముక్తుండు
దిక్కుఁ గాంచఁడేని ♦ దీనుఁ డరయ
దిక్కు మ్రొక్కు లేమి ♦ ధీసాక్షి తన్మయుం
డాత్మమూర్తి దేవుఁ ♦ డందు రతని. ౪౨౨

తే॥ గీ॥ ఆత్మరూపంబు ద్రవరూప♦మై ద్రవించు
దహరమందున నిచ్చలుఁ ♦ దగిలియుండు
శుద్ధజీవుఁ డాత్మానాత్మ ♦ లుద్ధరించు
ముక్తిపర్యంత మత్యంత♦భక్తి సక్తి. ౪౨౩

ఆ॥ వె॥ తత్త్వబుద్ధిలేని ♦ ధన్యాత్ములను గటా!
కలియుగమున నేఁడు ♦ కమలభవుఁడు
నిల్పియున్నవాఁడు ♦ నేర్పుమైఁ దద్ధర్మ
మెఱిఁగి, యెఱిఁగి పరుల ♦ నెంచ నేల? ౪౨౪

ఆ॥ వె॥ సర్వకర్మములను ♦ స్వాతంత్ర్యమా లేదు
ఫలముఁ జూతమన్నఁ ♦ బరుని దండ్రి
దేనికొఱకు నరుఁడు ♦ దీనుఁడై ధీరుఁడై
పొందుఁ, బోరు నీప్ర♦పంచమందు. ౪౨౫

క॥ కావున నిత్యధ్యానము
కేవలముక్తిప్రదంబు ♦ కృతకృత్యుండౌ
జీవన్ముక్తుం డొక్కఁడు
భావంబున నిల్పు సుస్వ♦భావము గాఁగన్. ౪౨౬

క॥ ఎంచుట మానుము ద్వంద్వము
లంచితజీవాత్మయోగ ♦ మబ్బఁగ సతమున్
బెంచుచు మంత్రిధ్యానముఁ
గాంచును సర్వార్థసిద్ధి ♦ కైవల్యంబున్. ౪౨౭

ఉ॥ దానము సూతపుత్రునకు, ♦ ధర్మము ధర్మనృపాలమౌళికిన్
మానము రాజరాజునకు, ♦ మంత్రముతంత్రముకృష్ణమూర్తికిన్
గానము నారదాఖ్యునకు, ♦ జ్ఞానము నాసహదేవసూరికిన్
మౌనము యోగిచంద్రునకు, ♦ మాధవభక్తియుఁ గ్రీడి కెంతయున్
ధ్యానము గోపికాతతికి, ♦ హాస్య మదెల్లఁ దెనాలివానికిన్
గానలు తాపసావళికి, ♦ గాథలు వింతలుఁ బెద్దమాంబకున్
గోనలు దుష్టజంతులకుఁ ♦ గూరిమి పేదల, కెందు నేఁ దపః
ప్రాణముఁ దీయుటన్నయది ♦ రంభకు మేనకకున్, సదా హరీ

జ్ఞానులు కూర్చు వైఖరినిఁ♦గాంచి తదీయగతిం జరింపఁగాఁ
బూనుదు రజ్ఞులయ్యె! యటు♦పూనినవారినిఁ బోలవచ్చునే
కానఁగ వారిగాథలకుఁ ♦ గారణ మజ్ఞులు బోధచేయుటే
కానివృథాభిమానమును♦గాదదియార్షయుఁగాదు కాదుసూ
మానముఁ బూనలేమి ఖల♦మానవకోటి కభాళికిఁ బలెఁ
మానుపు మిట్టిపోకడలు ♦ మాధవ! వ్యాధు లుపాధివాసనల్
దీనులు జీవు లన్న! భవ♦తీరముఁ జేర్పఁగదన్న! యెన్న నే
మేనియుఁ బూర్ణభావమున♦నెవ్వ రొనర్తురు నీ వొకండవే. ౨౦౮

క॥ నీభక్తులు నీమూర్తియు
నీభావము నీదుశక్తి ♦ నీగాథలు మా
కౌ భుక్తిముక్తిదంబులు
శోభనశైలాధివాస! ♦ సూరిహృదీశా! ౨౦౯

సీ॥ పాఠకుం డెందేని ♦ ప్రామాణికుండైనఁ
గావ్యపఠనమందుఁ ♦ గలుగు నీతి
వారివీరినిఁబోల్చి ♦ వైఖరి నెన్నిన
మంచికృతినినైన ♦ మత్సరంబు
ప్రాప్తించుఁ 'బర్జన్య♦వ ల్లక్షణప్రవృ
త్తి' యను సూక్తిని జగ♦తి వినలేదె?
ఒకరిపాలము ముంప ♦ నొకరిపాలముఁ బెంప
వలచునె, యేటిప్ర♦వాహగరిమ

సహజకవితాప్రవాహంబు • సాధురీతి
మేలి లెంచక మించ ని•మిత్తకల్ప
నంబు కూడునె దాన దో•షంబు పెంపఁ
గూడునే యసహానమునఁ • గొఱఁతవడుట. ౪౩౦

ఆ॥ వె॥ కడుపులోని శిశువు • వెడలునపుడుగాదె
తోఁచు బరువు బాధ • తోఁచుచుండుఁ
దల్లి కట్టుగాక • తనకడుపున నున్న
యపుడు బాధకలదె? • యట్లు వినుము. ౪౩౧

ఆ॥ వె॥ సాంబుతోడఁ గలిసి • యానందమును బొందు
వేఱుగాఁగ నిలిచి • వెతలఁ గుందు
జీవుఁ డట్లుకాన • శ్రీవిద్యఁ బావనుం
డైన నాత్మలీన•మైన శుభము. ౪౩౨

తే॥ గీ॥ శుకము శాల్మలిఫలముకొ•ఱకు భజించుఁ
గప్ప మ్రింగెడుపామును • గడఁగి ముంగి
మ్రింగుఁ, జూడఁజూడంగ, న•నంగబాధఁ
జేయు నెద్దైన మానును, • సిద్ధ మవని
జంతువులతమమునకు న•నంతకామ్య
మునకు నీర్ష్యకు నాశకు • మొదలుఁ బోదియుఁ
గానరా దెందు నేమందుఁ • గర్మమందు
లోన దోషంబుఁ గల్పించి

దాని కనువగు నిం కొక్క • దౌష్ట్యమునకుఁ
బాలుపడఁజేసి మఱియొక్క • ప్రాణి రెంటిఁ
గూర్చి సంసారమునుఁ బ్రీతిఁ • బేర్చుచుండు
దైవవశమున మేధావి • ధాత యౌర!
గుణము లవ్విధిఁ గల్పించు • కోవిదుండు
తెలిసి, యింతయు సాక్షిగఁ • గలఁత లేక
చూచుచుండెడు, నజ్ఞుండొ • యూచుచుండు
మనము నెంతేని ద్వంద్వంబు • లనుభవించు
చుండు నప్పుడుఁ దనవిగా • నున్న వనుచు
నెంచఁ డెందేని తనయందు • నుంచు బ్రహ్మ
మంచుఁ గాన శాంతించి స • త్యంబు మించు
దేశికోత్తమపుత్రుండు • ధీరుఁ డొకఁడు
నీదు భక్తుండు యుక్తుండు • నీరజాక్ష!
హరి! త్వదీయసద్భక్తి మ • హాత్మ్యఁ డగుట. ౪౩౩

తే॥ గీ॥ కార్యకారణసరణి ని • ష్కారణముగ
మానవుండు తా దానినిఁ • గానఁగల్గుఁ
గూడియుండినవఱ కెట్లు • కూడు పుట్టుఁ
బెరుగుటయుఁ బుట్టుట యరయ • నరునిభ్రమయు. ౪౩౪

ఆ॥ వె॥ పురుషు నాశ్రయించుఁ • బువ్వుఁబోఁడి ప్రకృతి
పూర్ణ, చిత్రి, చల, య • పూర్వముఁ గన,
నాదిగాఁగ నునికి, • నాత్మ పుట్టకునికిఁ,
బుట్ట గిట్ట నెద్ది • వట్టిమాట. ౪౩౫

తే॥ గీ॥ గురుముఖంబున విద్దెలఁ ♦ గొన్ని చదివి
యుంట నపుడపుడు గలుగు♦చుండు బుద్ధి
ఉగ్గుతోఁ దానుఁ దలిదండ్రు ♦ లూర కెపుడుఁ
బోయు దుర్బుద్ధులను లొంగి♦పోవునపుడు
దుష్టమతి తలయెత్తు వి♦ద్యుత్తువోలె
మంచి చెడ్డగఁ జెడ్డను ♦ మంచి గాఁగ
నెంచి విశ్వంబుఁ దనను వం♦చించుకొనును
గలయఁజూచిన లోకంబు ♦ కల్లకాదె?
దాని మెప్పించుయత్నంబు ♦ దబ్బర యగుఁ
బండితమ్మన్యులకుఁగాక ♦ భక్తకోటి
కేల చర్చలు? లోకంబు ♦ లేల? చాలు
నిజసమర్థత నమ్మి యె♦న్నేని వలలఁ
బన్ని పన్నుకొనంగ శు♦భంబు భంబు. ౪౩౮

తే॥ గీ॥ సకలసత్సంప్రదాయవి♦శ్వాసభూజ
భక్తిసూన మాచార్యస♦త్సూక్తి శక్తి
సారము హృదయపీఠిని వి♦స్తారగరిమఁ
బూర్ణశాంతి ఫలంబై యె♦పుడు చ్యుత మగు
నపుడె జీవేశ్వరైక్య మ♦నర్గళముగఁ
గలుగు నైక్యంబుగాదె యా♦కాశములకు
స్థానమును గుణమొక్కఁడై ♦ జరగుకతన

నుండి లేకుండు టది భక్తి♦యుత్తమంబు
రాధసాధనసంసిద్ధా హ♦రా! రమేశ! ౪౩౭

క॥ గోపూజ విప్రపూజయు
గోపాలకుపూజయట్లు ♦ కోవిదు లెఱుఁగన్
బాపముఁ గట్టుకొనం దగుఁ
నే! పశువులఁ బాడితులను ♦ నేఁచి యెనండేన్. ౪౩౮

ఆ॥ వె॥ ఎంచి చేయఁదగిన ♦ దించుకేనియు లేమిఁ,
జింతమాని ప్రణవ♦మంత్ర మూని
తఱినిఁ దగినరీతి ♦ దఱలుచు మఱలుచు,
విష్ణుపాదమందు ♦ వేచియుందు. ౪౩౯

క॥ పలుకులు పలుకులు పడిపో,
నిలుచుట నిలుచుటయె వట్టి♦నేర్పు లవేలా?
యిలఁ గనులు గనులు గురుఁడై
కలవానిగ హరియ చేయఁ♦గలవాఁడై నన్. ౪౪౦

తే॥ గీ॥ చర్చచే జ్ఞానవహ్నిని ♦ నార్చుచుండుఁ
జర్చచే నన్నికోర్కెలు ♦ దీర్చుచుండుఁ
జర్చచేఁ బాపసంతతిఁ ♦ గూర్చుచుండుఁ
జర్చవిడిన బుధుఁడు నెఱ♦వేర్చుచుండు
నుచితభంగిని దత్త్వ♦యోగమునను
సర్వవిధముల సర్వంబు ♦ సర్వులకును

నతనిదర్శనమాత్రాన • నడఁగు నఘము
వానిస్పర్శనమాత్రాన • వాడు భవము
అతనియాశీస్సుమాత్రాన • నతిశయిల్లు
నిత్యకళ్యాణజనకశాం•తిస్వ మదిర. ౨౨౧

ఆ॥ వె॥ ధర్మవృత్తి భక్తి • ధైర్యంబు సత్యంబు
దహరమందు సతముఁ • దగులుకొంట
సమరసంబు సాధు•సన్నిధి నిశ్చింత
తత్త్వ ముండెనేని • తపము పండు. ౨౨౨

క॥ ఒడ లెఱుఁగక క్రీడించుచుఁ
బడలిన విబుధుండు శిశువు•వలె సహజముగా,
వడి చెడఁ దడఁబడ కంబన్
గడుఁగొల్చుచు నాత్మశాంతిఁ • గడతేఱుఁగదా! ౨౨౩

ఆ॥ వె॥ ప్రణవ మీశ్వరుండు • ప్రారబ్ధమే ధర్మ
మగుట రెండు రెంటి • నంటియుండ
జీవత విడునంత • దేవుండు భాసిల్లు
స్వస్వరూపయోగ•శక్తి ముక్తి. ౨౨౪

క॥ సంసారద్రుమబీజము
కంసారిన్ మదినిఁ జేర్చి • కలకాలము స
చ్ఛంసనమున్ గాంచిన వి
ద్వాంసుల సద్భక్తిఁ గొల్చి • తత్త్వ మరసితిన్. ౨౨౫

క॥ తెలియుట తెలియకపోవుట
తెలియం దెలిపెద నికెద్ది ♦ ధీరుండను నే
వలనన్ జప మాత్మ్ముంగా
దెలియన్ దా ధర్మబుద్ధి ♦ తెలియదు తానై. ౪౪౬

క॥ పరులను దమకొఱ కట్టులఁ
బరులకునై తమ్ముఁబట్టి ♦ బాధింపఁగలా
రురుయత్నంబున నరు లీ
పరమరహస్యంబుఁ దెలిసి ♦ పలికెద వేలా? ౪౪౭

క॥ మాయగఁ బ్రకృతిగ మనముగ
జాయగ వాక్కుగ సుషుమ్న ♦ చాడ్పున సుకృతీ
న్యాయమ్ముగ మాత్రాకృతి
నే యుంటివి పొగడనేర్తు ♦ నే నిన్ను శివా! ౪౪౮

క॥ తనుఁ దా వీడిన జీవుని
గని తారక మొసఁగి ప్రీతిఁ ♦ గాచెద వని నే
వినియున్న దాని నిప్పుడు
గనుఁగొంటిన్ జ్ఞానముద్ర ♦ కైవల్యంబున్. ౪౪౯

ఆ॥ వె॥ ఆపరాశక్తి శివునికే ♦ నలవికాదు
కర్మమును గర్మసాక్షియేఁ ♦ గడవలేఁడు
స్వల్పబుద్ధినిఁ బుట్టు సం ♦ కల్పవితతి
దేని నెపు డెట్లు గడవంగఁ ♦ బూను నెవఁడు? ౪౫౦

ఆ॥ వె॥ వస్తుదృష్టిలేని • పరమార్థ మది సున్న
వస్తుదృష్టి యున్న • వాంఛ సున్న
వస్తుదృష్టిచేత • వర్థిల్లు నాత్మాభి
ముఖుఁడు తానె యాత్మ•ముగ ధరిత్రి. ౪౫౧

ఆ॥ వె॥ తత్త్వదర్శనంబు • సత్త్వసమగ్రంబు
సమరసంబు సాధు•సమ్మతంబు
జగతిఁ గల విోకండు • సమరసాభాసంబు
నన్నియన్నిటికిని • నగుట తగునె? ౪౫౨

ఆ॥ వె॥ తత్త్వబుద్ధి సర్వ•తంత్రంబులందునఁ
గర్మ మాఁగ శాంతి • కలిమి బలిమి
వాంఛ సంతతభగ•వద్భాగవతసేవ
* నూదుచుండు ప్రణవ • మూర్ధ్వగతికి. ౪౫౩

ఆ॥ వె॥ తా నహంకరించి • తనయునివలెఁ బెంచి
తత్త్వము వినిపించి • ధర్మ మెంచి
కంట నీరునించి • గారవించిన మంచి
సేత తరమె ధాత•వ్రాఁతలేమి. ౪౫౪

గీ॥ చూచినంతనె ధన్యాత్ముఁ • జోద్యముగను
శాంతిమూర్తిభవించె నక్ • భ్రాంతిఁ గలుగు
నితరభ్రాంతులఁ దొలఁగించు • నిట్టి భ్రాంతి
భ్రాంతియేగాదు సంపూర్ణ•శాంతిసుమ్మ! ౪౫౫

* ఇక్కడఁ గలిగి యనునది యధ్యాహారము.

క॥ అనుబంధచతుష్టయము గ
మనించిన విరాగి ముక్తి ♦ మాధవుభక్తిన్
గనియెడునఁట! సౌకర్యము
పనివడి నిజధర్మమునకు ♦ బయలుపడెడుచోన్. ౪౫౬

ఆ॥ వె॥ ఎట్లు చేయ నేమి ♦ హితుఁడైన యప్పుడు
ఎట్లు చేయనే మ♦హితుఁడయినఁ
జేత లేమి సేయుఁ ♦ బూతలు రోఁతలౌ
సత్యవర్తనంబు ♦ సమ్మతంబు. ౪౫౭

క॥ హెచ్చుగ నొక్కఁడె బ్రహ్మం
బచ్చంబుగ వెల్గు నెప్పు ♦ డందురు జీవుం
డెచ్చట గనరాఁ డందురు
చచ్చిన యటు లుండ నే మ♦సాధ్య మతనికిన్? ౪౫౮

ఆ॥ వె॥ వట్టివేష మంచు ♦ గట్టిగాఁ దెలిసినఁ
బట్టుదలలు తలలఁ ♦ బుట్టఁబోవు
పట్టుదలలు మానఁ ♦ బుట్టవు కోర్కెలు
కోర్కెలేనివాఁడు ♦ కోవిదుండు. ౪౫౯

తే॥ గీ॥ ఎంతదాఁక నహంకృతి ♦ యేఁచు జనులఁ
దన్మయత్వాన నందాఁకఁ ♦ దగులకుండ్రు
దాన దోషంబు వాటిల్లు ♦ ధర్మవృత్తి
నుండువారె జీవన్ముక్తు ♦ లండ్రు బుధులు. ౪౬౦

తే॥ గీ॥ లేని యహమను పశువును • లేనియట్లు
లున్న యహమను బ్రహ్మంబు • నున్నయట్లు
చేసి యుభయథా సంపూర్ణుఁ•డై సుఖింప
నిత్యమగును జీవన్ముక్తి • సత్యమగును. ౨౬౧

తే॥ గీ॥ ప్రశ్నభాగంబు విడువురా • పాపి! యింక
ధర్మమార్గాన నడువురా • ధైర్యశాలి!
శాంతి సమకూరు సర్వంబు • సఫలమగును
నిత్యమగును జీవన్ముక్తి • సత్యమగును. ౨౬౨

ఆ॥ వె॥ అర్చనంబుకన్న • నర్పణం బది లెస్స
దానికన్న లెస్స • తత్త్వబుద్ధి
కలిగి నైక్యసిద్ధి • కలిగి కర్తవ్యంబు
కరణ మట్లు లేక • కలిగి యునికి. ౨౬౩

క॥ ప్రణవము జపియించుచు భవ
మును దాటంగోరి నీదుమూర్తి బుధుఁడు తా
ల్చును దనువే తత్త్వం బని
యనిమెద రాతండు నీవ • యనియుఁ నృహరీ! ౨౬౪

తే॥ గీ॥ ఈశ్వరానుగ్రహంబున • నేపుమీఱఁ
బరమగురుసేవ విజ్ఞాన•బలము గలిగి
భక్తి నావగఁజేసి తా • భవమహాబ్ధి
దాఁటు దాఁటించు దాసుల • ధన్యతముఁడు. ౨౬౫

తే॥ గీ॥ ధర్మమే యవతారంబు • దాల్చినట్లు
తనరు శ్రీగురుస్వామి ముం•దరను నిల్పు
కొని తదీయశైలిని భజిం•పు నిరతంబు
స్వస్వరూపానుసంధాన•సరణి యిద్ది. ౪౬౬

ఆ॥ వె॥ యుక్తిమీఁద యుక్తి • నూహింపుచున్నచో
ముక్తి వచ్చు నొక్కొ? • మోహ మెచ్చు
నిలిచి యొకట నెట్లొ • నెఱనమ్మి గురుసూక్తి
నభ్యసింప నాత్మ•యై తనర్చు. ౪౬౭

తే॥ గీ॥ తత్పరత్వంబునను మించుఁ • దన్మయుండు
భక్తశేఖరుఁ డెల్లనఁ • బావనుండు
వానిచర్యలఁ జర్చింప•వశమె మనకుఁ
గేవలము మానుషాకృతిఁ • గేవలుండు. ౪౬౮

వసంతర్తువు.

క॥ ప్రాక్తనవాసనలన్ గురు
శక్తిన్ బోఁదోలి నూత్న•సామగ్రిసం
యుక్తుల భోగాసక్తుల
ముక్తులఁ జేయు ఋతురాట్టు • బుధులు నుతింపన్. ౪౬౯

గ్రీష్మము.

క॥ భోగికుల మతులగతి సం
భోగంబుల మున్ని లేవఁ•బోలునె యని యు
ద్యోగంబున భీష్మంబుగ
రేఁగున్ గ్రీష్మంబు తెలియ•రే భువి రసికుల్. ౪౭౦

వర్షాకాలము

క॥ బాగొనరించుచుఁ బిల్లల,
రేఁగిన కోప మవలఁ దమ•రె యడఁపరె, గురుల్!
రేఁగుటఁ గాలము తానై
యాఁగదె వర్షింపసాఁగి • యధికప్రీతిన్. ౪౭౧

క॥ గురుబోధామృతవర్షము
నరునకుఁ దనలోని వాస•నాబీజంబుల్
స్ఫురియింపఁజేయు చాడ్పున,
ధరఁగల యోషధుల వాన•తరి ప్రకటించున్. ౪౭౨

శరత్తు

క॥ ఆకాశము సహృదయహృద
యాకాశము మబ్బుపోక • హరిపదతీర్థం
బేకడఁ జూడ నగస్త్యుని
రాక శివార్చనమునకు శ•రన్నిశలందున్. ౪౭౩

హేమంతము

క॥ కామంబున సమకూర్చిన
సామగ్రికి వడఁకి విడువఁ•జను యోగుల నీ
హేమంతము వడఁకించుచు
రామాశ్రియ మబ్బఁ జేయు•రా, గురునిక్రియన్. ౪౭౪

శిశిరము

క॥ తనవన్ని విడిచి యాత్మఁగ
నునికిం గల యతినిఁ బోలి ♦ యుర్వీరుహముల్
గనఁ దమతమవన్నియు రా
ల్చును శిశిరంబున వసంత♦లోలత్వమునన్. ౪౭౫

సూర్యోదయము

క॥ పంకంబునఁ బుట్టితి నని
జంకెడు పద్మినికి ముక్తి ♦ సమకూర్పంగా
శంకరసహస్రకరుఁడై
పొంకంబున మిత్రమూర్తి ♦ పొడసూపుఁగదా! ౪౭౬

క॥ వైవిధములఁ దలసూపెడు
జీవులతమమున్ హరించి ♦ సిద్ధులఁ జేయన్
గావలయు వేయిచేతుల
తో వచ్చెదు నిత్య మీవు ♦ తోయజమిత్రా! ౪౭౭

సూర్యాస్తమయము

క॥ నిజతేజోమహిమం బది
సుజనులు ప్రార్థింపఁగఁ బొడ♦సూపుచు నది కాన్
ఋజుగతి దివ్యసమాధిన్
భజియింపఁగ హంస కస్త♦మయ మందు రిలన్. ౪౭౮

చంద్రోదయము

క॥ అమృతాబ్ధిని శయనించును
గమలాపతి యోగనిద్రఁ ◆ గమలజుఁ డతఁడై,
సుమి! సృష్టించు నను జగము
తమి నగు ప్రకృతిముఖ శశి చం◆దలఁ దలసూపున్. ౪౭౯

చంద్రాస్తమయము

క॥ ఆనందమయుఁడు ద్విజుఁ డగుఁ
గానక హర్షంబుఁ గొల్పి ◆ కడతేఱఁగ వి
జ్ఞానప్రకాశకు హరినిఁ
దా నై జంతులకుఁ జూపు◆తఱిఁ బూర్ణుండౌ. ౪౮౦

ఆ॥ వె॥ కంబమందు హరినిఁ ◆ గనియెఁ బ్రహ్లాదుండు,
తనకు నెదుట నిలువఁ ◆ గనఁడు తండ్రి
ఈశ్వరేచ్ఛవలన నే◆ద్దేని సిద్ధించు
నాత్మయందు నాత్మఁ ◆ జూడుచుంట. ౪౮౧

ఆ॥ వె॥ పురుషుఁ డెవఁడు పరమ◆పురుషుండు విష్ణుండు,
దక్క? జీవుఁ డనఁగ ◆ దబ్బరసుమి!
యూరకున్నఁ దత్త్వ ముత్త◆మోత్తమముగా,
వెలయుచుండు నాత్మఁ ◆ గలియుచుండు. ౪౮౨

ఆ॥ వె॥ ఊరకుండి యుండి ♦ యూహించి చెడకుండ,
నుండి ధీప్రకాశ♦కుండు హరిగ,
నాత్మఁ దెలిసి భక్తి ♦ నాత్మార్పణము చేసి
స్వస్వరూపమందు ♦ స్వామిఁ గఁదు. ౪౮౩

ఆ॥ వె॥ చింతమాని పరమ♦శాంతిఁ బూనిన వాఁడు,
వాడు భవము, భవుఁడు ♦ వాఁడు ధ్రువము
ఆత్మమయిన కాత్మ ♦ కంతరంబే లేమి,
భక్తి యిట్టి దనుచుఁ ♦ బలుకఁగలమె? ౪౮౪

ఆ॥ వె॥ తెలియునంతవఱకుఁ ♦ గలదు యుక్తియు సూక్తి
తెలివి లేనియపుడు ♦ తెల్లమొగము
తెలివి పూర్ణమైన ♦ దేదీప్యమానమై
యాత్మమయత భక్తి♦యరా శుభంబు. ౪౮౫

తే॥ గీ॥ ద్వంద్వములకెల్ల నాత్మ యా♦ధారమగుట
నాత్మ సర్వత్ర నిత్యమై ♦ యలరుచుంట
గురుని కృపచేత నంతర్ము♦ఖుండెయైన
శిష్యునకు సర్వసంకల్ప♦సిద్ధిసుమ్ము! ౪౮౬

తే॥ గీ॥ అన్నిరూపంబులును స్వర్ణ♦మందుఁ బోలె
నన్నిశక్తులు నన్నింట ♦ నణఁగి యుండు,
స్వేచ్ఛఁ గృతి బయలుపరుప ♦ నెద్దియేని,
లుగు డాఁచిన డాఁగును ♦ గలనిజంబ

దిట్టు లుండంగ నెట్లైన ♦ నెన్న నేల?
కృతివిలాసంబుఁ గాంచి సు♦కృతివి కమ్ము,
జీవుఁడా! చింతమానిన ♦ శేషభూష
ణుండె స్వపదంబుఁ దా నిచ్చు ♦ నందు శ్రాంతిఁ,
గాన జీవయాత్ర నడుపు ♦ కాలమందుఁ
బట్టుదల మాని తగురీతి ♦ భ్రాంతి లేమి,
నుత్త సంసార మెట్టులో ♦ నుత్తముండు,
చేయు నూరక యాత్మసం♦సిద్ధి కొఱకు,
సహజముగ నద్దియే సుమ్ము ♦ సమరసంబు,
సహజ సమరసమూర్తి ప్ర♦శస్తకీర్తి. ౪౮౭

క॥ చల్లని వర్షపుధారలు,
చిల్లరవాగులుగఁ గూడి ♦ చిత్రగతి నెటో,
పల్లముఁ జేరియు నదులై
యల్లల్లనఁ జేరుచుండు ♦ నంబుధి నంబా! ౪౮౮

క॥ పిల్లని నడనడియటులే
కల్లయయిన సత్యమైనఁ ♦ గలుషంబైనన్
జల్లని నీకృపధారల
నెల్లప్పుడు నీపదంబు♦లే గుఱిఁగాంచున్. ౪౮౯

క॥ గురుపుత్రుఁడు వరభక్తిన్
గురుపరివాహములు జలధిఁ • గూడెడు భంగిన్
బరమర్థించును నిన్నే
బరమానందలహరీవి•భవకాముండై. ౪౯౦

క॥ ఆర్తిన్ హరియింపఁగ నీ
మూర్తిన్ దర్శింప ధర్మ•మూర్తి ధరింపన్
గర్తవ్య మరయ సద్గురు
మూర్తిన్ బోలుటయె మూఁడు•మూర్తుల రంగా! ౪౯౧

తే॥ గీ॥ తప్పులను దిద్దుకొనుచుంట•తప్ప వేఱు
పనికిఁ బూనమిఁ గాబోలుఁ! • బరమపురుష!
నిలిచిపోయెను మనసు, సం•దేహ మేల?
సచ్చిదానందమయము వి•శ్వమ్ము సుమ్ము! ౪౯౨

క॥ నీదిక్కొ గురుపుత్రుం
డే దృక్కొ, వాఁడ యెఱుఁగు • నెల్లజగములన్
దాదాత్మ్యబుద్ధి దనయెడ
నే దర్పణమందుఁబోలె • నెపుడు మురారీ! ౪౯౩

క॥ దృక్కన్నను నహ మన్నను
నొక్కఁడు గావునను నందు • నున్నది సర్వం
బిక్కడ నక్కడ వెదుకఁగ
నక్కఱయే లేదు రామ! • యది నీవె సుమా! ౪౯౪

క॥ నీపాలనమునఁ బెఱుఁగుట
నేపనియున్ మాకు నేల? ♦ హిత మెట్లో యట్లే
నీపరిజనులన్ నడిపించెదు
శ్రీపతి! సుమనోగతీవ♦శీకృతనృపతీ! ౪౯౫

క॥ ఈపగిదియె యం చెవ్వం
డోపును స్థిరపఱుపఁ ♦ దనదు నుద్యోగంబున్
నాపరితినలత్తో నే మిఁక
నీపుత్రికనైన కతన ♦ నీనడకసుమీ! ౪౯౬

ఉ॥ మాకిఁక నిన్నుఁగొల్వవలె♦మాగురుసూక్తిభజింపఁగావలెన్
లోకము వీడఁగావలెను ♦ నూర్ల యుగంబులకేఁ దపంబుచే
నీకరణిన్ సదా నిలచి ♦ నిశ్చలవృత్తిని నీవ కావలెన్
లోకహితైకరక్షణవి♦లోలమతీ, సుగతీ, రమాపతీ! ౪౯౭

—♦ చంపకమాలిక ♦—

దయయునుసత్యశౌచములు ♦ దాంతియుశాంతియుదానధర్మము
ల్జయము ప్రభుత్వముం ధనము ♦ శాశ్వతకీర్తియుఁ దత్త్వబోధము
న్భయమునఁ గోరు దీనుఁడు భ♦వత్పదభక్తివిహీనుఁడే కదా!
నయముగ స్వాత్మ ని న్మరుఁగ ♦ నమ్మిక నర్పణసేయువానికి
వ్వియగు స్వధర్మముల్ నిజము ♦ వేంకటనాయకభక్తుఁడీశుఁడౌ
నయుతయుగంబులేనోరుల ♦ నాడుచుఁబ్రొద్దులుపుచ్చుచుంటవే
నయరహితుల్ గనం గలరె ♦ నాశవివర్జిత! నిత్యశోభనం

బయయొ! వృథాభిమానమున♦నార్తిహరించు నెవు క్షమించునే!
వ్యయమొనరింపఁగాఁదగునె♦యాయువు చంచల మద్ది శ్రీహరీ!
రయమున దేశికోక్తవిధి ♦ బ్రాహ్మణవృత్తిని మాకు నిత్యత
న్మయత ననుగ్రహింపుము ర♦మాపతి ! సద్గతి ! రామభూపతీ !

క॥ ఎంతటివైక్యంబో శ్రీ
కాంతా ! మన కిరువురకును ♦ గనుఁగొంటిఁగదా !
యంతయు నీ వని తెలిసిన
యంతన్ సంసృతి దొలంగు ♦ నది యొక్కటనే. ౧౯౯

తే॥ గీ॥ మలినజీవుండు తొలఁగెను ♦ మానముద్రిఁ
దాల్చి శుద్ధజీవుండు తాఁ ♦ దపము సేయు
చున్నవాఁ డిందు సద్భక్తిఁ ♦ బన్నగపతి
నగపతీ! భవదిచ్ఛ నే♦నడువ నడుప
సాక్షివై నిల్చి పొల్చు మో♦క్షాధికారి. ౨౦౦

క॥ నమ్మచు గురువరుపదముల
నో మ్మను సన్మంత్రనియతి ♦ నుత్సాహమునన్
నెమ్మది ని న్నిభక్తా
ఘుమ్మం భజియింపనిమ్ము ♦ కరుణ మురారీ! ౨౦౧

క॥ తనుఁ దాను విడిచియైనన్
ఘనుఁ డెట్లో నిన్నుఁ జేరుఁ♦గద భళిరే! క
న్గొనఁ దన్మార్గముఁ బొంధుఁడు
విను నేతయు నీవ యెవరి♦ వేఁడఁగ నేలా ? ౨౦౨

క॥ వ్యతిరేకవ్యక్తులతోఁ
నతితీవ్రం బైన గతిని ♦ నాఁడెడుదో నీ
చతురత భ్రమపడు జీవుల
నతులిత గురుకృపను దె♦లుపుచూ హరి! నీవే. ౫౦౩

తే॥ గీ॥ అచ్యుతుఁడు మిత్రుఁ డత్యంత ♦ మలరఁజేయఁ
బరమభద్రంబు నీ పాద♦పంకజంబు
భవదవాగ్నిని జఠరాగ్నిఁ ♦ బాపుచుండు
నద్దిరా మాకు నద్దిర ♦ యాప్తభూష! ౫౦౪

క॥ ప్రకృతంబు ననుసరింపుచు
వికృతిం బొందక స్వధర్మ♦విహితము లోకో
పకృతి నొనరించు భక్తుఁడు
సుకృతిగదా! నీవు కోరు♦చొప్పున మెలఁగన్.

శా॥ నానాచిత్రవిచిత్రకల్పనలచే ♦ నష్టాత్ములైనన్ భవ
ధ్ధ్యానాసక్తుల ముక్తులం బొనరుపన్ ♦ ధర్మార్థ మెప్పట్టునన్
నానామూర్తులు దాల్చుచుంటయది నీ♦నైజంబునావిందు వి
జ్ఞానాంభోనిధి! నీదు సన్నిధిని వే ♦ కల్పింపురా శ్రీధరా!

శా॥ నీతో నైక్యము కల్గు భక్తులకుసం♦దేహంబులున్ దేహము
ల్చేతోవీధినిఁ గానరావుకద! త♦ల్లీ ముక్తు లవ్వారికిన్
నీతుల్ ఖ్యాతులురోతపూతలగుట♦న్నిర్నిద్రమానోద్భవ
త్స్వాతంత్ర్యంబునఁ గ్రీడ సల్పుదురు వి♦శ్వశ్రేయము
జ్జేయుచున్. ౫౦౭

క॥ భక్తులకుఁ బుట్టు గ్రంథము
రిక్తుల కెవ్విధినిఁ దెలియు • లేవగలుగ శు
ష్కోక్తుల ముక్తిం గను నా
సక్తిగ విడువంగ భక్తి•శక్తియుఁ బోడమున్. ౫౦౮

శ్లో॥ అమృతానందనాథాయ, నాథాయ దృఢచేతసామ్
చేతఃప్రీతిప్రదానాయ, జ్ఞానాయ మహసే నమః.

గద్యము.

ఇది శ్రీమదమృతానందనాథ గురునాథ బోధ
సుధాబ్ధికన్యాధవ పదాబ్జసేవాలబ్ధ మనీషాజని
తోభయభాషా కవితాభూషాలంకృత
విద్వత్కవితిలకాయమాన
కనకకవితావిశారదావిర్భా
తానందసారాఖ్యతత్త్వప్ర
తిపాదకమహాకావ్యంబు
సర్వంబు నేకాశ్వాసము
సంపూర్ణము.

శ్రీరామ

పద్యానుక్రమణిక.

తప్పొప్పుల పట్టిక.

పద్యసంఖ్య.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
4	2	వెలియఁ మెట్టువెట్లొ	దేలియమి నెట్లెట్లొ
6	1	తనకొడుకు సహాయమును జేయ నేరడు	తనకు నొకఁడుసాయమును జేయ నేరఁడు
15	2	శాంతి యది కల్గుఁ జుమ్మీ నిశ్చింతనిలువ	శాంతియదిగల్గు నిల్వ నిశ్చింతముగను
29	6	హేయఁపు	హేయపు
39	3	ముంచంగ	ముంపంగ
44	2	శాంతిదమన్	శాంతిరమణ్
49	2	జేయొనర్త్రు	జేయటందుని
68	4	యేపరిమాణ	యొక డెమాన
72	1	బాగుపడనివారి పట్టిప్రాకాడిన	పట్టి పారికులాడ బాగుపడనివారి
74	2	ఏలజన	ఏలచన
74	4	సూచింపుచున్	సూచించుచున్
75	2-3	కన్ జీకట్లం	కన్ జీకట్లుం
78	4	కరుణయె	కరుణమె
79	1	కరుణయు	కరుణము
81	1	గరుణరసమగు	గరుణను రసము
92	4	బీజ మీభ వనగ	బీజమీ భవనగ
102	2	నడిపెదనుచున్	నడిపెద మనుచున్
102	3	తిరుగుట	తిరుగుటె
103	4	బాధింపం	బాధింపన్
104	4	యందున	యందున్
110	4	ములకున్	ములగున్

పద్యసంఖ్య.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
144	4	వలెసుమ్మ	వలెఁజుమ్మ
185	4	లేశంబే లేకయున్న వే ముక్తుండౌ	లేశము లేకున్నచో లలిన్ ముక్తుండౌ
188	4	శివ! పోవు	శివపోవు
198	3	వైచుము	వైచిన
220	1	అఁబ్రోరెచెడువా	అనుబ్రోచువాఁడా
220	2	డిందిర	యిందిర
254	2	నిఁగలుగునన్	ఁగలుగుననన్
261	4	మనము	మనము,
264	3	యాట్లే	యాట్లేఁ
292	4	చేంతయు	చెంతయు
299	7	డేగాని	డొఁగాని
310	2	ఢుండుక్రీ	ఢుండుఁగ్రి
329	4	యతిపోరు	నతిపోరు
336	4	యునికిఁబరమ	యునికిపరమ
356	4	యమిత	నమిత
381	4	ధీరులు	ధీరుల
382	2_3	ముఖ్యంబగు కారణమనిపె	భువిఁగారణమంచనిమునుబె
392	4	తెఱువు	ఁదెరువు
394	4	జగతి	నిలను
421	3	భ్రాంతి	శంక
423	2	యుందు	యుండు
428	8	యది	నది
428	11	మజ్ఞాలు	మజ్ఞాల
472	4	తరి	తఱి
498	4	స్మరుఁగ	స్మరగ
గద్య	2	లబ్ధి	లబ్ధ

శ్రీతిరుమల శ్రీనివాస త్రిలింగ మహావిద్యాపీఠము.

విద్యాశాఖ

"కవితిలక గ్రంథమాల"

శ్రీమతి కవితిలక, కవితావిశారద కంచనపల్లి కనకాంబగారి

గ్రంథములు

పండితాభిప్రాయములు.

1926 సం॥ము ఫిబ్రివరి 8 వ తేదీ చెన్నపురి సభ.

అధ్యక్షులగు కింకవీంద్రఘటాపంచానన శతావధాని

చెళ్లపిళ్ల వేంకటశాస్త్రిగారి యుపన్యాసమునుండి

"ఈ జీవయాత్ర" పుస్తక మిటీవలనే చూచి యందుపై నాకుఁ దోఁచిన భావమును వ్రాసితిని. మే మభ్యసించిన విద్య వేఱు. ఈయమ్మ విద్య వేఱు. ఈయమకుఁ బాల్యమందే వైరాగ్యము కలిగినది.

ఈమె తత్త్వవిషయము వ్రాసినది. మఱియు నీమె యనుభవముచే నంతయు సంగ్రహించినది. ఇందు మాకే కొన్ని భాగము లన్వయించుట లేదు.

ఎట్టివారి కవిత్వమందైనను బ్రమాదము లుండవచ్చును. కాళిదాసుని కవిత్త్వమునందును గొన్ని ప్రమాదము లున్నవి. "ఒకని కవిత్వమందెనయు నొప్పులు తప్పులు ..."— అని ప్రతిన పట్టిన ప్రాచీన కవిశ్రేష్ఠులలో నొకఁడగు తెనాలి రామకృష్ణుని కవిత్వమందును వెదకిచూచినఁ దప్పులు లేక పో లేదు. కావునఁ దప్పులు లేని వా రుంట యరుదు.

అట్లే యీగ్రంథమునం దొకచోట నొక శ్లోకములో "నః పాతు" అని ప్రయోగింపఁబడినది. ఇది సామాన్యముగఁ గోచరించు తప్పు కాదు. ఈమాత్రము దోషము దోషము కాదు.

ఇకఁ దెల్గులో నెట్టి దోషమును గానిపించదు—ఈ మాట యావజ్జీవము సమర్థింపఁగలను.

"కం॥ ఓమ్మన నాత్మార్పణమగు" అనుపద్యమున "అవ" యను ధాతువునుండి ఓమ్మను రూపము వచ్చిన దని కవయిత్రి వ్రాసిన సందర్భమున నామె సంస్కృతభాషాజ్ఞానము మిక్కిలి కొనియాడఁదగినది.

స్త్రీ ఇట్టి ప్రౌఢగ్రంథమురచించుట నిజముగఁ బ్రశంసార్హము.

బ్రహ్మశ్రీ కవిసార్వభౌమ
శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారి యుపన్యాసమునుండి

కనకమ్మగారి కవిత్వమునం దెట్టి దోషము లేదు. ధార యనర్గళము. స్త్రీలు కవిత్వము చెప్పఁజాల రను వాదము తప్పు. బ్రాహ్మణులుతప్ప తక్కినవారు కవిత్వమును వ్రాయ లేరని కొందఱు తలఁచెడివారు. కాని రామరాజభూషణుని కవిత్వము జగన్నుతిఁ బడసియుండలేదా? కవిత్వమునకుఁ గులముగాని, స్త్రీపురుషభేదములుగాని లేవు. నేటికాలమున షుమారు 200 మంది స్త్రీలు కవిత్వమును జెప్పగలవా రున్నారు.

ఇతర కవయిత్రుల కవిత్వమునకుఁ గనకాంబగారికవిత్వమునకు భేదము కలదు. వేదాంతప్రసక్తి ఛందోబద్ధముగఁ సరసమైన పద్యముల నిమిడ్చి వ్రాయుట యెంతో కష్టము. అయిన నట్టిదోషము లేశముం దగులనీయక చదువునపుడు భాగవతమా, సీతారామాంజనేయమా యని మనసునకు స్ఫురింపఁ జేయునట్లు వ్రాసిన కనకమ్మగారి సామర్థ్యము స్తుతిపాత్రము.

శ్రీమతి కాంచనపల్లి కనకాంబగారికి

'కవితిలక' బిరుదప్రదానము

[శతావధాని వేంకటశాస్త్రి కృతము]

మ॥ జననంబందితి సత్కులీనకులమునన్ సత్సేవఁ గావించి పెం
చినకైతన్ బరమాత్మసాత్కృతిగ వాసిన్ సర్వ మర్పించి స
జ్జనమాన్యత్వముఁగాంచి శాశ్వతయశస్సంతానమార్జించితో
కనకాంబా ! సతులందు నీ కుపమ లోకంబందు లే దెందు నేన్.

శా॥ కాశీనాథునివంశదీపకుఁ డనంగా నెందుఁ బెంపొందు నా
గేశుం డేనును శ్రీపదాన్వయుఁడు శ్రీకృష్ణుండు లోనౌ సుధీ
వైశంపాయనులట్లు నీదుకవితన్ వర్ణించునాఁ డిచ్చు నా
యాశీర్వాదముచాలదే సుకృతిబ్రహ్మానందమున్ జెందఁగన్.

క॥ ఉవిదకుఁ దిలకముకన్నన్
బ్రవిమలభూషణము లేదు ప్రారబ్ధమునన్
దవుల దది నీకుఁ బోసీ !
"కవితిలకమ" వైతి వాత్మకళ్యాణముగన్.

కవిసార్వభౌమ

శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు ఉపపాదించిన తీర్మానము.

"కవితిలక బిరుదప్రదానము"

"సమస్త మనుష్యలోకమునకును దరణోపాయ గ్రంథములలో నుత్తమోత్తమమయిన "జీవయాత్ర" యను గ్రంథ రాజమును రచించి జగదుపకారము గావించిన కాంచనపల్లి కనకాంబగారికి చెన్నపుర్యాంధ్రసభవారి యాదరణమున సౌందర్యభవనమున శతావధాని చెళ్లపిళ్ల వేంకట శాస్త్రిగారు యాధిపత్యమున జరిగిన మహాసభలో పౌరజన పక్షమున 'కవితిలక' మను బిరుదొసంగి సభవారు వారి కృతజ్ఞతను వెల్లడించుచున్నారు."

కవిసార్వభౌములవా రుపపాదించిన తీర్మానమును సభవా రంద రామోదించిరి.

జీవయాత్రా గ్రంథ ప్రశంస.

చెన్నపురి క్రైస్తవ కళాశాలలో
నాంధ్ర ప్రముఖుల యుపన్యాసములు.
ఆంధ్రపత్రిక 1926 సం॥ ఫిబ్రవరి 9 తేదీ.
(కవిసార్వభౌముని యుపన్యాసము నుండి)

గీతాశాస్త్రము, సీతారామాంజనేయము తరువాత జీవయాత్ర పఠనీయ మని నుడివితిని. అట్టి పాండిత్యము నట్టిబోధనాశక్తి యీ కవయిత్రికిఁ గలదా యని పలువురు సంశయింపవచ్చును. ఆమె కవితాసామర్థ్యము పాండిత్యము మున్నగు విషయములు మొన్న సౌందర్య మహాలులో జరిగిన సభలో నిర్ణయింప బడినవి. నేను శ్రీమతి కాంచనపల్లి కనకాంబగారి యింటికి వెళ్లినపు డామె నన్నుగురించి యాశువుగ

కపటం బెఱుఁగని కవిరా
ట్కృపయే శ్రీకృష్ణలీలకీ లెఱిఁగించెన్
కపటం బెఱుఁగని కవిరా
ట్కృపయే శ్రీకృష్ణలీలకీలెఱిఁగించెన్.

అను పద్యమును జెప్పి యనేకార్థములతోఁ దద్భావ మామె యుపన్యసించినపుడు బ్రహ్మానందము జెందితిని.

ఈయమ గ్రంథమందుఁ గావ్యనిర్మాణమువలకే ఆమె పనిగాని బోధములన్నియు మహనీయులగు గురువులవని యామె తన గ్రంథమునందు స్పష్టముగఁ జెప్పి యుండుటచే గ్రంథము మిక్కిలి పూజ్యమగుచున్నది.

ఉపోద్ఘాతమం దామె యిట్లు చెప్పియున్నది.—

కం. సాధులు వినిచిన శ్రీహరి
గాధలు బోధములుఁ గావ్యకల్పనమున నా
రాధనమొనరిచి వేంకట
నాథుని సంప్రీతుఁజేసి నడపెద యాత్రన్.

కావున మహనీయుల బోధసారము వెన్నవలె నీ పుస్తకమునం దిమిడియుండుటచే నే నట్లభిప్రాయమొసంగియుంటిని. పెద్దలైన మీరెల్లరు నా గ్రంథమును జదివి యిది సరి యని యెఱుంగఁగోరెదను. ఇట్టి యుత్కృష్టగ్రంథ మెల్లరకు జ్ఞానప్రదమగును గాక !

అభినవతిక్కనబిరుదాంకిత

దుర్భా సుబ్రహ్మణ్యశర్మగారు

"కవితిలక, కవితావిశారద కంచనపల్లి కనకమ్మగారు రచించిన "జీవయాత్రాసంగ్రహమును" దుదముట్ట దిలకించి

తిని. ఇందు కథ నిమిత్తమాత్రము. తత్త్వోపదేశమందే తాత్ప ర్యము. అమృతానందనాథు (గురుని) పరమానుగ్రహమునకుఁ బాత్రమై తత్త్వతః సత్యము నెఱింగిన కనకమ్మగారు ఈ రచ నకుఁ బూనుకొనుట కీర్తిమాత్రపరత్వముచే నని నేఁ దలంపఁ జాలను. ఇతర రచనలవలననే ఆమె ప్రజ్ఞ విదితము. ఆమె విదుషి. పెద్దపెద్ద తరగతులవారికి విద్యనేర్పుటయేకాక, విశ్వవిద్యాలయ ప్రముఖులచే విద్వాన్, ఎం.ఏ. మొదలగు కక్ష్యలకుఁ బరీక్షాధి కారిణిగా నియుక్తయైన విద్యావతి. ఈశ్వరానుగ్రహమునఁ దాను బడసిన విజ్ఞానమును లోకమునకుఁ బంచిపెట్టి తన్మూల మున నొజ్జలపట్ల దన ధర్మము నెఱవేర్చుకొనుటయు, లోకుల శోకసాగరమునుండి యుద్ధరించుటయు నేతద్రచనకుఁ బ్రేరకము లని తలంచెదను.

అమృతానందనాథులవారిని నేను స్వయముగా నెఱుఁగు దును. వారివాక్కుల నెన్నియోమారులు చవిగొని యున్నాను. వారిహృదయ మీజీవయాత్రయందుఁ జక్కఁగాఁ బ్రతిబింబిత మగుచున్నది. వారి యనుభవధార్ఢ్యమెట్టిదో కాని వారు నుడువు దృష్టాంతము లద్భుతములు, అపూర్వములు. వారు చెప్పు నర్థములు మఱతమన్నను మఱపురానివి. ఇవి యన్నియుఁ గనక మ్మగారు చక్కఁగా గ్రహించిరనుటకు గ్రంథమెల్ల సాక్ష్యముగా నున్నది.

అమృతానందుని యద్భుతోపదేశములు వారితోనే యంతరించి పోకుండ మృదుమధుర ఫణితి, గ్రంథముఖమున నాంధ్రదేశమునఁ జిరస్థాయులఁ జేసిన విదుషీమణి కనకమ్మగారి గురుభక్తి అభినందనీయము.

హంసవిజయ ప్రశంస.

[శతావధాని చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారు రచించినది]

'హంసవిజయ మను నీ నాటకమును గవితిలకబిరుదాంచితురాలు కాంచనపల్లి కనకమ్మగారు రచించినారు. ఈమె యిదివరలో షుమారు పదియేండ్లకు మున్ను జీవయాత్ర యను పద్యకావ్యమును నిర్మించియుండెను. అప్పటికే యీమె పాండిత్యము కవిత్వసంబంధమైన పరికరమునందు మిక్కిలిగా నుండెను. ఇటీవల నీమె మఱియును విద్యావ్యాసంగ మొనర్చి కొన్ని డిగ్రీలనుగూడ సంపాదించియుండుటచేత మఱింత ధారాశుద్ధి కల్గుటయేగాక యనేకశాస్త్రములకు సంబంధించిన విశేషములుకూడ నవగతమై యున్నట్లు లీ హంసవిజయమును జదివిన ప్రతి విద్వత్కవికిని గోచరించి తీరు నని నా దృఢ విశ్వాసము.

హంసవిజయ ప్రశంస.

(బ్రహ్మశ్రీ జటావల్లభుల పురుషోత్తము, యం. ఏ. గారు)

వేదాంత ప్రతిపాదకమగు హంస విజయ మను నీ స్వతంత్రగ్రంథ మాంధ్రనాటకచరిత్రలో నూతన శకము నుద్భవింపఁ జేయుచున్నది. ఇంతధ్వని ప్రధానమైన నాటక మాంధ్ర వాఙ్మయములో నింతవరకును లేదు. పాత్రౌచిత్యము, రసపుష్టి, శబ్దప్రౌఢిమ, భావగాంభీర్యము, కథాచమత్కృతి యహామహమికతో నలరారుచున్నవి.

(విమర్శకాగ్రేసర కాశీభట్ట బ్రహ్మయ్య శాస్త్రిగారు)

శ్రీమతి కాంచనపల్లి కనకాంబగారి హంసవిజయమను నాటకరాజమును జూచి యమితానందము నొందితిని. ఇట్టి యుత్తమగ్రంథమును వ్రాయు సాధ్వీమతల్లి యీకాలమున నున్నందుల కాంధ్రులందఱును గర్వింపఁదగినది. ఉత్తమనాటక లక్షణము లన్నియు నిం దొప్పుచున్నవి

అధునాతన ప్రాచీన సంప్రదాయముల రెంటి నెఱిఁగి యున్నవారేకాని యిట్లు సర్వజనాదరణీయముగా నేటికాలమున వ్రాయఁజాలరు. శ్రీకనకమ్మగా రిట్టి గ్రంథముల నింకను వ్రాసి యాంధ్రభాషకు, నాంధ్రాళికిని సేవచేయుదురు గాక యని ప్రార్థించుచున్నాఁడను.

శ్రీ తిరుమలశ్రీనివాసత్రిలింగ మహావిద్యాపీఠము,

విద్యాశాఖ.

కవితిలక గ్రంథమాల,

3/71 లాయిడ్సురోడ్డు, కెథడ్రిల్ పోస్టు, మద్రాసు.

శ్రీమతి కవితిలక కవితావిశారద విద్వాన్
కంచనపల్లి కనకమ్మగారు రచియించిన

—• పద్యగ్రంథములు •—

1. శ్రీ జీవయాత్ర — ఇది వేదాంతప్రతిపాదక మగు పద్యకావ్యము రు 2—8—0

2. హంసవిజయము — ఇది మనోహరమగు వేదాంత నాటకము రు 1—0—0

3. అమృతసారము -(పద్యకావ్యము) శ్రవణపేయమగు తత్వబోధ మిందుఁ గలదు రు 1—0—0

4. ఆనందసారము — జిజ్ఞాసువుల కనితరలభ్యమగు తత్త్వరహస్యము లిందుఁ గలవు రు 1—0—0

5. పద్యముక్తావళి — ఇది జీవయాత్రాంతర్గత పద్య సముదాయము రు 0—8—0

6. శ్రీమదాంధ్రరామాయణకథాసంగ్రహము - ఇది వాల్మీకీయ బాలరామాయణమునకుఁ గందపద్యములతో నైన యాంధ్రానువాదము రు 0—6—0

7. ఆంధ్రాభిజ్ఞానశాకుంతలము - ఇది మూలము ననుసరించియు లలితమగు శైలిని వ్రాయబడిన నాటకము. కొన్ని తావులలో మూలమునకు వన్నె పెట్టబడినది రు 1—0—0

8. రంగశతకము-ఇది కవయిత్రి తన పదియు రెండవయేట నెల్లూరి రంగనాయకులపైఁ జెప్పిన కందశతకము 0—4—0.

—♦ వచన గ్రంథములు ♦—

1. రాధ—ఇది యొక సాంఘిక నవల. ఉన్నత పాఠశాలలలోఁ బాఠ్యగ్రంథముగఁ జిరకాలముగ నుపయోగ పడుచున్నది. రు 0—15—0

2. గౌతమబుద్ధ చరిత్రము—ఇది బౌద్ధమతప్రవక్త యగు బుద్ధదేవుని చరిత్రము. బాలికలకు, బాలకులకుఁ బఠించుటకు యోగ్యము. రు 0—10—0

కవితిలక కనకాంబగారి వచన గ్రంథములు గాని, పద్య గ్రంథములు గాని దాదాపన్నియును మదాసు యూనివర్సిటీ వారు కొన్ని యున్నత పాఠశాలలకు, కొన్ని ఇంటరుమిడియేటునకు, బియ్యేకుఁ బాఠ్యగ్రంథములుగా నేటేట నిర్ణయించు చున్నారు.

—♦ కవితిలకగారి గ్రంథములు అచ్చులో నున్నవి ♦—

1. బోధకథాసుధ – (వచనము) తత్త్వబోధమున కుపయోగించు చిన్నకతలు. ఈ కతలు వ్యవహారమునను బరమార్థమునను సమయోచితముగాఁ బ్రయోగించిన శ్రోతల కపరిమితానందము కలుగును.

2. తోమాలియ—ఇది కవయిత్రి యా యా సందర్భములలోఁ జెప్పిన పద్యకుసుమముల సముదాయము. ప్రస్తావోచితము. మనోహరము. సమకాలికులగు మహాకవుల యభిప్రాయ బోధకములగు పద్యరత్నములునుం గలవు.

—♦ ఇతరుల గ్రంథములు అచ్చులో నున్నవి ♦—

వైద్యరాజ డాక్టర్ దంటు సుబ్బావధాని కృతములు.

1. దాసగీత—ఆత్మానుభూతిని, గురుభక్తిని రసోద్రేకముగ దెల్పునట్టి పద్యకావ్యము. ఈరీతికావ్యములలో నిదియె మొదటిది.

2. అంబికాచరణ సరోజపూజ—ఇందలి భక్తి పారవశ్యము, ధారాశుద్ధి యుపాసకులకు హర్షదాయకములు.

3. ఆంధ్రభామినీ విలాసము—జగద్విఖ్యాతుఁడగు పండితరాయల భామినీ విలాసమున కిట్టి రసవంతమగు నాంధ్రానువాద మింతవఱ కెవ్వరును రచించి యుండలేదు.

4. చిత్రమాధవనాటకము— ఇది షేక్స్పియరు మహాకవి కామెడీ ఆఫ్ ఎరర్సు అను నాంగ్లనాటకమున కనువాదము.

5. ఆంధ్రవైద్యవిజ్ఞానము— ఇది ప్రాచీనార్వాచీనసంప్రదాయములను బోధించు గద్యపద్యాత్మకమగు వైద్యగ్రంథము.

6. అమృతానందనాథస్వామి చరిత్రము—సాధకులకు సిద్ధులకు అపరిమితానందసంధాయకమగు వచనగ్రంథము.

ధర్మవాది దంటు శ్రీనివాసశర్మ, బి.ఏ., బి.ఎల్., గారిచే

—• వ్రాయబడిన గ్రంథములు •—

1. నాగభూషణ శతకము— ఇది శ్రీతిరుమల శ్రీనివాస త్రిలింగ మహావిద్యాపీఠస్థాపనాచార్యులగు శ్రీమాన్ అమృతానందనాథస్వామివారి, వ్యావహారిక నామమున కంకితముచేసి చెప్పిన భక్తిశతకము. గురువుల కంకితముచేసిన శతకమగుటచే సాధువులకు సంతోషకారిగా నుండును.

2. శ్రీతులసీదాస చరిత్రము—ఇది మహాభక్తుడు, మహాకవియు నగు తులసీదాసుని చరిత్రము. పద్యకావ్యము. ఆధునిక రచనయయ్యు రసభావభరితమై, యార్యవిజ్ఞాన సంప్రదాయబోధక మగు లలిత పద్యకావ్యము. ముముక్షుజనాశ్రయము.